# పల్లె వెలుగు


తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 81 | శుక్రవారం 21-03-2025 | పేజీలు : 12 | వెల-6



## ఎమ్మెల్యే రుబాబు!

విచక్షణ మరిచి నోటి దురుసు

రెవెన్యూ సీనియర్ అధికారులపై

అసెంబ్లీ ఆవరణలో చిందులు

కబ్జా క్రమబద్ధీకరణ కోసం ఒత్తిళ్లు

కుదరదని చెప్పడంతో ఆక్రోశం

5 నిమిషాలు ఆగకుండా దూషణలు

అడ్డుకున్న మంత్రిపైనా అదే దూకుడు

గట్టిగా చురకలు అంటించిన మంత్రి

ఎమ్మెల్యేపై సీఎంకు నిఘా సమాచారం

మంత్రిని పిలిపించి ఆరా తీసిన సీఎం



## ముదిరిన బెట్టింగ్ వ్యవహారం..

# తారలపై కేసులు

**రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మీ సహా 25 మంది సినీ, టీవీ ప్రముఖులపై ఎఫ్ఐఆర్**

ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, క్యాసినో యాప్‌ల ప్రచారానికి సంబంధించి.. సినీ నటులు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, మంచు లక్ష్మి, నిధి, అగర్వాల్, ప్రణీత, అనన్య నాగళ్ల సహా 25 మంది సినీ, టీవీ ప్రముఖులపై మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మియాపూర్‌కు చెందిన ఫణీంద్రశర్మ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు వీరిపై భారతీయ న్యాయసంహితలోని సెక్షన్ 318(4), 112 రెడ్ విత్ 49, తెలంగాణ స్టేట్ గేమింగ్ యాక్ట్‌లోని 3, 3(ఏ), 4 సెక్షన్లు, ఐటీ చట్టంలోని 66(డీ) సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు. సినీ ప్రముఖులు పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని ఈ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నారని.. వారిని అభిమానించే యువత వారి మాటలు నమ్మి ఈ యాప్స్‌లో పెట్టుబడులు పెట్టి నష్టపోయారని, ఇంతమంది నష్టపోవడానికి కారణమైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఫణీంద్రశర్మ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. బెట్టింగ్‌యాపల వల్ల అనేకమంది పలు విధాల నష్టపోయారని.. ఆర్థిక ఇబ్బందుల పాలై ఆత్మహత్యాయత్నం కూడా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా బెట్టింగ్ యాప్‌ల గురించి యువత మాట్లాడుకునే సమయంలో

బెట్టింగ్, జూదం, క్యాసినో యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారంటూ మియాపూర్‌వాసి ఫిర్యాదు

విష్ణుప్రియ, రీతూచౌదరిని ప్రశ్నించిన పంజగుట్ట పోలీసులు

41 సీఆర్పీసీ నోటీసులు జారీ.. మళ్లీ 25న రావాలని ఆదేశం

తెలియక చేశా.. తప్పు తెలుసుకుని ఆపేశా: ప్రకాశ్‌రాజ్

నైపుణ్య ఆధారిత ఆటలకే విజయ్ దేవరకొండ ప్రచారం చేశారని ఆయన బృందం స్పష్టీకరణ

చట్టబద్ధమైన యాప్‌లకే ప్రమోషన్: రానా టీమ్ వివరణ

బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తే చర్యలు: ఫిలిం చాంబర్

మెట్రో రైళ్లలో బెట్టింగ్ సరోగేట్ యాడ్స్‌పై సోషల్ మీడియా ధ్వజం.. వాటిని తొలగిస్తామన్న మెట్రో రైల్ వర్గాలు!

-మిగతా2లో

## తమ విధుల హక్కులకై రాష్ట్ర నలుమూలల వేలాదిమంది గ్రామ వార్డు సచివాలయం హెల్త్ సెక్రటరీలతో ధర్నా చౌక్ వద్ద దద్దరిల్లిన ధర్నా విజయవంతం...

గ్రామ,వార్డు సచివాలయం హెల్త్‌సెక్రటరీలను పూర్తిస్థాయిలో వైద్య, ఆరోగ్యశాఖపరిధిలోనికి తీసుకురావాలి...

వైద్య, ఆరోగ్యశాఖ పనులు మాత్రమే అప్పగించాలి, పదోన్నతి కల్పించాలి.

గ్రామ,వార్డు సచివాలయం హెల్త్‌సెక్రటరీస్ వెలేఫేర్ అసోసియేషన్.




**విజయవాడ ప్రతినిధి :-మార్చి 21 పల్లె వెలుగు**

గ్రామ,వార్డు సచివాలయం హెల్త్ సెక్రటరీలు మున్సిపల్‌కమీషనర్లు/ఎంపిడిఓ మరియు డిఎం ఇ హెచ్ఓ పరిధిలలో పనిచేయడం వలన, ఒకే సమయంలో వేరు వేరు శాఖల పనులు అప్పగించడం వలన హెల్త్ సెక్రటరీలు గత మూడు సం?లుగా తీవ్ర మానసిక ఒత్తిడిని, పనిభారాన్ని భరిస్తూ విధులు నిర్వహిస్తున్నారు. దీనిని సరిచెయ్యమని, వివిధ శాఖల మధ్య సమన్వయం జరిగేలా తగు ఆదేశాలు జారీ చెయ్యమని, అధికారులను 3 సం?లుగా వ్రాతపూర్వకంగా కోరుతున్నా నేటికి సమస్య పరిష్కారం కాలేదు. అదనపు పనులు చెప్పవద్దని వైద్య ఆరోగ్యశాఖ జారీచేస్తున్న ఉత్తర్వులను క్షేత్రస్థాయిలో ఇతర శాఖల అధికారులు అమలు చెయ్యడంలేదు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ సెక్రటరీలను పూర్తిగా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోకి తీసుకురావాలని, వైద్య, ఆరోగ్యశాఖ పనులు మాత్రమే అప్పగించాలని లేదా ఏ శాఖ పని మాత్రమే ముందు చెయ్యాలో లిఖిత పూర్వక ఆదేశాలు ఇవ్వాలని, పదోన్నతులు కల్పించాలని, యాప్‌ల భారాన్ని వెంటనే తగ్గించాలని, ఎఫ్ఆర్ఎస్‌ను డ్యూటీలో ఉన్నచోటే అధర్ ఆప్షన్‌లో వేసుకునే అవకాశం కల్పించాలని, ఏజెన్సీ ఏరియాలో, ఇతర ప్రాంతాలలో ఆసుపత్రులలో నైట్ డ్యూటీలు వెయ్యరాదని, యూనిఫామ్స్, యూనిఫామ్ అలవెన్సు ఇవ్వాలని, లీవ్‌లు శాంక్షన్ చెయ్యడానికి ఎవరో ఒకరే అధికారికి నిర్ధిష్ట బాధ్యతలు ఇవ్వాలని, ఇతర సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని యునైటెడ్ హెల్త్‌సెక్రటరీస్ అసోసియేషన్ కోరుతున్నది. నేటి ధర్నాలో 26 జిల్లాల నుండి వందలాదిగా హెల్త్ సెక్రటరీలు పాల్గొన్నారు.నేటి ధర్నాను సిఐటియు రాష్ట్రఅధ్యక్షులు ఏ.వి.నాగేశ్వరరావు ప్రారంభించారు.

2లో



# ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్!?

ఉభయ సభల్లో తీర్మానంపై 'హైడ్రామా'

మండలిలో వైసీపీ సహాయ నిరాకరణ

తీర్మానానికి చైర్మన్ మోషేన్ రాజు 'నో'!?

నివేదికను తాను చదవాలని పట్టు

చర్చ కూడా జరపకుండా వాయిదా

మండలిలో వైసీపీకే మెజారిటీ

తీర్మానం ఆగిపోతే వర్గీకరణకు బ్రేకులే

దీంతో వ్యూహం మార్చిన పాలక పక్షం

అసెంబ్లీకి నివేదిక సమర్పణ, లఘు చర్చ

సిఫారసుల సారాంశం జాతీయ కమిషన్‌కు!

ప్రోరోగ్ కాగానే ఆర్డినెన్స్ ద్వారా వర్గీకరణ!

వివరాలు 2లో

ఎస్సీ వర్గీకరణపై చట్టసభల్లో తీర్మానం చేయకుండా వైసీపీ కుయుక్తులు పన్నింది. మండలిలో తనకున్న బలాన్ని అడ్డుపెట్టుకుని... అసలు వర్గీకరణ ప్రక్రియకే బ్రేకులు వేయాలని భావించింది. కానీ... పాలకపక్షం అప్పటికప్పుడు వ్యూహాత్మకంగా వ్యవహరించింది. 'ఆర్డినెన్స్' ద్వారా ఎస్సీ వర్గీకరణ అమలుకు మార్గం సుగమం చేసింది. దీనిపై సుమారు 24 గంటలపాటు హైడ్రామా నడిచింది.

## మరో 15 ఏళ్లు చంద్రబాబే సీఎం...

విజయవాడలో ఎమ్మెల్యేల

క్రీడాపోటీల ముగింపు కార్యక్రమం

సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన పవన్ కల్యాణ్

అభినందనలు తెలిపిన డిప్యూటీ సీఎం

చంద్రబాబు అనుభవాన్ని పక్కన పెట్టలేమని

స్పష్టీకరణ



2లో

## మంత్రి లోకేశ్ చేతిలో జూనియర్ ఎన్‌టీఆర్ ఫ్లెక్సీ..

నిన్న కృష్ణాజిల్లా ఇండస్ట్రియల్ పార్కులో అశోక్ లేల్యాండ్ ప్లాంట్‌ను ప్రారంభించిన మంత్రి

నూజివీడు మండలం సీతారాంపురం వద్ద ఆయనకు టీడీపీ శ్రేణుల ఘన స్వాగతం

ఈ క్రమంలో కార్యకర్తలు, అభిమానుల కోరిక మేరకు తారక్ ఫ్లెక్సీని చూపించి ఉత్తేజపరిచిన లోకేశ్




## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్లు... 22 మంది నక్సల్స్ మృతి!



# ఎమ్మెల్యే రుబాబు!

పేదల ఆక్రమణలో ఉన్న 150 గజాల వరకు ఇంటి స్థలాలను ఉచితంగా క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం నిర?యం తీసుకుంది. అంతకుమించితే... నిరీ?త ధర వసూలు చేయాలని తీర్మానించింది. అందులోనూ... అభ్యంతరం లేని ప్రభుత్వ భూములను మాత్రమే క్రమబద్ధీకరిస్తామని రెవెన్యూశాఖ ఉత్తర్వులు ఇచ్చింది. కాలువలు, చెరువు గట్లు, కాలువ గట్లు, డిఫెన్స్ పరిధిలోకి వచ్చే భూముల్లో ఇళ్ల నిర్మాణాలు చేసుకున్నా క్రమబద్ధీకరించడం కుదరదని స్పష్టంగా చెప్పింది. అయితే, విజయవాడ నగరానికి చెందిన ఒక ఎమ్మెల్యే తన నియోజకవర్గం పరిధిలోని కాలువలు, గట్లు, ఇంకా రహదారులపై నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలని తన పీఏ ద్వారా కొన్ని దరఖాస్తులు పంపించారు. అందులో... ముగ్గురు వ్యక్తులకు సంబంధించిన స్థలమూ ఉంది. ఆ ముగ్గురూ... సగటున 300 గజాల చొప్పున మొత్తం 900 గజాల్లో ఒక భారీ భవనం నిర్మించుకున్నారు. దాన్ని కూడా క్రమబద్ధీకరించాలన్నది ఆ ఎమ్మెల్యే ప్రయత్నం. ఇది నిబంధనలకు పూర్తి విరుద్ధం. పైగా కాలువ గట్టు, రహదారిపై అడ్డగోలుగా నిర్మించిన భవనం రెగ్యులరైజ్ చేసే అవకాశమే లేదు. నిబంధనల ప్రకారం ఇరిగేషన్ అధికారులు ఆ భూమిని స్వాధీనం చేసుకొని అక్రమ నిర్మాణాలను కూల్చాల్సి ఉంది. ఇదే విషయాన్ని రెవెన్యూ అధికారులు ఫైలుపై రాశారు. ఆ ఆక్రమణను క్రమబద్ధీకరించడం కుదరదని చెప్పారు.

**వైసీపీ హయాంలోనే కాలేదు..** ఇదే భూమిని రెగ్యులరైజ్ చేయించాలని జగన్ ప్రభుత్వంలో వైసీపీ ఎమ్మెల్యే ఒకరు విశ్వప్రయత్నం చేసినా సాధ్యంకాలేదు. ఇప్పుడు కూటమి ఎమ్మెల్యే ఆ పనిని భుజాన వేసుకున్నారు. రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తెచ్చారు. అయినా ఫలితం లేకపోవడంతో... తనకు సంబంధించిన ఓ అధికారికి రెవెన్యూలో పోస్టింగ్ ఇప్పించారు. కొద్దిరోజుల్లోనే ఆ అధికారి మరోపోస్టుకు వెళ్లిపోయారు. దీంతో ఆ ఎమ్మెల్యే విచక్షణ మరిచిపోయారు. బుధవారం ఉదయం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు ముగిశాక టీ బ్రేక్ సమయంలో అధికారుల గ్యాలరీ వద్దకు వెళ్లారు. అక్కడున్న ఇద్దరు సీనియర్ రెవెన్యూ అధికారులతో గొడవకు దిగారు. "నా ఫైళ్లనే ఆపుతారా? నా మనిషినే బదిలీ చేయిస్తారా? నేనంటే ఏమిటో మీకు తెలియదు? పేదలు ఇల్లుకట్టుకోవడం మీకు ఇష్టం లేదా? ఎంత ధైర్యం ఉంటే నా పనులను అడ్డుకుంటారు?" అని గట్టిగా కేకలు వేశారు. దీంతో ఆ అధికారులు నిశ్చేష్టులయ్యారు. ఎమ్మెల్యే అలా దాదాపు 5నిమిషాల పాటు నాన్‌స్టాపగా అధికారులపై నోరు పారేసుకొని వారిని బెదరగొట్టారు.

**మంత్రిపైనా అదే దూకుడు** ఎమ్మెల్యే రెచ్చిపోతున్న సమయంలో అక్కడే ఉన్న సంబంధిత మంత్రి వెళ్లి ఆయనను వారించారు. నిగ్రహం కోల్పోయిన ఆ ఎమ్మెల్యే సదరు మంత్రిపైనా విరుచుకుపడ్డారు. "నన్ను అడ్డుకుంటారా? నా పనులు చేయరా? నీకసలు ఫైళ్లు చూడటం వచ్చా? నీవల్ల ప్రభుత్వానికి ఏమైనా మేలు జరుగుతోందా? ఏ పని ఎప్పుడు చేయాలో నీకు తెలుసా? పేదల ఇంటి స్థలాల రెగ్యులరైజేషన్‌లో మీరు ఫెయిల్ అయ్యారు. పేదలకు మేలు చేయడం మీకు చేతకాదు" అంటూ రెచ్చిపోయారు. మంత్రి కూడా తీవ్రంగా స్పందించారు. "పేదలకు మేలు చేయడంలో ప్రభుత్వం ముందుంది. డబ్బున్నోళ్లు, బలిసినోళ్లకు, అక్రమార్కులకు మేలు చేయడానికి సిద్ధంగా లేదు. కాలువగట్లు, రోడ్లను ఆక్రమించి రెగ్యులరైజ్ చేయమంటే ఎలా సాధ్యం? రూల్స్‌కు వ్యతిరేకంగా ఏ మంత్రి, అధికారి పనిచేయడు. బలిసిన వారి భూములను రెగ్యులరైజ్ చేయమంటే చేయం. పేదలకు మేలు చేస్తున్నాం కాబట్టే అసెంబ్లీదాకా వచ్చాం. అధికారులను గౌరవించడం చేతకాకపోతే మాట్లాడొద్దు. అధికారులపై నోరుపారేసుకోవద్దు. పార్టీ, ప్రభుత్వం పరువు తీస్తే హీరోలవ్వరు" అంటూ చురకలు అంటించారు. అధికారుల గ్యాలరీ నుంచి బయట లాబీల్లోకి వెళ్లాక ఆ ఎమ్మెల్యే మరింత రెచ్చిపోయే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. ఇతర ఎమ్మెల్యేలు ఆయనను బలవంతంగా అక్కడి నుంచి తీసుకెళ్లారు. ఆరాతీసిన సీఎం ఎమ్మెల్యే రుబాబు గురించి నిఘా విభాగం సీఎం చంద్రబాబుకు బుధవారమే నివేదించినట్లు తెలిసింది. ఆ తర్వాత సీఎం మరో మార్గంలోనూ సమాచారం తెప్పించుకున్నారు. ఢిల్లీ పర్యటన ముగించుకొని అమరావతికి వచ్చాక, బుధవారం రాత్రే సంబంధిత మంత్రిని పిలిపించుకొని మాట్లాడారు. త్వరలో ఆ ఎమ్మెల్యేను పిలిచి మాట్లాడుతానని సీఎం చెప్పినట్లు తెలిసింది.

## ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్!?

ఎస్సీ వర్గీకరణపై రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ ఇచ్చిన నివేదికను రాష్ట్ర మంత్రివర్గం ఇప్పటికే ఆమోదించింది. దీనిని అసెంబ్లీ, శాసనమండలిలో ప్రవేశపెట్టి... తీర్మానం ఆమోదించి కేంద్ర ఎస్సీ కమిషన్ ఆమోదం పొంది పకడ్బందీగా వర్గీకరణ అమలు చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. "ఇది చరిత్రాత్మకం అవుతుంది. అసెంబ్లీ తీర్మానాన్ని జాతీయ ఎస్సీ కమిషన్‌కు పంపిద్దాం. కమిషన్ అనుమతితో మరింత చట్టబద్ధత వస్తుంది" అని బుధవారం చంద్రబాబు పార్టీ నేతలతో అన్నారు. దీంతో... గురువారం ఉభయ సభల్లో వర్గీకరణపై తీర్మానం ప్రవేశపెట్టడం ఖాయమని అంతా భావించారు. అసెంబ్లీలో తీర్మానం అమలుకు ఎలాంటి అడ్డంకీ లేదు. కానీ మండలిలోనూ సాఫీగా సాగడం ముఖ్యం. దీంతో... ప్రభుత్వం తరఫున కొందరు ప్రతినిధులు బుధవారమే మండలి చైర్మన్ మోషేన్ రాజును కలిశారు. 'ఎస్సీ వర్గీకరణపై మండలిలో తీర్మానం ప్రవేశపెడతాం. దీనికి ఆమోదించండి' అని కోరారు. ఆయన అంగీకరించలేదని తెలిసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. 'కమిషన్ నివేదికను నేను చూడాలి. చదవాలి.

ఇప్పటికిప్పుడు ప్రవేశపెట్టి తీర్మానం చేయడమంటే కుదరదు' అని పేర్కొన్నట్లు తెలిసింది. మండలిలో వైసీపీకే ఎక్కువ బలముంది. చైర్మన్ నియామకం కూడా వైసీపీ హయాంలోనే జరిగింది. దీంతో దాని వైఖరేమిటో పాలక పక్షానికి అర్థమైంది. అసెంబ్లీలో ఇలా.. మండలిలో అలా.. ఎస్సీ వర్గీకరణపై శాసనసభలో తీర్మానం ఆమోదించి... మండలిలో ఆగిపోతే దాని అమలుకు బ్రేకులు పడినట్లే. మండలిలో విషయం పెండింగ్‌లో ఉండగా.. వర్గీకరణ అమలు చేయడం కుదరదు. అందుకే శాసనసభలోనూ తీర్మానం ప్రవేశపెట్టలేదు. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదికను సభ ముందుంచి, లఘు చర్చ మాత్రమే జరుపుతున్నట్లు అజెండాలో పేర్కొన్నారు. ఆ మేరకు మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి నివేదికను సభముందుంచారు. దీనిపై సభ్యులు మాట్లాడారు. ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు. అదే సమయంలో... ఈ నివేదికను మండలిలో హోంమంత్రి అనిత ప్రవేశపెట్టారు. తీర్మానం ఆమోదించాలని కోరారు. అభ్యంతరాలు, అభిప్రాయాలు చెప్పాలని పదేపదే అడిగారు. వైసీపీ ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు లేచి... దీనిపై చర్చించాలంటుండగానే, విపక్ష నేత బొత్స సత్యనారాయణ చెయ్యి ఊపుతూ ఆయన్ను ఆపేశారు. మరోవైపు చైర్మన్ దీనిపై చర్చ లేదని తేల్చేశారు. అప్పటికీ పండుల మాట్లాడుతుండగా 'మీరు చెప్పేది రికార్డుల్లోకి రాదు' అని స్పష్టం చేశారు. అనిత ప్రకటన చేస్తుండగానే సభను వాయిదా వేసి వెళ్లిపోయారు. అడ్డంకిని తొలగించే 'ఆర్డినెన్స్' రూటు... ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో మాత్రమే తీర్మానం చేసి... మండలిలో అడ్డంకి ఎదురై ఉంటే దీని అమలుకు ఆటంకాలు ఏర్పడేవి. వైసీపీ కుయుక్తిని గ్రహించిన పాలకపక్షం.. శాసనసభలోనూ తీర్మానం చేయలేదు. వెరసి... ఆర్డినెన్స్ ద్వారా వర్గీకరణ అమలుకు రంగం సిద్ధం చేసింది. కమిషన్ నివేదికను ఇప్పటికే సభకు సమర్పించిన నేపథ్యంలో... సిఫారసుల సారాంశాన్ని జాతీయ ఎస్సీ కమిషన్‌కు వివరించనున్నారు. అసెంబ్లీ ప్రొరోగ్ కాగానే ఆర్డినెన్స్ తీసుకొచ్చి వర్గీకరణ అమలు చేయాలని భావిస్తున్నారు.

## మరో 15 ఏళ్లు చంద్రబాబే సీఎం...

రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు మరో 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. శాసనసభ్యుల క్రీడా పోటీల ముగింపు వేడుకల్లో ఆయన మాట్లాడారు. విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న పవన్... క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించిన శాసనసభ్యులను, సాంస్క ృతిక కార్యక్రమాల్లో విశేష ప్రతిభ కనబర్చిన వారిని అభినందించారు. మోషన్ రాజు, రఘురామక ృష? రాజులకు, కమిటీ సభ్యులకు, క్రీడా శాఖాధికారులకు క ృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేలు క్రికెట్, టెన్నిస్, షటిల్, వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్, టగ్ ఆఫ్ వార్ వంటి క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన సభ్యులందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు. పార్టీలకు అతీతంగా, సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండడం సంతోషంగా ఉందన్నారు.

ఆంధ్రప్రదేశ్ క్రీడా సాధికార సంస్థ చేసిన క ృషిని ఆయన ప్రశంసించారు. క్రీడా మైదానంలో ఏర్పాట్లు, క్రీడా సామాగ్రి, క్రీడాకారుల సౌకర్యాల కోసం వారు చేసిన క ృషి అభినందనీయమన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవాన్ని ఉపయోగించుకుని, ఆయన నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివ ృద్ధి పథంలో నడిపించాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి కనీసం 15 ఏళ్లు నిరంతరం క ృషి చేయాలని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు అనుభవాన్ని పక్కన పెట్టలేమని, ఆయన నాయకత్వంలో పనిచేయడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇంటికి వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ మంచి అనుభవాలను తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ క ృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి లోకేశ్ చేతిలో జూనియర్ ఎన్‌టీఆర్ ఫ్లెక్సీ..

జూనియర్ ఎన్‌టీఆర్ ఫ్లెక్సీని మంత్రి నారా లోకేశ్ ప్రదర్శించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఏపీలోని క ృషా? జిల్లా మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్కులో అశోక్ లేల్యాండ్ ప్లాంట్‌ను మంత్రి లోకేశ్ బుధవారం ప్రారంభించారు. ఆ మార్గంలో నూజివీడు మండలం సీతారాంపురం వద్ద ఆయనకు టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ క్రమంలో కార్యకర్తలు, అభిమానుల కోరిక మేరకు తారక్ ఫ్లెక్సీని చూపించి ఉత్తేజపరిచారు. దీంతో వారు కేరింతలు, ఈలలతో సందడి చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట ప్రత్యక్షం కావడంతో వైరల్‌గా మారింది. దీనిపై నందమూరి అభిమానులు తమదైనశైలిలో స్పందిస్తున్నారు.

# మీ భవిష్యత్తుకు మొదటి మెట్టు పదవ తరగతి పరీక్షలు వ్రాయడమే

### నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు రాయనున్న ములుగు నియోజకవర్గ విద్యార్థులకు శుభాకాంక్షలు!

### బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు



**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 20 పల్లె వెలుగు** బిమీ విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచే 10వ తరగతి పరీక్షలు రాయడానికి సిద్ధమైన ఈ సమయంలో మీ అందరికీ నా హ ృదయపూర్వక శు భాకాంక్షలు.ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి %--% విజయం మీ సొంతం అవుతుంది. ఇన్నాళ్లు మీరు చదివిన కష్టం ఫలితాల రూపంలో మీ జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవడానికి చేరుకొనే మొదటి మైలురాయి. క ృషి పట్టుదల, సంకల్పబలం ఉంటే ఏదైనా సాధించగలం. చదివిన ప్రతి పాఠం, సాధించిన ప్రతి అనుభవం మీ భవిష్యత్తును మెరుగుపరచడానికి తోడ్పడతాయి. ప్రశాంతంగా, ధైర్యంగా పరీక్ష రాయండి. విజయం సాధించండి మీరు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అందుకొని మంచి మార్కులు సాధించి తల్లి తండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరుతున్నాను.

## పవన్ సినిమాల్లో కూడా ఇంత వినోదం ఉండదేమో... ఎమ్మెల్యేల పెర్ఫామెన్స్ అదుర్స్!: సీఎం చంద్రబాబు

### విజయవాడలో ఎమ్మెల్యేల సాంస్కృతి కార్యక్రమాలు
### హాజరైన సీఎం చంద్రబాబు
### ఎమ్మెల్యేల టాలెంట్ కు ఫిదా




విజయవాడలో జరిగిన ఎమ్మెల్యేల సాంస్క ృతి కార్యక్రమాల ఈవెంట్ కు సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందఠరేగా శాసనసభ్యులు ప్రదర్శించిన కామెడీ స్కిట్లు, నాటికలు, ఏకపాత్రాభినయాలను చంద్రబాబు హాయిగా ఎంజాయ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ... పవన్ కల్యాణ్ సినిమాల్లో కూడా ఇంత ఎంటర్టయిన్మెంట్ ఉండదేమో... ఎమ్మెల్యేల ప్రదర్శనలు అదుర్స్ అంటూ కితాబిచ్చారు. "అయ్యన్న పాత్రుడు మామూలుగానే ఎంతో హుషారుగా ఉంటాడు... కానీ ఈరోజు ఎక్స్ ట్రా ఎనర్జిటిక్ గా కనపడుతున్నాడు. చాలా ఉత్సాహంగా ఉన్నాడు... ఆయనలో ఒక సంత ృప్తి కనిపిస్తోంది. శాసనసభ్యులకు ఇలాంటి క్రీడా పోటీలు, సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించి మంచి పని చేశారు. ఇక రఘురామక ృష?రాజు గారు... ఎన్టీఆర్ డైలాగ్స్ చెప్పడంలో ఎక్కడా రాజీపడలేదు. రఘురామక ృష? గారు చాలా బ్యూటిఫుల్ గా చాలా నిండుగా చెప్పగలిగారు... ఆయనను చూసినప్పుడు మళ్ళీ ఎన్టీ రామారావు గారు గుర్తొచ్చారు. ఇంతవరకు నా జీవితంలో చాలా ఈవెంట్స్ చూశాను. 45 సంవత్సరాలుగా చాలా ార్యక్రమాలు చేశాం. మన నాయకుడు ఎన్టీ రామారావు గారు ఉన్నప్పుడు కూడా చేశాం. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా చేశాను కానీ... ఈరోజు మీ టాలెంట్ చూసిన తర్వాత ఎక్స్ ట్రార్డినరీ పెరాఠ్మెన్స్ అనిపించింది. మీకు ఇన్ని టాలెంట్స్ ఉన్నాయన్న విషయం నాకు తెలియదు. మతిపోయింది. మా విషు? కుమార్ రాజు గారు జీవించేశారు. విజయ్ కుమార్, ఈశ్వరరావు స్కిట్ చూసి ఎంతో ఆస్వాదించాను. ఇంత ఇదిగా నేను ఎప్పుడూ నవ్వలేదు... నవ్వు ఆపుకోలేకపోయాను... కంట్రోల్ చేయడం కూడా నా వల్ల కాలేదు. అదుర్తేంగా చేశారు... మీ ఇద్దరికి మనసూర్తేగా అభినందనలు" అంటూ చంద్రబాబు కొనియాడారు.

## ముదిరిన బెట్టింగ్ వ్యవహారం..

# తారలపై కేసులు

విని, ఆకర్షితుడినై బెట్టింగ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ప్రయత్నించి.. బంధువులు సర్దిచెప్పడంతో ఆగిపోయానని ఫిర్యాదులో వివరించారు. చట్టవిరుద్ధమైన బెట్టింగ్, జూదం, క్యాసినో యాప్స్‌ను, వెబ్‌సైట్లను ప్రమోట్ చేస్తున్న 25 మంది సినీనటుల పేర్లనూ ఆయన ప్రస్తావించారు. సినీ ప్రముఖులతోపాటు.. వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల, బుల్లితెర ప్రముఖులు శ్రీముఖి, విష?ప్రియ, శోభా శెట్టి, టేస్టీ తేజ, రీతుచౌదరి, వర్షిణి సౌందరరాజన్, సిరి హన్మంతు, వాసంతి క ృష?న్, అమ ృతచౌదరి, నయని పావని, నేహా, పండు, ఇమ్రాన్, యూట్యూబర్లు హర్షసాయి, భయ్యా సన్నియాదవ్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ సుప్రీత పేర్లనూ ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే.. ఈ వ్యవహారంపై విజయ్ దేవరకొండ టీమ్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఆయన 'ఆన్‌లైన్ స్కిల్ బేస్డ్ గేమ్స్'కు మాత్రమే ప్రచారం చేశారని, వాటికి అనుమతి ఉన్న ప్రాంతాల్లో మాత్రమే ఆయన ప్రచారకర్తగా పరిమితమయ్యారని స్పష్టం చేసింది. "ఆయన ఏ యాడ్ చేసినా, ఏ కంపెనీకి ప్రచారకర్తగా ఉన్నా ఆ కంపెనీని లీగల్‌గా నిర్వహిస్తున్నారా లేదా అనేది ఆయన టీమ్ క్షుణ్నంగా పరిశీలిస్తుంది. ఆ కంపెనీ లేదా ప్రొడక్ట్‌కు చట్టప్రకారం అనుమతి ఉంది అని వెల్లడైన తర్వాతే విజయ్ ఆ యాడ్‌కు ప్రచారకర్తగా ఉంటారు. అలాంటి అనుమతి ఉన్న ఏ23 అనే సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఆయన పనిచేశారు. రమ్మీ స్కిల్ బేస్డ్ గేమ్ అని గతంలో పలుమార్లు గౌరవనీయ సుప్రీం కోర్టు తెలిపింది. ఏ23 అనే కంపెనీతో విజయ్ దేవరకొండ ఒప్పందం గత ఏడాది పూర్తయింది. ఇప్పుడు ఆ సంస్థతో ఆయనకు ఎలాంటి సంబంధం లేదు. అక్రమంగా పనిచేస్తున్న ఏ సంస్థకూ ఆయన ప్రచారకర్తగా వ్యవహరించలేదు" అని విజయ్ దేవరకొండ టీమ్ స్పష్టం చేసింది. ఇదే కోవలో రానా టీమ్ కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. "నైపుణ్య ఆధారిత గేమ్‌లకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించడానికి రానా ఒక కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీని గడువు 2017లో పూర్తయింది. చట్టబద్ధంగా అనుమతి ఉన్న వాటికే ఆయన ఆమోదం తెలిపారు. ఒప్పందాలు చేసుకునే ముందు రానా న్యాయ బ ృందం అన్ని భాగస్వామ్యాలనూ క్షుణ్నంగా సమీక్షిస్తుంది" అని అందులో పేర్కొంది.

**గంటల తరబడి విచారణ..** బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్‌పై నమోదైన కేసు విచారణలో భాగంగా.. యాంకర్లు విష?ప్రియ, రీతూచౌదరిని పంజగుట్ట పోలీసులు గురువారం విచారించారు. ఉదయం 10 గంటలకు విష?ప్రియ తన న్యాయవాదితో రాగా.. రీతూ చౌదరి మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో వచ్చారు. పోలీసులు వారిని వేరువేరుగా, కలిపి విచారించి, వారి వాంగ్మూలాలను నమోదు చేసినట్టు తెలిసింది. వారి మొబైల్ ఫోన్లను సైతం జప్తు చేశారు. రాత్రి 9.20 తర్వాత వారు బయటికి వచ్చారు. వారికి 41సీఆర్పీసీ నోటీసు ఇచ్చి మళ్లీ 25న విచారణకు రావాలని చెప్పినట్టు విష?ప్రియ న్యాయవాది మీడియాకు తెలిపారు.

**కఠిన చర్యలు: టీఎఫ్‌సీసీ** బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారంలో సినీ ప్రముఖుల పేర్లు రావడంతో తెలుగు ఫిలించాంబర్ ఆఫ్ కామర్స్ స్పందించింది. "సినిమా వారైనా, మరెవరైనా చట్టానికీ, న్యాయానికీ కట్టుబడి ఉండాలి. ఈ యాప్‌ల వల్ల సమాజానికి చెడు జరుగుతుంటే అది తప్పే. రెండు రోజుల్లో 'మా'కు లేఖ రాస్తాం. ఆ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరతాం. ప్రజల జీవితాలను పణంగా పెట్టే వాటికి దూరంగా ఉందాం" అని పేర్కొంది. మరోవైపు.. ప్రముఖ బెట్టింగ్ సంస్థ 'వన్‌ఎక్స్‌బెట్'కు చెందిన 'వన్‌ఎక్స్‌బ్యాట్' అనే వెబ్‌సైట్ పేరుతో మెట్రో రైళ్లలో సరోగేట్ యాడ్స్ ప్రచారం జరుగుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిజానికి ఈ ప్రచారంపై 2023లోనే విమర్శలు వచ్చినా ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పుడు పోలీసులు బెట్టింగ్ యాప్స్‌పై ఉక్కుపాదం మోపుతున్న నేపథ్యంలో.. ఆ యాడ్స్‌ను తొలగిస్తామని మెట్రో రైల్ వర్గాలు తెలిపినట్టు సమాచారం.

**తెలియక చేశా.. తప్పు తెలుసుకున్నా: ప్రకాశ్‌రాజ్** బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న ప్రముఖులపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్న నేపథ్యంలో.. గతంలో తాను చేసిన బెట్టింగ్ యాప్ ప్రమోషన్ గురించి నటుడు ప్రకాశ్‌రాజ్ స్పందించారు. దీనిపై 'ఎక్స్'లో ఒక వీడియో విడుదల చేశారు. "అందరినీ ప్రశ్నించే నేను సమాధానం చెప్పాలిగా. చాలా మంది ప్రశ్నించారు. (బెట్టింగ్ యాప్‌లను) ఎలా ప్రమోట్ చేస్తారని! 2016లో ఇలాంటి ఒక యాడ్ నాదగ్గరికి వచ్చింది. నేను ప్రమోట్ చేయడం నిజం. ఆ తర్వాత కొన్ని నెలల్లోనే అది తప్పు అని అర్థమైంది. వాళ్లు మళ్లీ నన్ను 2017లో సంప్రదించారు. దానికి నేను.. 'ఇది తప్పు. అప్పుడు నేను తెలియక చేశాను' అని చెప్పాను. 2017 నుంచి నేను బెట్టింగ్ యాప్‌లను నేను ప్రమోట్ చేయలేదు. 2021లో ఆ కంపెనీని వేరొకరు తీసుకున్న తర్వాత అప్పట్లో నేను చేసిన ప్రమోషన్‌ను సోషల్ మీడియాలో ప్రసారం చేస్తే.. దానిపై నేను అభ్యంతరం తెలిపాను. వారికి నోటీసులు ఇవ్వడంతో పాటు.. 'నా కాంట్రాక్ట్ ముగిసింది. ఇది తప్పు' అంటూ ఈ మెయిల్, వాట్సాప్ ద్వారా సందేశం పంపాను. దాంతో వారు ఆపేశారు. ఇప్పుడు అది మళ్లీ లీక్ అయింది. దాని వల్ల ఈ సమాధానం నేను చెబుతున్నా. పోలీసులు నన్ను పిలిచినా వారికి సమాధానం చెబుతాను. 2017 నుంచి ఎప్పుడూ నేను బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయలేదు. నేను యువతకు ప్రత్యేకంగా చెప్పాలనుకుంటున్నాను. యువత బెట్టింగ్ యాప్‌ల జోలికి పోవద్దు. గేమింగ్ యాప్.. అదొక వ్యసనం. దయచేసి మీ జీవితాన్ని కోల్పోకండి" అని ప్రకాశ్ రాజ్ ఆ వీడియోలో పేర్కొన్నారు.

# తమ విధుల హక్కులకై రాష్ట్ర నలుమూలల వేలాదిమంది గ్రామ వార్డు సచివాలయం హెల్త్ సెక్రటరీలతో ధర్నా చౌక్ వద్ద దద్దరిల్లిన ధర్నా విజయవంతం...



గత 3 సం?లుగా హెల్త్ సెక్రటరీల సమస్యలను రాష్ట్రప్రభుత్వం పరిష్కరించడంలో తాత్సారంచేస్తున్నదని వెంటనే పై సమస్యలను పరిష్కరించాలని, వెంటనే వీరిని వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగులుగా పరిగణించాలని కోరారు. ఏపిఎన్‌జిఓస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కా? కె.విద్యాసాగర్, ఎపి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జెఎసి చైర్మన్ కా?కె.శివారెడ్డిలు ఆందోళనకు మద్దతు తెలిపారు.లిసమస్యల పరిష్కారానికి క ృషిచేస్తామని తెలియజేశారు. ఐద్వా రాష్ట్ర ప్రధానకార్యదర్శి డి.రమాదేవి, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ , ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, యున్కెటెడ్‌మెడికల్ ఇ. హెల్త్‌ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు కె.జగన్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి చుక్కల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జి.వి.రమణ, జె.శ్యామ్, మురళి, సెకండ్ ఏఎన్‌ఎంల కోశాధికారి నారాయణమ్మ తదితరులు మద్దతుతెలియజేశారు.(నేటిధర్నాకుఏ.మాధవిఅధ్యక్షత వహించార ఎ.వి.నాగేశ్వరరావు) గౌరవ సలహాదారులు ,క.జగన్మోహన్‌రావు)గౌరవాధ్యక్షులు,(ఎ.మాధవి)అధ్యక్షులు,(కె.అన్నమ్మ) కార్యనిర్వాహకఅధ్యక్షులు(జి.సంధ్యారాణి)ప్రధాన కార్యదర్శి.



# ఓమహిళ గత 16 ఏళ్లుగా ఆహారం, నీరు లేకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతోంది.

మంత్రాలయం మార్చి20 పల్లె వెలుగు (ప్రతినిధి) యూట్యూబ్‌లో కొంత రామెన్ ఫుడ్‌ని చూడటానికి ప్రత్యేకమైన అభిమానుల సంఖ్య ఉంది. అయితే ఓమహిళ గత 16 ఏళ్లుగా ఎలాంటి తిండి తినకుండా, పచ్చి నీళ్లు కూడా తాగకుండా జీవిస్తోందంటే నమ్ముతారా? ఈవార్త గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదైంది. ఆమె ఎవరు? ఆమె ఎక్కడ ఉన్నాడు ఇథియోపియాలోని జిమ్మా నుండి 4 గంటల ప్రయాణం అమేయా అనే చిన్న గ్రామానికి దారి తీస్తుంది. అక్కడే ఈ మహిళ నివసిస్తోంది. ఆమె పేరు ములువర్క్ అంబావో. ఆమె 10 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు, ఆమె ఒక రోజు ఎర్ర పప్పు గ్రేవీతో భోజనం చేసింది. అదే ఆమె తిన్న చివరి అన్నం. ఆ తర్వాత అతనికి ఆకలి వేయలేదు. నీటి దాహం కూడా లేకుంటే నమ్ముతారా? నమ్మడానికి వేరే మార్గం లేదు. ప్రపంచ ప్రఖ్యాత యూట్యూబర్ డ్రూ బిన్స్కీ ఆమెని వెతుక్కుంటూవెళ్లాడు. ఆఊరిలోని ప్రజలంతా అతని సోదరులుగా వార్తను ధ ృవీకరించారు. ఆమె 10 సంవత్సరాల వయస్సులో తన ఆకలిని కోల్పోయారు మరియు16 సంవత్సరాలుగా ఆరోగ్యకరమైన రోజువారీ జీవితాన్ని గడుపుతున్నాడు. ఇథియోపియా పేదదేశం. అలాంటి దేశంలో ప్రజలు ఆహార కొరతతో బాధపడు తున్నారు. ఆ ఆందోళన ములువర్క్ అంబావ్ కు పట్టలేదు. నీళ్లు కూడా తాగకుండా ఇన్ని సంవత్సరాలు ఎలా బతుకు తుంది? వైద్యులు కూడా ఈ రహస్యాన్ని ఇంకా వివరించ లేకపోయారు. ఆమెను పలువురు ఆరోగ్య నిపుణులు చూసిపరీక్షించారు.సమాధానం లేదు. ములువర్క్ దీనిని 'దేవుని చర్య' అని పిలుస్తుంది. భారతదేశం, ఖతార్ మరియు దుబాయ్ నుండి కూడా వైద్యులు అతనిని వైద్యపరంగా పరీక్షించారు, కానీ వారిలో ఎవరూ ఆమె వింత పరిస్థితిని వివరించ లేకపోయారని ములువర్క్ అంబావో చెప్పారు. తను కూడా దిగులు లేకుండా వచ్చేదాకా లాభంగా బతుకుతున్నాడు. దాదాపు మూడు సంవత్సరాల పాటు, అంబావ్‌ను అడిస్ అబాబా లోని వైద్యులు పరీక్షించారు. ఆటెస్టులో ఆమె పూర్తి ఆరోగ్యంతో ఉన్నట్టు సమాచారం. ఆమెకి స్కాన్ చేయగా, అతని జీరా?శయంలో ఆహారం లేదు. నీరు త్రాగడానికి లక్షణాలు లేవు. ఆమె అస్సలు తినక పోవడంతో అతని పేగులో వ్యర్థాలు లేవని తేలింది. అందుకే గిన్నిస్ రికార్డు స ృష్టించారు. వార్త విన్న తర్వాత, సాహసోపేతమైన యూకే యూట్యూబర్ డ్రూపిన్స్కీ తన దేశాన్ని సందర్శించాడు. పిన్స్కీ నమ్మలేకపోయాడు. ఈవార్త నిజమేనా? అని పదే పదే అడుగుతాడు. ఈవిషయం గురించి ములువర్క్ అంబావో మాట్లాడుతూ నేను మా కుటుంబంతో జీవిస్తున్నాను. ఓరోజు అల్పాహారం చేసి స్కూల్‌కి వెళ్లమని అడిగారు. తిన్నానని చెప్పాను. మాట్లాడినట్లు నటించాను. ఆరోజు నుంచి దాహం వేయలేదు. ఆకలిగా లేదు. ఇదివినడానికి వింతగా ఉంది. అంబకు గార్డెనింగ్ మరియు వంట చేయడం చాలా ఇష్టం, కానీ ఆమె ఆకలితగ్గిపోయింది. ఆమె తినకపోవడం



ఆశ్చర్యంగా ఉంటే, ఈ16 ఏళ్లలో ఆమెకి మూత్ర విసర్జన, మలవిసర్జన అవసరం లేదు. ఆమెకి పెళ్లయింది. ఆమె గరవేతి అయింది. పట్టింపు లేదు.

# కెలదినిసామ్రాజ్య రాణి చెన్నమ్మ

మంత్రాలయం మార్చి 20పల్లె వెలుగు(ప్రతినిధి) 1671 నుండి 1696 వరకు ప్రస్తుత కరా?టకలోని ఒక చిన్న రాజ్యమైన కెలదిని పాలించింది. 1689లో ఔరంగజేబు ఛత్రపతి శివాజీ కుమారుడు శంభాజీ మహారాజ్‌ను ఉరితీసి, శివాజీ చిన్న కుమారుడు రాజారాంను పట్టుకోవాలని అనుకున్నాడు. రాజారాం కేలాదీకి చేరుకుని, జింజికోట (తమిళనాడు) చేరుకోవడానికి చెన్నమ్మ సహాయం కోరాడు. రాణి చెన్నమ్మ నేత ృత్వంలోని కెలది సైన్యం, రాజారాం తప్పించు కునేంత కాలం మొఘల్ దళాలను అడ్డుకుంది. బలహీనమైన మొఘల్ సైన్యం సంధి ఒప్పందం కుదుర్చు కోవలసి వచ్చింది. ఒక చిన్న రాజ్యానికి రాణిమొఘులులను ఈవిధంగా ఎదిరించింది.

# పిత ృదోషం పోవాలంటే...!

మంత్రాలయం మార్చి20 పల్లె వెలుగు (ప్రతినిధి) పిత ృదేవతలకు తర్పణం, పిండదానం, చదవడం యోగా మరియు ధ్యానం చేయడం జ్యోతిష్కుడి నుండి మార్గదర్శకత్వం పొందడం పిత ృదోషం ఉంటే, చిన్న వారు అకాలమరణం పొందుతారని, శరీరంలోని ఆర్గాన్స్ ఫెయిల్ కావడం, అప్పులపాలు కావడం, అపనిందలు మోయడం వంటివి ఎదుర్కొవాల్సి వస్తుందని జ్యోతిశాస్త్ర నిపుణులు చెబుతున్నారు.

## ఇంట్లో ఐశ్వర్యం నిలవాలంటే ఐశ్వర్య దీపం పెట్టి చూడండి. మీ సమస్యలన్నింటికీ పరిష్కారం లభిస్తుంది.

మంత్రాలయం మార్చి20పల్లె వెలుగు (ప్రతినిధి) ఐశ్వర్య దీపం అంటే ఉప్పుతో పెట్టేది. సంపద నిలవకుండా వచ్చింది వచ్చినట్టు ఖర్చు అయి పోతుందని బాధపడే వారికి ఇదొక చక్కని పరిహారం. ఈ నియమాలు పాటిస్తూ ఐశ్వర్య దీపం పెట్టారంటే ఐశ్వర్యం మీ ఇంట్లోనే ఉంటుంది. మీ కష్టాలు తొలగిపోతాయి. ప్రతి శుక్రవారం ఉదయం లేదా సాయంత్రం రెండు పెద్ద ప్రమిదలు తీసుకోవాలి. వాటికి పసుపు కుంకుమ రాయాలి. నేలపై బియ్యం పిండి, పసుపు,కుంకుమతో ముగ్గు వేసి దాని మీద ఈ రెండు ప్రమిదలు ఒకదాని మీద మరొకటి పెట్టాలి. అందులో ఒక పావు కిలో రాళ్ళ ఉప్పు వేసి ఆ ఉప్పుపైన పసుపు, కుంకుమ చల్లాలి. ఒక చిన్న ప్రమిద తీసుకుని దానికి పసుపు, కుంకుమ రాసి పూలు పెట్టి ప్రమిదలో నూనె లేదా నెయ్యి పోయాలి. రెండు ఒత్తులు తీసుకుని ఒకటిగా చేసి వెలిగించాలి. దీపం శ్లోకం చదవాలి. పళ్ళు, పాలు, పటిక బెల్లం, కొబ్బరి కాయ ఏదైనా నైవేద్యంగా పెట్టి లక్ష్మీ వేంకటేశ్వర స్వామి స్తోత్రం చదవాలి. కనకధార స్రోత్రం కూడా చదివితే మంచిది. దీపారాధన చేసిన తర్వాత శనివారం రోజు ప్రమిదల్లో పోసిన ఉప్పు తీసి ఎవరూ తొక్కని ప్రదేశంలో పోయాలి. లేదంటే నీటిలో కలిపి మొక్కలకి పోసుకోవచ్చు. అవకాశం ఉన్న వాళ్ళు ఆ ఉప్పుని నదిలో కలుపు కోవచ్చు. ప్రమిదలు మాత్రం ప్రతివారం అవే వినియోగించుకోవచ్చు. ప్రతి శుక్రవారం ఇలా ఉప్పు మీద దీపం వెలిగించి శనివారం రోజు ఉప్పు తీసేయాలి. ఇలా 11, 16, 21 లేదా 41 శుక్రవారాలు పాటించాలి. ఉప్పు దీపం ఇంటికి ఈశాన్య మూల పెట్టడం వల్ల మంచి ఫలితం పొందుతారు. 41 శుక్రవారాలు ఉప్పుతో దీపం పెట్టడం వల్ల ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయి. ఈ తీసేసిన ఉప్పు సింక్ నీటితో కలిపి పారేయవచ్చు. ఈ పరిహారం పాటించడం వల్ల సమస్యలు తొలగిపోయి మంచి రోజులు మొదలవుతాయి.


# అమరావతి కథలు- శంకరమంచి సత్యం



మంత్రాలయం మార్చి20 పల్లె వెలుగు (ప్రతినిధి) ఈవ్యాఖ్య రాయటానికి నేను సరిపోను, ముందుమాట రాయటానికి రమణ గారు, అవార్డు ఇవ్వటానికి రాష్ట్ర సాహిత్య అకాడమీ వారు, ఎవరూ సరిపోరేమో...!అందరూ కథల్లో లీనమై పోయి, అమరావతిని సొంతం చేసుకుని, మమేకమైపోయి, ఆస్వాదించి, ఓలలాడి, అప్పటికీ త ృప్తి చెందక,"ఇంక కథలులేవా !" అని ఒకింత బాధతో సంపూర్తి చేసే కథలు. పుస్తకం చదువుతూ చదువుతూ, లీనమై పోయి, ఆఫీసు మర్చిపోయి, సెలవు పెట్టిమరీ ఒక్కరోజులో అన్నీ చదివేలా చేసిన కథలు! అమరావతిని నేనేప్పుడూ చూడలేదు. నాకసలు ఎటు ఏడు తరాలూ సంబంధంలేదు. కానీ, పుస్తకం నా చేతిలో వున్నంత వరకు కథలోని అమరావతి నా సొంత వూరైపోయింది. అందులోని పాత్రలు నావూరివాళ్ళై పోయారు.ఎవరో అన్నట్టు , ఈపుస్తకంలో లేనిది లేదు. గాలి తో కథవుంది, మట్టితో కథవుంది, అసలేమీ లేకుండా కూడా కథలున్నాయి. ఏమీ జరగవు, కానీ కథలు! పూవు వుంది, ఆవు వుంది, దూడ, కోతి, పంది, పంది దొర్లిన బురద నుంచి వచ్చే వాసన తో కలిసిన పూల పరిమళముంది. ప్రజలకిష్టమైన నాయుడుగారు న్నారు. ఆరు ఆరు కావిళ్ళు తిండి తిని కూడా సరిపోని అప్పంభొట్లు వున్నాడు. జీవితాంతం పచ్చడి మెతుకులే తిని కూర మోహంకూడా ఎరుగని పిసినారి శెట్లు వున్నారు. అమ్మ వుంది, అమ్మ ప్రేమ వుంది. నాన్న వున్నాడు , నాన్న ప్రేమ వుంది. రచయిత కిష్టమైన లక్ష్మి వుంది, ఎంతో అందమైన కనకాంగి వుంది, అందవికారమైన డెబ్బై ఏళ్ళ అవ్వ వుంది. చావు వుంది, బ్రతుకు వుంది. ఊరికి వూపిరిగా, కోటి దండాలు భక్తితో పెట్టించుకుని కాసే తండ్రి అమరేశ్వరుడు ఉన్నాడు. రచయిత చెబుతున్న కథలని బాపు గారు గీసిన ముఖచిత్రంలో లాగా అబ్బురంగా వినే నా తల్లి పార్వతీదేవి వుంది. రైతుకు జీవం బసవన్న వున్నాడు. క ృష?డి పేరు వుండీ, క ృష?య్యగా కాక, క ృష?మ్మగా మారి వూరిని ప్రేమించే, ప్రేమించబడే ఒక నదీమతల్లి వుంది. అమరావతిలో విలసిల్లిన బౌద్ధం వుంది, బుద్ధుడు వున్నాడు. ఊరి జనానికి క ృష?మ్మ తో ప్రత్యేక మైన అనుబంధం వుంది. ఒక చిన్నబాబు తెల్లవారు ఝామున 5 గంటలకు చలికి వణుకుతూ నీటిలోకి స్నానానికి దిగుతాడు. నీటి అడుగున లోధారలో వెచ్చగా తన తల్లి ఒడి గుర్తుకువస్తుంది. హాయిని అనుభవిస్తాడు. వెళ్ళి తల్లిని వాటేసుకుంటాడు. క ృష?మ్మ గుర్తుకు వస్తుంది, అదే హాయిని అనుభవిస్తాడు. అది గదా అనుబంధం! జనాలు నీటిపై, నీటిలో, నీటికోసం , నీటిద్వారా, నీటి వల్ల , నీటితో – దారం ఒకదానితో ఒకటి పేని బట్ట ఐనట్టు మమేకమై బ్రతుకుతారు. ఇది నదీ తీర ప్రాంత వాసులైన క ృషా? గోదావరీ వాసులకే కదా సాధ్యం! పక్కవాడి కష్టాన్ని చూసి జనం కన్నీళ్ళు పెట్టుకుంటారు, లేనివాడికి ఇంత ముద్ద పెడతారు. కుటిలురు, కల్మషజీవులు, ఉత్తములు, ధర్మాత్ములు, పిల్లలు, జాతర్లు, ఉత్సవాలు, వసంత భోజనాలు.అబ్బో. ఒకచోట రచయిత సత్యం గారే అంటారు, భోజనంలో కూరా పప్పు ఐపోయినై, చారు దగ్గరికి వచ్చేసామన్నదీ నిజం! ఇది 101 రకాల సంపూర? భోజనం, తెలుగు జాతి చేసుకున్న అద ృష్టం. చదివిన వారి మనసు ఏమవుతుందో నేను మాటల్లో చెప్పలేకపోతున్నాను. చదివి తెలుసుకోండి! నాకు మట్టుకు అమ్మ ఒడిలో పడుకుని కథ వింటున్న భావన కలుగుతోంది. క ృష?మ్మలో ఈతకొడుతున్నట్టు వుంది. ( నేనెప్పుడూ క ృషా? నదిని చూడలేదు, నాకు ఈత రాదు) నదీ తీరంలో మట్టిలో ఆడుకుంటున్నట్టుగా వుంది. అక్కడే కళ్ళు మూసుకుని, ఇంకా ఇంకా అమరావతి కథలను వినాలని వుంది.

## ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై శాసనసభలో గళం విప్పిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి గారు

గత ప్రభుత్వంలో రేషన్ బియ్యం సరఫరా, రేషన్ బియ్యం ప్రజలకు అందించే వాహనాలు అక్రమంగా రేషన్ బియ్యం తరలింపుపై అసెంబ్లీలో మాట్లాడి గతంలో రేషన్ డీలర్లు ఒక రోజు కాకుంటే ఇంకోరోజైనా వెళ్లి డీలర్ల దెగ్గర బియ్యం తెచ్చుకోవచ్చునని. .. ఇప్పుడు వాహలలో ఇంటింటికి వెళ్లి ఇస్తుండడం వల్ల ప్రభుత్వం నుండి వచ్చే బియ్యన్ని అక్రమ మార్గంలో తరలిస్తున్నారని ప్రశంగించిన %మీూా% నంద్యాల వరదరాజులరెడ్డి గారు



చిన్నప్పటి నుంచి శ్రీక ృష?డిని చాలా భక్తి తో పూజించే ఒక అమ్మాయి ఉండేది. డాక్టర్ కావాలనే తన కలను నిజం చేసుకోవటానికి ఆమె చాలా కష్టాలను ఎదుర్కోవలసి వచ్చింది. అయినప్పటికీ ఆమె క ృష?డిని నమ్మింది. ఆమె గ్రాడ్యుయేషన్ పూర్తి కావడానికి కొన్ని నెలలు ఉన్నప్పుడు, భయంకరమైన వెన్నునొప్పి వచ్చింది. నొప్పి తగ్గలేదు మరియు అది పాదాలకు సోకింది. (ఎడమ పాదం ఉపయోగించ లేకపోవడం) చేరుకుంది. దీని వలన ఆమె నడవడం కష్టమైంది. ఎంఆర్ఐ స్కాన్‌లో ఆమెకు తీవ్రమైన డిస్క్ ప్రోలాప్స్ ఉందని తేలింది, ఇది ఆమె పాదాల నరాలను ప్రభావితం చేస్తుంది, ఇది ఆమెను జీవితాంతం వికలాంగురాలుని చేస్తుంది. అత్యవసర చర్య శస్త్రచికిత్స. శస్త్రచికిత్స ఆమెను ఎడమ కాలు పక్షవాతం నుండి కాపాడగలదు, కానీ అప్పటికే పాదానికి ఏర్పడిన నాడీ సంబంధిత నష్టం మాత్రం అలాగే ఉంటుంది. ఆ అమ్మాయి విలవిల్లాడి పోయింది. ఆమెకు మార్గ నిర్దేశం చేయడానికి ఎవరూ లేరు. ఆమె స్వయంగా డాక్టర్ కాబట్టి, శస్త్రచికిత్స చేయకపోతే కలిగే పరిణామాలు ఆమెకు బాగా తెలుసు. ఆమెకు ఒక ఎంపిక ఇవ్వబడింది. శస్త్రచికిత్స కొనసాగించాలా లేదా ప్రతిదీ సంప్రదాయవాద చికిత్సకు (మందులు మాత్రమే) వదిలివేయాలా, ఆమె విషయంలో విజయానికి అవకాశాలు చాలా తక్కువ. క ృష?డిపై ఆమెకున్న నమ్మకం బలంగా ఉంది ప్రతిదీ ఒక కారణంతోనే జరిగిందని ఆమెకు తెలుసు. ఆశస్త్ర చికిత్స కొంచెం ప్రమాదకర మైంది. క ృష?డిని నమ్మి, ఆమె సంప్రదాయవాద చికిత్సను కొనసాగించాలని ప్రణాళిక వేసుకుంది. ఆమెకు చికిత్స సూచించిన సీనియర్



డాక్టర్ కూడా ఆయన భక్తుడు, ఆయన నమ్మకం ప్రశంసనీయం. మూడు నెలలు గడిచాయి, నొప్పి తగ్గింది. ఆమె నడక నెమ్మదిగా అసలు స్థితికి వచ్చింది – ఆమె పాదంలో నొప్పి పూర్తిగా తగ్గిపోయింది! ఇన్ని రోజులు ఆమె, ఆమె ప్రియమైనవారు చికిత్సతో పాటు ప్రార్థనలు కూడా చేశారు. ఇప్పుడు ఆమె నడవడం మాత్రమే కాదు, న ృత్యం చేస్తుంది, పరిగెత్తు తుంది, వ్యాయామం చేస్తుంది, ఇంకేముంది? ఆ అమ్మాయి ఇప్పుడు ఒక ప్రఖ్యాత ప్రభుత్వ వైద్య కళాశాల నుండి ఎంబీబిఎస్,, ఎండీ గ్రాడ్యుయేట్. ప్రజలు దీనిని వైద్య అదుతేం అని పిలుస్తారు కానీ నిజం చెప్పాలంటే వైద్యం ద్వారా పనిచేసింది క ృష?డే. అప్పటి నుండి, ఆమె ఎక్కడికి వెళ్ళినా ఈ కథనే చెబుతుంది.క ృష?డు ఎల్లప్పుడూ మనల్ని జాగ్రత్తగా చూసుకుంటూ ఉంటాడని ఇతరులు తెలుసుకోవాలని ఆమె కోరుకుంటుంది.

# 'సంగమేశ్వర ఆలయం'



మంత్రాలయం మార్చి20 పల్లె వెలుగు (ప్రతినిధి) భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల జిల్లాలో ఉన్న ఒక హిందూ దేవాలయం. ఇది శ్రీశైలం జలాశయం ముందు ఒడ్డున , క ృష? మరియు భవనాసి నదుల సంగమం వద్ద ముచ్చుమర్రి సమీపంలో ఉంది , ఇక్కడ కొంత సమయం మునిగిపోతుంది, నీటి మట్టం తగినంత స్థాయిలో తగ్గినప్పుడు పైకి వస్తుంది. 1981లో శ్రీశైలం ఆనకట్ట నిర్మించిన తర్వాత ఇది మొదట మునిగిపోయింది మరియు మొదటిసారి 2003లో పైకి వచ్చింది. ఈ ఆలయంలోని చెక్క లింగం , సంగమేశ్వరం, పాండవులలో పెద్దవాడైన ధర్మరాజు శ్రీశైలం మల్లికార్జున ఆలయాన్ని సందర్శించిన తర్వాత ప్రతిష్టించాడని నమ్ముతారు . %ళి% ఆధారం కోరబడింది %రి% ఏడు నదుల సంగమం వద్ద నిర్మించబడి నందున మరియు రెండు నెలల పాటు కనిపించడం వలన ఈ ఆలయం మతపరమైన పవిత్ర స్థలంగా పరిగణించ బడుతుంది. భవనాసి, క ృష? నది మరియు ముందుగా దానిలో విలీనం అయ్యే ఐదు నదులు, అవి వేణి, తుంగ , భద్ర , భీమరథి మరియు మలపహారిణి.

# ఎండ్రకాయ రూపంలో గుండాల ఈశ్వరుడు.

## -సంతానప్రాప్తిని కల్గించే దేవుడు.



మంత్రాలయం మార్చి20 పల్లె వెలుగు (ప్రతినిధి) యుక్త వయసు రాగానే పెళ్లి చేసుకోవాలనే భావన ప్రతి అమ్మాయికి, ఏడాదికో, రెండేండ్లకో పిల్లలను కనాలని ప్లానింగ్ చేసుకుంటారు. ఈక్రమంలో దంపతులు పిల్లలను కంటుంటారు. కానీ నూటిలో ఒక్కరికి ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినా సంతానం కలగదు. అలాంటి దంపతులు కంటికి కనిపించిన ప్రతి దేవుడికి నిత్యం పూజలు చేస్తూ. తమకు సంతానం ప్రసాదించమని కోరుకుంటు ఉంటారు. అలా పూజలు చేసిన దంపతులకు ఆ దేవుడు సంతానాన్ని ప్రసాదిస్తుంటాడు. ఇక ఎన్ని దేవుళ్లను వేడుకున్నా సంతానం కలగని దంపతులకు. ఈగుండం ఒక వరం లాంటింది. దట్టమైన నల్లమల్ల అడవుల్లో ఉన్న గుండాల కోనలో దంపతులు మునిగి.. తమకు ఒక బిడ్డను ప్రసాదించండి అని వేడుకుంటే తప్పకుండా వారికి సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. మరి ఆగుండాల కోన ఎక్కడుందో తెలుసు కుందాం. పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లోని కడప జిల్లా లోని చిట్వేలి మండలంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రమైన గుండాలకోనలో గుండాల ఈశ్వరుడు ఎండ్రకాయ రూపంలో ప్రత్యక్షంగా దర్శనం ఇస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. చిట్వేలి మండలం నుంచి 8 కిలోమీటర్ల దూరంలో కొండ కోనల నడుమ దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో ఈ గుండాల కోన ఉంది. గుండాల కోనలోకి సుమారు 30 అడుగుల ఎత్తు నుంచి నీరు ఉద్ధ ృతంగా వచ్చి చేరుతుంది. గుండాల కోనలో వర్షాకాలం లోనేకాదు, వేసవికాలంలో కూడా నీరు పుష్కలంగా ప్రవహిస్తుంది. ఇప్పటి వరకు ఈ గుండం లోతు చూసిన వారు లేరని స్థానికుల కథనం.ఈగుండాల కోనలో మునిగితే సర్వ పాపాలు తొలగి పోతాయని, దెయ్యాలు వదులుతాయని, సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. ఇక్కడ గుండం పక్కనే గుహ ఉంటుంది. ఈగుహలో గుండాల ఈశ్వరుడు ఎండ్రకాయ రూపంలో భక్తులకు దర్శనం ఇస్తారు. గుహ ద్వారంలో భక్తులు పూజలు చేసి, ఫలాలు ఉంచుతారు. వాటిని ఎండ్రకాయలోనికి తీసుకుపోతే తమ కోర్కెలు నెరవేరినట్లుగా భక్తులు భావిస్తారు. సంతానం లేని మహిళలు ఈ గుండం సమీపంలోని వ ృక్షాలకు మొక్కుబడిగా ఊయలలు కడుతారు. గుండాల కోన కర్కటేశ్వర స్వామిని దర్శించాలంటే ఎన్నో ప్రయాసలకోర్చి భక్తులు 8 కిలోమీటర్లు నడవాల్సి ఉంటుంది. కానీ దట్టమైన అడవుల్లో దారి తప్పి క్రూరజంతువులకు బలైన సంఘటనలు కూడా లేకపోలేదు. అందుకే భక్తులు అటవీ అధికారుల అనుమతి తీసుకుని వారి సహాయంతో ప్రయాణం సాగించటం మంచిదని స్థానికులు చెబుతారు.

# అవార్డులన్నీ ఆయనకే సొంతం..



**సాహిత్య కవిత్వంలో అనర్గల కఠోర శ్రమఆయన వశం..**

**భోధించేది ఆంగ్లభోదన...తెలుగు సాహిత్యం పై మక్కువ ఎక్కువ..**

**కవిత్వాల రచనలో దిట్ట రామాయణం దుర్గా ప్రసాద్**

మర్రిపాడు మార్చి 20 పల్లె వెలుగు :సాధారణంగా ఒక ఉపాధ్యాయుడికి తాను బోధించే సబ్జెక్ట్ పై మమకారం ప్రేమ ఉండటం సహజంగా చూస్తుంటాము. అందులో ఇంగ్లీష్ సబ్జెక్ట్ భోదించే ఉపాధ్యాయులు అంటే మరీ ప్రత్యేకించి చెప్పవలసిన అవసరం లేదు పాఠశాలలో నైతేనేమీ జనావాసాలలో, సమాజంలో తన అనర్గల ఆంగ్లంతో తన విద్యాబోధన భాషయొక్క ప్రతిష్టను పెంపొందించేందుకు దోహద పడతారు.. కానీ అందుకు విభిన్నంగా తన మాత ృభాష అయిన తెలుగును తెలుగు సాహిత్యాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చే దిశగా అనర్గళమైన తెలుగు సంస్క ృతిక భాషలో అనర్గళంగా సొంతం కవిత్వాలను స్వయంగా రచించి.. పదిమందిలో స్టేజ్ పెరార్మేన్స్ ఇస్తూ.. సాహిత్య కళా అవార్డులన్నీ ఆయనకే సొంతం అయ్యేలాగా.. తనకు తెలుగుపై ఉన్న మమకారాన్ని తన కంఠం ద్వారా బాహ్య ప్రపంచానికి తనలోని ప్రతిభను కనపరుస్తూ.. " శభాష్ కవి రామాయణం దుర్గా ప్రసాద్ " అని పలువురి ప్రశంసలను అందుకుంటున్నాడు..ఓ ఆంగ్ల ఉపాధ్యాయుడు. మర్రిపాడు మండలం ఖాదర్ పూర్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు (కవి) రామాయణం దుర్గా ప్రసాద్.చిన్నప్పటినుండి తెలుగు పద్యాలపై తెలుగు సంస్కృతిక రచనలపై ఎక్కువ మక్కువ చూపుతూ అటు విద్యాభ్యాసంలో తనదైన శైలిలో ఉన్నత శిఖరాలను అధిరోహించి విద్యను అభ్యసించిన పాఠశాలకే విద్యా బోధనచెప్పే ఉపాధ్యాయుడిగా అడుగుపెట్టి తన మొదటి విజయాన్ని జయించాడు. విద్యా బోధన చేసేది పేరుకి ఆంగ్లమే కానీ సంస్క ృత పద్యాలు మరియు సొంతంగా రచించిన కవిత్వాలతో తనతోటి స్థాయి ఉపాధ్యాయుల మొదలు పై స్థాయి రాజకీయ నాయకులు వద్దనుండికూడా ప్రశంసలు వెల్లువెత్తిన రోజులు లేకపోలేదు. తాను స్టేజ్ ఎక్కి తన పరామేన్స్ ఇస్తే చాలు అవార్డులన్నీ ప్రథమ స్థానంలో ఆయనకే సొంతం అవుతాయి. ఇలా తనకు అన్నం పెట్టే విద్యాబోధన సబ్జెక్టుకు ప్రాముఖ్యత ఇస్తూ అదే సమయంలో తన మాత ృభాష ను గౌరవిస్తూ తనలోని కవిత్వ,రచయిత కళకు సమన్యాయం చేస్తూ.. సమాజంలో నిత్యం జరిగే మంచి చెడును విద్యార్థుల ద ృష్టికి తీసుకెళ్లి మంచి నడవడికతో కూడిన క్రమశిక్షణను తను పనిచేస్తున్న పాఠశాలలో మరియు సమాజంలోని తన వద్ద విద్యాభ్యాసం పొంది ప్రస్తుతం ఉన్నత స్థాయికి చేరిన ప్రముఖులు ప్రశంసల వర్షం రామాయణం దుర్గాప్రసాద్ పై కురిపిస్తున్నారు.





# కన్నతండ్రిని హతమార్చిన కసాయి కొడుకు



## మద్యం మత్తులో కొట్టి చంపి అటవీ ప్రాంతంలోకి పరారి.. నిందితుడిని పట్టుకొని పోలీసులకు అప్పగించిన స్థానికులు.

**మద్రిపాడు మార్చి 20 పల్లె వెలుగు :** నవమాసాలు మోసి కనిపెంచిన కొడుకు తమను వృద్ధాప్యంలో కళ్ళల్లో పెట్టుకొని చూసుకుంటాడని ఎన్నో అశలు పెట్టుకొని ప్రతీ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రాణానికి ప్రాణంగా పెంచి పోషించి ప్రయోజకుడు అవ్వాలని జాగ్రత్తగా చూసుకుంటుంటారు. ఆ ఆప్యాయతను ప్రేమను మరచిన ఓ కర్కశ కొడుకు కన్న తండ్రిని మద్యం అనే మహమ్మారి మత్తులో అతిదారుణంగా హతమార్చాడు. ఈ సంఘటన మరెక్కడో కాదు మద్రిపాడు మండల పరిధిలోని చుంచులూరు గ్రామం హరిజనవాడ లో చోటుచేసుకుంది. చుంచులూరు హరిజనవాడ కు చెందిన చీలపోగు చిన్నయ్య ( 43సం )అనే వ్యక్తిని తన కన్నకొడుకు శివకుమార్ (23సం)చేతిలో హతమాయ్యడు. గ్రామస్తుల సమాచారం మేరకు బుధవారం నాడు సుమారు రాత్రి 10గంటల 45నిముషాల సమయంలో మృతుని స్వగ్రామమైన చుంచులూరు హరిజనవాడలో ఇంటివద్ద ఉన్న తండ్రిని పూటుగా మద్యం సేవించిన కన్న కొడుకు మద్యం మత్తులో కర్రతో విచక్షణ రహితంగా కొట్టి మరియు కాళ్ళతో కొట్టి హత్య చేసిన అమానుష ఘటన చోటుచేసుకుంది . హత్య చేసిన పిమ్మటే గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతంలో కి పరారయ్యాడని స్థానికులు సమాచారం తెలిపారు. సమాచారం అందుకున్న ఆత్మకూరు సీఐ గంగాధర్ మరియు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేయనుకోని కేసు నమోదు చేసుకోని నిందుతుని కోసం పోలీసులు స్థానికులు గాలింపు చర్యలు చేపట్టగా అటవీ ప్రాంతంలో నిందితుడు స్థానికులకు దొరికాడు. దొరికిన నిందితుడికి స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.







# నేడు ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం.




**బేతంచెర్ల మార్చి 20 ( పల్లె వెలుగు ).** బేతంచెర్ల పట్టణంలోని శేషారెడ్డి సామాజిక ఆరోగ్య కేంద్రం( ప్రభుత్వ ఆస్పత్రి) నందు డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.దంత సమస్యలకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మరియు పిల్లలకు గర్భిణీలకు వృద్ధులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒక సారి టూత్ బ్రష్ మార్చాలి.టూత్ పేస్ట్, టూత్ బ్రష్ తోనే దంతాలను శుభ్రం చేసుకోవాలని తెలిపారు.డాక్టర్ స్వప్న వాణి ప్రియ వైద్య సిబ్బంది తదితరులతో కలిసి బుధవారం పట్టణంలో ర్యాలి నిర్వహించారు.

# శివపురంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్

**కొత్తపల్లి:( పల్లె వెలుగు )** మండలంలోని శివపురం గ్రామంలో ఈనెల 24 వతేదిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు మున్నా, సుమంత్, గోవింద్, మహెబూబ్, అన్వర్లు గురువారం తెలిపారు. ఈనెల 24 వ తేదిన గ్రామంలోని ఎంపీయూపీ స్కూల్ నందు ఉగాది, రంజాన్ పర్వదినాలను పురస్కరించుకొని జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో మొదటి గెలుపొందిన వారికి రూ.30,016, రెండవ బహుమతి రూ.20,016లతోపాటు ట్రోఫీ బహుకరిస్తారని తెలిపారు. 23 వతేది సాయంత్రం లోపు ప్రవేశ రుసుము రూ.600 చెల్లించి వారి జట్లపేర్లను నమోదు చేసుకోవాలని వివరించారు. పూర్తి వివరాల కోసం 9502071184,9652027893,9133282222,8790330440 నెంబర్లను సంప్రదించాలని వెల్లడించారు.

# భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ ల వర్ధంతి కార్యక్రమాలను జయప్రదం చేయండి. డివైఎఫ్ఐ



**ప్రొద్దుటూరుపల్లె వెలుగు మార్చి 20** స్వాతంత్ర సమరయోధులు యువతకు సూర్తీ ప్రదాతలు అయిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల వర్ధంతి కార్యక్రమాలను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. గురువారం ప్రొద్దుటూరులో స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ మార్చి 23న దేశ స్వాతంత్రం కోసం ఉరికయ్యను ముద్దాడిన వీరులు అయినా భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల వర్ధంతి మీ పురస్కరించుకొని జిల్లా లో వారి ఆశయాల సాధనకు కృషి చేస్తామని ప్రతిపూని సభలు,శ్రమధానాలు,రక్తదాన శిబిరాలు వంటివి నిర్వహిస్తున్నామని యువత ఈ కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నామన్నారు.దేశం కోసం చిన్న వయస్సులోనే దేశభక్తిని గుండెనిండా నింపుకొని రవి అస్తమించని సామ్రాజ్యమైన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి న ధీరులు అన్నారు. వీరి త్యాగాలను నేటి యువత గుర్తించి ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. వారి త్యాగాల సూర్తీతో కడప ఉక్కుని సాధించుకుందామని పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రొద్దుటూరు పట్టణ కార్యదర్శి విశ్వనాథ్ పట్టణ సహాయ కార్యదర్శి రవితేజ పాల్గొన్నారు.

# కామెరూన్ -2 కే25 జాతీయ స్థాయి ఫెస్టివల్



**నంద్యాల ప్రతినిధి. మార్చి 20 .పల్లె వెలుగు :**రామకృష? డిగ్రీ కళాశాల నందు డిపార్టుమెంటు ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ ఆధ్వర్యంలో "కామెరూన్ -2 కే25 " అని పేరుతో జాతీయ స్థాయి ఐటీ మీట్ ను ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీలు అయినా కోడ్ క్వెస్ట్, టెక్నికల్ క్విజ్, పేపర్ ప్రెజెంటేషన్,మైండ్ మారథాన్,కల్చరల్ యాక్టివిటీస్ వంటివి పూర్తయిన తదనంతరం కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృషా?రెడ్డి , కళాశాల ప్రిన్సిపల్ కేవీవీ సుబ్బయ్య , కళాశాల డైరెక్టర్ జి హేమంత్ రెడ్డి , హెడ్ ఆఫీస్ ది కంప్యూటర్ డిపార్ట్మెంట్ డాక్టర్ యు వి ఎస్ కుమార్ , కన్వీనర్స్ వెంకట్రావు మరియు దివ్య లత మరియు కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అలాగే ఇతర కళాశాలలు అయినా సెయింట్ జోసెఫ్ డిగ్రీ కాలేజ్ (కర్నూ లు), సాయి పరమేశ్వర డిగ్రీ కాలేజ్ (జమ్మలమడుగు), ఎస్వీవై రెడ్డి డిగ్రీ కాలేజ్ (నంద్యాల), గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ (బనగానపల్లి), గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ (ఎర్రగుంట్ల), నేషనల్ డిగ్రీ కాలేజ్ (నంద్యాల) ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయి పరమేశ్వర డిగ్రీ కాలేజ్ (జమ్మలమడుగు) విద్యార్థులు మరియు ఉపాధ్యాయులను వారు పాల్గొన్న ఈ కామెరూన్ ఫెస్ట్ లోని అనుభవాలను పంచుకున్నారు. మేము ఇక్కడికి రావడం మాకు ఎంతో సంతోషంగా ఉంది అలాగే మేము ఇక్కడికి వచ్చినప్పటి నుంచి ఇక్కడి ఉపాధ్యాయులు కానీ విద్యార్థులు కానీ మమ్మల్ని ఎందుకు చక్కగా ఆహ్వానించారు మరియు మాకు ఎటువంటి సందేహాలు న్న ఎంతో చక్కగా వివారించారు. అలాగే ఇక్కడ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు సరైన అవగాహన మరియు ప్రతిభను కనబరిచే విధంగా చేయడం మాకు ఎంతగానో నచ్చింది అని తెలిపారు.సెయింట్ జోసెఫ్ డిగ్రీ కాలేజ్ (కర్నూలు) ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను ఈ కామెరూన్ ఫెస్ట్ లో పాల్గొని వారి అనుభవాలను తెలియజేశారు. నిర్వహించిన పోటీలు అన్ని మాకు ఎంతో ఉత్సాహాన్ని కలిగించాయి అలాగే మేము వాటి నుంచి కొన్ని విషయాలు కూడా తెలుసుకున్నాము.మాకు ఈ పోటీలలో టెక్నికల్ క్విజ్ బాగా నచ్చింది అని తెలిపారు.కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృషా?రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా నిర్వహించడం ఆనందంగా ఉంది ఇందుకు విద్యార్థులకు మరియు వారికి సూచనలిస్తూ నిర్వహించిన ఉపాధ్యాయులకు నా ప్రత్యేక అభినందనలు. అలాగే ఇక్కడికి విచ్చేసిన ఇతర కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు నా ధన్యవాదాలు అలాగే పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు నా అభినందనలు.. మీరు ఇందులో గెలుపొందడం లేదా ఓడిపోవడం అన్నది తర్వాత విషయం మీరు పాల్గొనడం అనేది ముఖ్యం, మీరు దీని నుండి కొత్త విషయాలను తెలుసుకోవడం చాలా అవసరం ఇప్పుడు మన విద్యాసంస్థలో చాలా మార్పులు వస్తున్న వాటిని మనం గమనించాలి.. మనదేశంలో ఇప్పటికే నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ అనే పేరుతో విద్యా సంవత్సరంలో ఒక మార్పును ప్రవేశపెడుతున్నారు 2047 సంవత్సరానికి మన దేశంకి స్వాతంత్రం వచ్చి 100 సంవత్సరాలు పూర్తవుతుంది అప్పటిలో మన దేశం అన్నింటిలోనూ గొప్ప మార్పులను సాధించాలని అందుకు విద్యాసంస్థలు ముఖ్యమైనవి అని అందులో కొత్త కొత్త మార్పులను తీసుకొస్తున్నారు, దానికోసం విద్యార్థులు కొత్త విషయాలు తెలుసుకుంటూ ఉన్నత స్థాయిలో ఉండాలి అని తెలియజేసారు.కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా ఇక్కడికి ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఎంతో ఉత్సాహంతో వచ్చిన అందరికీ మా ప్రత్యేక ధన్యవాదాలు, మేము గత 15 సంవత్సరాల నుంచి ఈ



కళాశాలలో ఈ కామెరూన్ ఫెస్ట్ నీ నిర్వహిస్తున్నాం, మీరు ఈరోజు ఈ కార్యక్రమానికి వచ్చినందుకు ఎంతోకొంత కొత్త విషయాలను మన పరిజ్ఞానంలో వస్తున్న మార్పులను తెలుసుకున్నారని భావిస్తున్నాను, మీరు ఇందులో గెలవడం అనేది ముఖ్యమైన విషయం కాదు ఇందులో పాల్గొని వస్తున్న మార్పులను కొత్త విషయాలను తెలుసుకోవడం ముఖ్యం..మీరు ఇక్కడికి వచ్చినందుకు ఆనందంగా మా కార్యక్రమంలో పాల్గొన్నారు అని భావిస్తున్నాం..మీరు మీ ప్రతిభను కనబరచడానికి మరియు మీ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఇటువంటి వేదికలో మీకు ఎంతగానో ఉపయోగపడతాయి అని , అందరికీ అభినందనలు తెలియజేశారు.కన్వీనర్ వెంకట్రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ముఖ్య కారణమైన చైర్మన్ సర్ మరియు డైరెక్టర్ సార్ కి అలాగే కార్యక్రమాన్ని ఎంతో చక్కగా నిర్వహించిన విద్యార్థులకు నా అభినందనలు. మీరు మీలో ఉన్న ప్రతిభని చూపించడానికి మీది ఒక మంచి వేదికగా ఉపయోగపడింది అని అనుకుంటున్నాము, మీరు మీ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి అలాగే మీ ఆలోచనలను , పరిజ్ఞానంలో వస్తున్న మార్పులను తెలుసుకొని ముందుకెళ్లడానికి ఇటువంటి వేదికలు మీకు ఎంతో చక్కగా ఉపయోగపడతాయి. ఇందులో గెలవలేని వారు బాధపడాల్సిన అవసరం లేదు గెలుపు ఓటముల కంటే పాల్గొనడం మరియు తెలుసుకోవడం అనేది ముఖ్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన పోటీలు అయిన కోడ్ క్వెస్ట్, టెక్నికల్ క్విజ్, పేపర్ ప్రెజెంటేషన్,మైండ్ మారథాన్,కల్చరల్ యాక్టివిటీస్ లలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

# సబ్సిడీ ద్వారా రైతులకు నీటి పైపులు

**రాజుపాలెం పల్లె వెలుగు మార్చి 20** రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా సాగునీటి అవసరాల కోసం పివిసి తెల్ల పైపులను అందుబాటులోకి తెచ్చిందని అవసరమైన రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి శివరామకృషా?రెడ్డి తెలిపారు వ్యవసాయ యాత్రికరణ పథకం ద్వారా ప్రస్తుతం నీటి పైపులు 2 ఇంచులు పైపు 450 రూపాయలు 2.5 ఇంచులు పైపు 680 రూపాయలు 3 ఇంచులు పైపు 840 రూపాయలు 4 ఇంచుల పైపు 1128 రూపాయలు ఉండగా ప్రతి పైపుకు ప్రభుత్వం 210 రూపాయల సబ్సిడీ అందిస్తుందని సాగునీటి కోసం పివిసి తెల్ల పై పూలు అవసరం ఉన్న రైతులు స్థానిక వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని వ్యవసాయ అధికారి తెలిపారు ప్రతి రైతు తమ భూ ఆధార్ కార్డుకు ఆయా రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకొని తద్వారా ప్రభుత్వ పథకాలను పొందాలని మండల వ్యవసాయ అధికారి శివరామకృషా?రెడ్డి తెలిపారు

# దేవాలయ భూములను కాపాడండి -సిపిఐ.

**బేతంచెర్ల మార్చి 20 పల్లె వెలుగు)** బేతంచెర్ల పట్టణం మరియు మండలలోని గ్రామాలలోని దేవాలాయాల భూములను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు డిమాండ్ చేశారు. దేవాలయాల భూములను కాపాడాలని కోరుతూ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగ నాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, బేతంచెర్ల మండలం సిపిఐ కార్యదర్శి వై భార్గవ్, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులుతో కలిసి నంద్యాల జిల్లా దేవాదాయ శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లా బేతంచెర్ల పట్టణం మరియు మండలం లోని గ్రామాలలో వున్న శ్రీపాలుట్ల రంగస్వామి, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ చెన్నకేశవ స్వామి,మాధవ స్వామి, గట్ల నరసింహస్వామి తదితర ఆలయాలకు చెందిన సుమారు వందల ఎకరాలలో భూములు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు, ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న నాయకులు తమకు ఉన్న పలుకుబడిని ఉపయోగించి, దేవాలయాల భూములను కబ్జా చేసి దేవాలయాలకువచ్చేఆదాయమునుసైతం గండి కొట్టిఅన ుభవిస్తున్నారన్నారని ఆరోపించారు. ఇల్లు లేని నిరుపేదలు రెండు సెంట్ల ఇంటి స్థలంను ఆక్రమించి, ఇల్లు నిర్మించుకుంటే వాటిని స్వాధీనం చేసుకునే అధికారులు,ఇంత పెద్ద స్థాయిలో దేవాలయాల భూములు ఆక్రమణకు గురవుతుంటే, అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమణకు గురైన భూములు ప్రస్తుత బహిరంగ మార్కెట్లో సుమారు 200 కోట్ల రూపాయలు విలువ ఉంటుందని అన్నారు. 175, 235, 293, 306, 334, 338, 393, 543, 545, 640, 646, 674, 780, 772, 778, 903, 911, 1004, 1183, 612, 810 దేవాలయాల భూముల సర్వే నెంబర్ లపై పూర్తిస్థాయిలో ఉన్నతాధికారులు విచారణ జరిపించి, దేవుని మాన్యం



భూములను ఆక్రమాల నుండి కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) తరపున విన్నవిస్తున్నామని తెలిపారు. లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టి ( సిపిఐ ) ప్రజలను కలుపుకొని ఆ భూములను గుర్తించి స్వాధీనం చేసుకొని దేవాదాయ శాఖకు అప్పగిస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం

## రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి



**చిత్తూరు జిల్లా బ్యూరో,పల్లె వెలుగు ) మార్చి 20 :** కుప్పం నియోజకవర్గం చెక్కునత్తం పంచాయతీ సచివాలయంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో స్వఛ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం జరిగింది. చెక్కునత్తం మణి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పం ప్రజలకు ఏర్పాటు చేసిన సదరం క్యాంప్ గురించి వివరించారు. అనంతరం ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చెక్కునత్తం మణి గ్రామ ప్రజల అందరికీ ఉచితంగా డస్ట్ బిన్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మణి, వీఆర్వో మహేష్, పంచాయతీ కార్యదర్శి మురళి, సచివాలయం సిబ్బంది, టీడీపీ నాయకులు మునిరత్నం, దేవేంద్ర, బాలు, వెంకటాచలం, బీరప్ప, రాము తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ కవితా దినోత్సవం శుభాకాంక్షలతో..

మనసే.... కవిత్వం..!!
అక్షరం జ్వలించే దీపిక
నా భావం అందులో ప్రతీక
నిరంతర ప్రవాహం గీతిక
నా మనసు నివేదన వేదిక...!!
కవితల విత్తనాలను జల్లి
నేలమ్మ రుణం తీర్చుకుంటా
అక్షర చుక్కను నింగికి విసిరి
కవిత వర్షమును కురిపిస్తాను....!!
కన్నీటితో అక్షరాలను శుభ్రపరిచి
కాగితాలపై భద్ర పరుచుకుంటా
బావ చిత్రాలను మనోఫలకంపై గీసి
ఇంద్రధనస్సులో రంగులను అద్దుతాను..!!
షడ్రుచుల విందు భోజనం వండి
పాఠకుల మనోవికాసానికి రుచి చూపిస్తా
రసజ్ఞత కలిగిన వాక్యములతో
నవరసములు ఒలికించే ప్రయత్నం చేస్తా..!!
కంటితో చూసిన దృశ్యాలను
అక్షర రూపముతో చిత్రించి పంచుతా
పువ్వుల రెక్కల్లో దాగిన తేనెల కోసం
ఈగల ప్రతి హృదయం పై వాలిపోతా..
కమ్మని కవిత్వంతో అమ్మలా లాలించి
ఆప్యాయంగా చనుబాల రుచి చూపిస్తా
అమ్మ నేర్పిన కమ్మని మాటలతో
అందమైన అక్షర మాలలు అల్లు కుంటాను...!!
చైతన్యానికి సరికొత్త నిఘంటువు కోసం
మానవత్వానికి కొత్త పదం సృష్టిస్తా
అవసరమైతే అక్షర ప్రమిదలో ఇంధనమై
ఒంట్లో రక్తం ఉన్నంతవరకు ధార పోస్తాను..!!
కొప్పుల ప్రసాద్
నంద్యాల
9885066235

# 24న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి-ఎఐఆర్టిడబ్ల్యూ.



## రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.

**బేతంచెర్ల మార్చి 20 పల్లె వెలుగు** కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న ట్రాన్స్పోట్ కార్మికుల విధానాలవల్ల ఆటో,మోటార్ కార్మికుల జీవనోపాధి దెబ్బతింటుందని లారీ, ఆటో, మోటార్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, ఈనెల 24,వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, బేతంచర్ల లారీ వర్కర్, ఆటో వర్కర్స్ యూనియన్ ల ఆధ్వర్యంలో బేతంచెర్ల పాతబస్ స్టాండ్ సెంటర్ భారత్ బేకరి దగ్గర ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఢిల్లీలో జరుగు చలో పార్లమెంట్ కార్యక్రమానికి బేతంచర్ల నుండి లారీ ఆటో డ్రైవర్లు 20 మంది, చలో ఢిల్లీకి బయలుదేరడమైనది. ఈ సందరరేగా బేతంచర్ల ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్(ఎఐఆర్టిడబ్ల్యూ ) కేంద్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు వైబి. వెంకటేశ్వర్లు,బేతంచర్ల పట్టణ సిఐటియు కార్యదర్శి వై. ఎల్లయ్య పాల్గొని మాట్లాడుతూ, కేంద్రంలో బి.జె.పి ప్రభుత్వం భారత న్యాయ సంహిత (106)1,2 చట్టాన్ని అమలు చేయాలని చూస్తుందని, దీని ఫలితంగా మోటార్ కార్మికులపై లక్షల రూపాయల జరిమానాలు, సంవత్సరాల తరబడి శిక్షలు పడే అవకాశం ఉందన్నారు. బి.జె.పి ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న మోటార్ వెహికల్ చట్టానికి వ్యతిరేకంగా పోరాటాలు ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా లారీ, ఆటో మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,జీవోనెంబర్ 21 ని రద్దు చేయాలని, ప్రతి ఆటో



డ్రైవర్ కు వాహన మిత్ర పథకం కింద రూ. 15,వేలుఇవ్వాలని, ప్రభుత్వ బ్యాంకుల ద్వారా సబ్సిడీతో కూడిన ఆటోలు కొనుగోలుకు రుణాలు ఇవ్వాలని కోరుతూ, జరిగే చలో ఢిల్లీ కార్యక్రమంలో పెద్ద ఎత్తున లారీ, ఆటో మోటార్ కార్మికులు పాల్గొని జయ ప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లారీ, ఆటో కమిటీ సభ్యులు,ఎ. మద్దిలేటి స్వామిజె. శ్రీనివాసులు,యు. హరి ప్రసాద్ శెట్టి, రాముడు, టి. రాముడు, నారాయణ, ధనుంజయుడు, భాష, వెంకటేశ్వర్లు, మధు,ఎం. మద్దయ్య, కుల్లాయి సుధాకర్, మధు, మనోజ్, సత్యబాబు, సెక్ష, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

# నాటభూషన్ శోభన్ బాబు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**నంద్యాల ప్రతినిధి. మార్చి 20 .పల్లె వెలుగు ):**సినీ నటుడు నట భూషణ శోభన్ బాబు 17వ వర్ధంతి సందరరేగా ఆయన అభిమానులు నంద్యాల లోని బొగ్గు లైన్ లోని వివేక నంద సూాలే నందు చిన్న పిల్లలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆకుమల్ల రహీం చేతులమీదుగా సుమారు 150మంది కి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈసందరరేగా శోభన్ బాబు అభిమాన సేవాసమితి సెక్రటరీ దాసరి చింతలయ్య మాట్లాడుతూ ఆయన సుమారు 250చిత్రాలు నటించి అనేక కుటుంబ కథ చిత్రాలు తీసి ఇద్దరు హీరోయిన్ చిత్రాలు తీసి ఆనాటి హీరోల ఆంధ్రుల అభిమాన నటుడు గా పేరు తెచ్చుకున్న నటుడు అని కొనియాడారు. ముఖ్య అతిధి ఆకుమల్ల రహీమ్ మాట్లాడుతూ నేటికీ ఆయన చనిపోయి 17 సంవత్సరాలు అయినా నేటికీ తెలంగాణ రాష్ట్రం లో మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని అభిమానులు ఆయన కు జయంతి, వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా చేస్తూ ఆయన చూపిన బాటలో నడుస్తు సమాజం లో పేరు ప్రక్యాతులు సాధిస్తూ ఉండారు అనిఅన్నారు. సినిమా ప్రభావం సమాజం పైన మరి ముక్యంగా యువకుల పైన ఎక్కువ ప్రభావితం చూపిస్తుంది, కావున సినీ దర్శకులు, నిర్మాతలు మరియు హీరోలు సమాజానికి మంచి సందేశం ఇచ్చే సినిమాలు తీసి మీరు కూడా సమాజ అభివ ృద్ధికి దోహదపడే విధముగా సినిమాలు తీయాలని కోరారు. చరిత్రలను వాక్రీకరిస్తూ సినిమాలు తీసి సమాజ ములో మత విద్వేషాలను రెకెట్టించే సినిమాలను ప్రజలు తిరస్కరించాలని కోరారు. ఈ కార్య క్రమం లో టీచర్స్ హెడ్ మాస్టర్ పిల్లలు శోభన్ బాబు సేవ సమితి అధ్యక్షుడు దాసరి చింతలయ్య, అల్లభకస్,హామీడ్,అన్నయ్య



పలుగొనరు ఆయన నటించిన హిట్ చిత్రాలు దేవత సోగ్గాడుజీవన తరంగాలు జొబు దొంగ స్వయం వరం చెలలు కాపురం జగన్ కలంతకుడు హలో గురూ ఏమండీ ఆవిడ వచ్చింది అనేక కుటుంబ చిత్రాలు తీసి మంచి పేరు తెచ్చుకున్న నటుడు శ్రీ శోభన్ బాబు గారు అని శోభన్ బాబు తీసిన సినిమాలు గురించి విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య జానకి రామ్ విజయ్ ప్రసాద్ దస్తగిరి అయుబు చాకురేవుల ఆఫీస్ ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అసభ్యంగా ప్రవర్తించిన స్కూల్ అసిస్టెంట్ పై సస్పెన్షన్ వేటు

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. మార్చి 20 .పల్లె వెలుగు ):**ప్యాపిలి మండలంలోని ఏనుగుమర్రి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సాంఘిక శాస్త్ర స్కూల్ అసిస్టెంట్ యం. బొజ్జన్న ను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్యాపిలి మండలంలోని ఏనుగుమర్రి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సాంఘిక శాస్త్ర స్కూల్ అసిస్టెంట్ యం. బొజ్జన్న విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనందున సంబంధిత ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. విధుల నిర్వహణలో తీవ్ర అలసత్వం వహించడమే కాకుండా విద్యార్థుల పట్ల అసభ్యంగా, దురుసుగా ప్రవర్తించినట్లు మండల విద్యాశాఖ అధికారి, డిప్యూటీ విద్యాశాఖ అధికారి తమ నివేదికల్లో వెల్లడించినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు స్కూల్ అసిస్టెంట్ యం. బొజ్జన్నపై తగు చర్యలు తీసుకోవాలని వ్రాతపూర్వకంగా కూడా ఫిర్యాదు చేసినట్లు నివేదికలో తెలిపారన్నారు. పాఠశాల విద్యార్థినులను విచారించగా స్కూల్ అసిస్టెంట్ అసభ్యంగా ప్రవర్తించినట్లు తెలియజేసినట్లు నివేదికలో పేర్కొన్నారు. గతంలో పాఠశాల హెడ్మాస్టర్ స్కూల్ అసిస్టెంట్ ను తన ప్రవర్తన మార్చుకోవాల్సిందిగా హెచ్చరించినప్పటికీ అతని ప్రవర్తల్లో మార్పు రాకపోవడం విచారకరమని నివేదికలో వెల్లడైనట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థినులపై స్కూల్ అసిస్టెంట్ యం. బొజ్జన్న ప్రవర్తన సరిగా లేని కారణంగా ఉపాధ్యాయుల నీతి, నియమావళి (%=ఇజు ూాష్, ూవమ్షిఅశీఅ% 17) ని ఉల్లంఘించినట్లు నిర్ధారణ అయినందున సంబంధిత స్కూల్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# సాంకేతిక పరిజ్ఞానంతోనే నేరాల నియంత్రణ





### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ . ఆధునిక సాంకేతికతతో నేరస్థుల పై నిఘా ఉంచాలి. పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.

**కర్నూలుపల్లె వెలుగు...**పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి , నేరాల నియంత్రణతో పాటు నేరస్థులను పట్టుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ అన్నారు. ఈ సంధర్భంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నేర సమీక్షా సమావేశంలో వర్చువల్ విధానంలో పాల్గొన్న సిఐడి ఐజి వీనిత్ బ్రిజ్ లాల్ తో జిల్లా ఎస్పీ మాట్లాడారు. సిఐడి ఐజి సిసిటిఎన్ఎస్ గురించి జిల్లా ఎస్పీ తో మాట్లాడారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడారు. కర్నూలు , పత్తికొండ , ఆదోని , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లో దీరకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు. పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు, సూచనలు చేశారు. కేసు నమోదు నుంచి అభియోగ పత్రాలు దాఖలు వరకు ప్రతి అంశాన్నీ సీసీటీఎన్ఎస్ అప్లికేషన్లో నమోదు చేయాలన్నారు. పోలీసు స్టేషన్లలో నమో దయ్యే కేసుల వివరాలను ప్రతి అంశాన్ని క్షుణ?ంగా సిసిటిఎన్ఎస్లో ఎప్పటికప్పుడు పొందుపర్చాలన్నారు. అన్ని వివరాలు నమోదు చేయడం వల్ల కేసులు, వ్యక్తుల పూర్తి సమాచారం తెలుస్తుందని అది అందరికీ ఉపయోగపడేలా దోహదం చేస్తుందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ సిడి ఫైళ్ళను ఆయా పోలీసు అధికారులు సిసిటిఎన్ఎస్ లో నమోదు చేసారో లేదో అని ఆరా తీశారు. సీసీటీఎన్ఎస్లో ముఖ్యంగా గ్రేవ్ కేసులు, నాన్ గ్రేవ్ కేసులలో పార్ట్ 1, పార్ట్ 2 సీడీలు అప్డేట్గా ఉండేలా చూసుకో వాలన్నారు. మర్డర్ కేసుల్లో, 174 సిఆర్పిసి కేసుల్లో త్వరితగతిన పురోగతి పొందేలా చూసుకుంటూ అభియోగ పత్రాలను వీలైనంత తొందరగా కోర్టులో ధాఖలు చేయాలన్నారు. డిఎస్పీ స్థాయి అధికారులు దర్యాప్తు చేస్తున్నపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్రైమ్ రికార్డు సిడి ఫైల్స్ తయారు చేయడంలో , సిసి టిఎన్ ఎస్ లో వివరాలు నమోదు అప్ డేట్ చేయడంలో ఎలాంటి లోపాలు ఉన్నాయో తెలియజేశారు. ఎమి చేయాలి, ఎమి చేయకూడదనే విషయాలను తెలియజేశారు. పోలీసుస్టేషన్ లలో పని చేసే సిసిటిఎన్ ఎస్ పోలీసు సిబ్బందితో మాట్లాడారు. గ్రేవ్ కేసులు, యు ఐ కేసులు, మర్డర్ , సైబర్ నేరాల కేసులు, పోక్సో కేసులు , మిస్సింగ్ కేసులు, ఎస్సీ ఎస్టీ కేసులు, డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్ర ణకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ ఆయా పోలీసుస్టేషన్ల పరిధులలో తనిఖీలు నిర్వహించాలన్నారు. సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఏర్ అడిషనల్ ఎస్పీ క ృష? మోహన్, డిఎస్పీలు బాబు ప్రసాద్, శ్రీనివాసాచారి, ఉపేంద్రబాబు , హేమలత , భాస్కర్ రావు , ట్రైనీ డీఎస్పీ ఉష శ్రీ , సిఐలు , ఎస్సైలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పదవి కంటే జెడ్పీటీసీగా గెలిచినప్పుడే ఆనందం కలిగింది: రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి పదవిని చేపట్టడం కంటే జెడ్పీటీసీగా గెలిచినప్పుడే తనకు ఎక్కువ ఆనందం కలిగిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మొదటిసారి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో 'ప్రజాపాలనలో కొలువుల పండుగ' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు.

కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల చాలామంది పదేళ్లు నష్టపోయారని ఆయన విమర్శించారు. జాబ్ క్యాలెండర్తో పాటు కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందేనని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిదని ఆయన గుర్తు చేశారు. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు, బడుగుబలహీన వర్గాల వారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారని ఆయన అన్నారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అందుకే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలను ఇచ్చామని తెలిపారు.

నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని ఆయన అన్నారు. ఉద్యోగాలు ఇవ్వని వారికి ఓట్లు, ఉద్యోగాలు ఎందుకని యువత బీఆర్ఎస్ను ఓడించిందని అన్నారు. నిరుద్యోగుల బాధలు తనకు తెలుసని ఆయన అన్నారు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్లో ఉంచవద్దని ఆదేశించినట్లు చెప్పారు. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు వెల్లడించామని ఆయన అన్నారు.

## నంద్యాలలో పేదలకు ఇండ్ల స్థలాలు వచ్చేవరకు పోరు ఆగదు



**నంద్యాల ప్రతినిధి. మార్చి 20 . పల్లె వెలుగు:** ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎమ్మార్వో కార్యాలయం దగ్గర సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన అర్జీదారులతో ధర్నా నిర్వహించి అనంతరం ఎమ్మార్వో ప్రియదర్శిని కి వ్యక్తిగత అర్జీలు ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు లక్ష్మీదేవి పట్టణ కన్వీనర్ సుశీలమ్మ గోస్పాడు సిపిఐ కార్యదర్శి హరినాథ్ హాజరైనారు. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలు ఒక్కో ఇంట్లో రెండు .మూడు. సంసారాలు ఉంటూ జీవిస్తున్నారు. అటువంటివారిని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నంద్యాల లోని వార్డు. వార్డు. తిరిగి లబ్ధిదారులను వెరిఫై చేయడం జరిగింది .అర్జీ దారులతో ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా చేసి ఎమ్మార్వో కి వ్యక్తిగత ఆర్జీ లు ఇప్పించడం జరిగింది. ఎమ్మార్వో మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలను గుర్తించి తప్పక వారికి ఇండ్ల స్థలాలు వచ్చే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు. నంద్యాల పట్టణంలో హర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు వచ్చేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ముందుండి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు. సుబ్బరాయుడు. మా భాష. మాలిక్. హుస్సేన్. తో పాటు 150 మంది ఇంటి స్థలాల అర్జీ దారులు పాల్గొన్నారు .




# ఐస్ క్రీమ్ పుల్ల పై అరణ్య రోధన

### -ఐస్ క్రీమ్ పుల్ల మీద 90 సూక్ష్మ చిత్రాలు



**నంద్యాల వ్యవసాయం. మార్చి 20 . పల్లె వెలుగు ):**నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు హంస అవార్డు గ్రహీత చింతలపల్లె కోటేష్ ప్రపంచ అటవీ దినోత్సవం పురస్కరించుకొని ఐస్ క్రీమ్ పుల్ల మీద ఒకటిన్నర సెంట్ మీటర్ పొడవు (1 సెం.మీ. 5 ఎం.ఎం.) ఏడున్నర సెంట్ మీటర్ వెడల్పు గల (7 సెం. మీ. 5 ఎం. ఎం ) ఐస్ క్రీమ్ పుల్ల మీద మైక్ పెన్ను, మైక్రో బ్రష్ తో పోస్టర్ కలర్స్ ద్వారా 90 సూక్ష్మ చిత్రాలను 3 గంటల సమయంలో వేసి మంచి సందేశం ఇచ్చారు. ఈ చిత్రంలో అడవిలో వన్య ప్రాణులు చెట్లు లేక, ఆహారం లేక, నీటి కొరతతో అలమటించి పోయి తమ వేదనను వనదేవతకు మొర పెట్టుకున్నట్లు, వాటి వేదనను చూసి వనదేవత కన్నీరు పెట్టుకున్నట్లు, అడవిలో సరైన చెట్లు లేక, నీరు లేక, వన్య ప్రాణులు విల, విల లాడుతున్నట్లు, ఎండి పోయిన చెట్లు, జంతువుల కళేబరాలు, నరికి వేసిన చెట్లు,, నీటి బొట్టులో చెట్టు ఉన్నట్లు, పులి, సింహం, జిరాఫీ, జింకలు, నక్కలు, తోడేళ్లు, ఏనుగు, దుప్పులు, కుందేళ్లు, ఖడ్గమ ృగం, ఇలా అనేక రకాల చాలా జంతువులతో పాటు, నెమలి, బాతులు, కొంగలు, గద్దలు, పావురాలు, కాకులు ఇలా అనేక రకాల పక్షులు, వివిధ రకాల సర్పాలు నీటిలో నివసించే మొసలి, నీటి బాతులు, చేపలు, తాబేలు ఇలా అనేక రకాల వన్య ప్రాణులను సూక్ష్మ చిత్రాలలో చూపించారు. కోటేష్ వేసిన ఈ చిత్రంలో బొమ్మలో బొమ్మలువుంటాయని సూక్ష్మ బొమ్మలు కాబట్టి బాగా గమనించాలని తెలిపారు. ఈ సందర్భంగా చిత్రకారుడు కోటేష్ మాట్లాడుతూ పర్యావరణం సమతుల్యంగా ఉండాలంటే అడవి బాగుండాలి. అడవుల విస్తీర?ం క్రమ, క్రమంగా తగ్గుతోంది అని పరిశోధకులు అంటున్నారు. అడవులు తరిగి పోవడంతో వన్య ప్రాణుల జీవనానికి ముప్పు వాటిల్లుతుంది. మన పూర్వికులు చెట్లను వనదేవతగా పూజించేవారు. అడవుల వలన ఉపయోగాలు అపారమైనవి. అడవి నుండి విలువైన సంపద,విలువైన ఔషదాలు, విలువైన వనరులు ఇలా ఎన్నో అందిస్తుంది. ప్రతి వస్తువు చెట్ల నుండే తీసుకుంటున్నాము. అడవులు బాగుంటే భూమిలోని వేడిని తగ్గించి భూమిని చల్లబరస్తుంది. ఎన్నో ప్రయోజనాలు వున్నా అడవిని కాపాడు కోవాలి. నేను వేసిన ఈ ఐస్ క్రీమ్ పుల్ల కూడా ఒక చెట్టు నుండి వచ్చినదే. అందుకే ఈ పుల్ల పై ఈ చిత్రం వేసి ఒక సందేశం ఇచ్చానని కోటేష్ తెలిపారు. మార్చి 21 వ తేదీ ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా ఈ మైక్రో ఆర్ట్ వేసాను.



# పదోన్నతి పై ఏ,ఎన్,ఎం,లు బదిలీ

**దొర్నిపాడు మార్చి 20 పల్లె వెలుగు** దొర్నిపాడు మండలంలోని బురారెడ్డి పల్లె ,డబ్ల్యు గోవిందిన్నే గ్రామాలలో ఏ,ఎన్,ఎం,లుగా విధులు నిర్వహిస్తున్న మరియమ్మ స్వప్నలు ,మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది బదిలీ అయినట్లు ఎంపీడీవో సావిత్రి తెలిపారు, ఈ సందరరేగా ఆమెమాట్లాడు తు బురారెడ్డి పల్లె ఏ,ఎన్,ఎం గా పనిచేస్తున్న స్వప్న బదిలీపై సబ్ సెంటర్ బోడెమ్మనూరు గ్రామానికి అదే విధంగా మరియమ్మ పదోన్నతి పై నంద్యాల కుబదిలీనట్లు ఆమె తెలిపారు పదోన్నతి పొంది బదిలీ అయిన స్వప్న, మరియమ్మలను ఆమె అభినందించారు విధులు సక్రమంగా నిర్వహిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు



# ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు:** .....రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జిల్లా అభివ ృద్ధికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా అధికారులను ఆదేశించారు... ఈ నెల 25,26 తేదీల్లో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కలెక్టర్ల కానారేన్స్ నిర్వహించనున్న నేపథ్యంలో గురువారం కలెక్టరేట్ లోని కానారేన్స్ హాల్ లో ముఖ్యమైన అన్ని శాఖల జిల్లా అధికారులతో అభివ ృద్ధి కార్యక్రమాల అమలు,పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.. ఈ సందరరేగా కలెక్టర్ జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు.. వ్యవసాయ శాఖ సమీక్షలో భాగంగా ప్రక ృతి వ్యవసాయానికి సంబంధించి ఈ ఏడాది నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ని ఆదేశించారు..వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా 50 శాతం సబ్సిడీ తో యంత్ర పరికరాలు ఇవ్వడం జరుగుతోందని, మార్చి 31 వ తేది నాటికి గుర్తించిన రైతులకు పరికరాలను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.. విలేజ్ లెవెల్ ఫాం మెషినరీ కింద డ్రోన్స్ మంజూరు చేసేందుకు 40 గ్రూప్ లను ఐడెంటిఫై చేయాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు..ఎరువుల పంపిణీ కి సంబంధించి రైతుల నుండి ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగిందని, వ్యతిరేకత కు సంబంధించిన వివరాలు తీసుకుని సమస్యలే వైనా ఉంటే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.. సాయిల్ శాంపిల్ టెస్ట్ కు సంబంధించి టెస్ట్ ఫలితాలను వెంటనే ఆన్లైన్ లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి పెండింగ్ లో ఉన్న గోకులం ల నిర్మాణాలకు మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని, డ్వామా పిడిని ఆదేశించారు.. అటవీ శాఖ కు సంబంధించి పచ్చదనాన్ని పెంచడంలో జిల్లా వెనుకబడి ఉందని, జిల్లాలో పచ్చదనాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా అటవీ శాఖ అధికారిని ఆదేశించారు. పరిశ్రమల శాఖకు సంబంధించి విశ్వకర్మ యోజన కింద లబ్దిదారులకు త్వరితగతిన రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు. బిసి సంక్షేమ శాఖ సంబంధించిన వసతి గ ృహాల. మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ కు సంబంధించి 24 హాస్టళ్లకు సంబంధించి రూ. 7.89 కోట్లు మంజూరు అయ్యాయని, ఈ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..సాంఘిక సంక్షేమ శాఖ వసతి గ ృహాల్లో మంజూరు అయిన కొత్త టాయిలెట్ ల నిర్మాణాలను కూడా త్వరితగతిన మొదలుపెట్టి పూర్తి చేయాలని ఆర్డబ్ల్యుఎస్ ఎస్ ఈ ని ఆదేశించారు..ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ



కేసులకు సంబంధించి రూ. 2.49 కోట్లు మంజూరు అయ్యాయని కలెక్టర్ తెలిపారు..హత్య కేసులకు సంబంధించి, వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించడంలో వేగవంతంగా స్పందించాలని కలెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, డి ఆర్ ఓ ను ఆదేశించారు..పెండింగ్ లో ఉన్న కుటుంబాలకు వెంటనే ఉద్యోగాలు ఇచ్చే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు..ఐసిడిఎస్ కి సంబంధించి 146 అంగన్వాడి సెంటర్ లను సాక్షం అంగన్వాడి కేంద్రాలుగా అప్గ్రేడ్ చేస్తున్న సందరరేగా నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈని ఆదేశించారు... కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సీపీఓ హిమ ప్రభాకర్ రాజు, కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# పాస్టర్ల వేతనాలకు రూ. 12.82 కోట్లు విడుదల

### -మే-2024 నుండి చెల్లింపు

### -రాష్ట న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి




**అమరావతి . మార్చి 20 . పల్లె వెలుగు:** రాష్ట్రంలో క్రైస్తవ పాస్టర్లకు గౌరవ వేతనాల చెల్లింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.12.82 కోట్లు విడుదల చేసిందని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. గురువారం ఈ మేరకు అమరావతిలో ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని 8427 మంది పాస్టర్లకు నెలకు ఒక్కొక్కరికి రూ. 5000 ప్రకారం గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గత ఏడాది మే నెల నుంచి పాస్టర్లకు గౌరవ వేతనం చెల్లింపుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. ఇప్పటికే గత నెలలో రాష్ట్రంలోని ఇమాములు, మౌజాన్లకు 6నెలల గౌరవ వేతనం చెల్లింపు ప్రక్రియ ను పూర్తి చేసి రూ. 45 కోట్లు చెల్లించిన విషయం తెలిసిందేనని పేర్కొన్నారు.మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించడం జరిగిందని మంత్రి విమర్శించారు. మైనారిటీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధమైన చర్యలను అమలు చేస్తున్నదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని మర్యాదపూర్వకంగా కలిసిన డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతా బాయి

**భీమవరం చీఫ్ బ్యూరో నవంబర్ 20 పల్లె వెలుగు:** గురువారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని జిల్లాలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతా బాయి మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంగా క ృషి చేయాలని, ఇందుకు అనుగుణంగా తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించి మెడికల్ అధికారులు, సిబ్బందిని సమాయాత్తం చేయాలన్నారు.



# అక్రమ అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

## విద్యార్థి సంఘాల డిమాండ్

**కడప పల్లె వెలుగు: మార్చి 20** కడప జిల్లాలో ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థలు విడిగా ప్రభుత్వ నిబంధన ఉల్లంఘించి 2025 26 విద్యాసంవత్సరానికి సంబంధించి అక్రమ అడ్మిషన్లు చేస్తున్నారని, జిల్లా విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న, అఖిల భారత విద్యార్థి బ్లాక్ ప్రధాన కార్యదర్శి జయవర్ధన్, ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, అఖిల భారత విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు లు డిమాండ్ చేశారు. గురువారం కడప నగరంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శ్యాముల్ కి వినతి పత్రం అందించారు సందరరేగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ...... విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునుపే కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా గ్లోబల్ ప్రచారం చేసుకుంటూ, ఇంటింటి దగ్గరకెళ్ళి వెళ్తూ అక్రమ అడ్మిషన్లు చేస్తూ, అడ్మిషన్ ఫీజు మరియు బుక్స్ కూడా పంపిణీ చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ టెక్నో,ఒలంపియాడు, ఈ స్మార్ట్, సీబీఎస్ఈ సిలబస్తులు అనుమతులు లేకపోయినప్పటికీ తల్లిదండ్రుల దగ్గర ఉన్నట్లు ప్రచారాలు చేసుకుని లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని వారు వాపోయారు. 2025 26 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్లను ఇప్పటినుండే చేయడం కార్పొరేట్ విద్యా సంస్థల అహంకారానికి నిదర్శనమని వారు దుయ్యబట్టారు. కరపత్రాలు, ఫ్లెక్సీలు, పెద్ద పెద్ద హోర్డింగ్ లతో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రచారాలు చేస్తున్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారి యంత్రాంగం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ నిబంధన ఉల్లంఘిస్తూ అక్రమ అడ్మిషన్ చేస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై కఠినమైన చర్యలు తీసుకోకపోతే



విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

# పరిశ్రమల స్థాపన ద్వారాఆర్థిక ప్రగతి సాధ్యం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరం: చీఫ్ బ్యూరో మార్చి 20, పల్లె వెలుగు:** స్వఛ్ఛ ఆంధ్ర – స్వరా?ంధ్ర కలల సాకారంలో భాగంగా ప్లాస్టిక్, ఇతర వ్యర్థాల రీసైక్లింగ్ పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికవేత్తలు క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడనాగరాణి తెలిపారు. గురువారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. తొలుత జిల్లా పరిశ్రమల శాఖ పనితీరుపై సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి సాధ్యమని స్పష్టం చేశారు. అలాగే స్వఛ్ఛ ఆంధ్ర – స్వరా?ంధ్ర కలల సాకారంలో భాగంగా ప్లాస్టిక్, ఇతర వ్యర్థాల రీసైక్లింగ్ పరిశ్రమల స్థాపనకు క ృషి చేయాలన్నారు. వివిధ పరిశ్రమల స్థాపనకు అందిన ధరఖాస్తులను అన్ని శాఖలు నిరీ?త గడువులోపుగా అనుమతులను మంజూరు చేయాలని సూచించారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి మరింత విస్త ృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో పారిశ్రామిక రంగాన్ని మరింత అభివ ృద్ధి పథంలోకి తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రీయల్ పాలసీలకు అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివ ృద్ధికి దోహద పడేలా జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వివిధ పారిశ్రామిక విధానాల గురించి అధికారులకు అవగాహన కల్పించడంతోపాటు, విస్తృత ప్రచారం ద్వారా ప్రజలకు తెలియచేయాలని సూచించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనతో ఎక్కువమందికి ఉపాధి అవకాశాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రాత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపపై అవగాహన పెంపొందించాలన్నారు. పిఎంఈజీపి పథకం కోసం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక మండలాల వారిగా నివేదికల సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న అన్ని దరఖాస్తులను నిరీ?త సమయంలోపు పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో పవర్ కాస్ట్ రియంబర్స్మెంట్ కింద మూడు రాయితీలను, ఇంట్రెస్ట్ సబ్సిడీ కింద మూడు రాయితీలను కలిపి మొత్తం ఆరు రాయితీల మంజూరుకు ఆమోదించడం జరిగింది. జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు మాట్లాడుతూ పీఎంఈజిపి పథకంలో 307 మంది లబ్ధిదారులకు బ్యాంకులు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా పంచాయత్ అధికారి బి.అరుణ శ్రీ జిల్లా మత్స్య శాఖ అధికారి ఆర్.వి.ఎస్.వి ప్రసాద్, ఏపీఎఫ్ సిసిఐ మేనేజింగ్ కమిటీ సభ్యులు కె.సత్యనారాయణ రాజు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏఎస్ఎన్ ప్రసాద్, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ రామక ృష?, ఏపీపీసీబీ అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రమేష్, ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్లానింగ్ ఆఫీసర్ వి.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కడప జిల్లా అభివ ృద్ధి కొరకు సహకరించండి సీఎం చంద్రబాబు నాయుడు గారికి విజ్ఞప్తి



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు: మార్చి 20** అసెంబ్లీ లోనీ సిఎం గారి ఛాంబర్ లో కడప జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాస రెడ్డి గారితో పాటు ఉమ్మడి కడప జిల్లా ఎంఎల్ఏలు,%మీఙ%, మంత్రి, గారు సిఎం చంద్రబాబు నాయుడు గారిని కలిసి కడప జిల్లా అభివ ృద్ధి పై చర్చించారు... కలిసిన వారిలో ఉమ్మడి కడప జిల్లా ఎంఎల్ఏలు ఆర్.మాధవి రెడ్డి గారు,చైతన్య రెడ్డి గారు,వరదరాజులు రెడ్డి గారు ,ఆరవ శ్రీధర్ గారు , మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారు,%ఎశ్రీ,ఎ% రామగోపాల్ రెడ్డి గారు, కడప జమ్మలమడుగు ఇంచార్జి భూపేశ్ రెడ్డి గారు ..... వైఎస్ఆర్ జిల్లాగా ఉన్న పేరును వైఎస్ఆర్ కడప జిల్లా గా మార్చినందుకు క ృతజ్ఞతలు తెలిపారు.... ఉమ్మడి కడప జిల్లా సమస్యల పై మరియు అభివ ృద్ధి కి సహకరించాలని సీఎం చంద్రబాబు నాయుడు గారినీ విజ్ఞప్తి చేశారు... మే నెలలో అంగరంగ జరగబోతున్న మహానాడు కార్యక్రమం ఏర్పాట్ల పై చర్చించారు...

## ద్విచక్ర వాహన దారునికి సల్ప గాయాలు



**డోన్, పల్లె వెలుగు: మార్చి 20** పట్టణంలో రోజు రోజుకు ట్రాఫిక్ పెరగడం తో చాలా ఇబ్బంది గా వుంది బేతంచెర్ల కు వెళ్లె రోడ్డు మార్గం ఇరుకుగా ఉండటం వల్ల వాహనాల రాకపోకలు ఇబ్బందికరంగా మారాయి, ముందుర వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ఓ ప్రైవేటు స్కూల్ బస్సు సడన్ బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వస్తున్న ద్విచక్ర వాహనం బస్సును ఢీ కొని రోడ్డు ప్రమాదానికి గురి కావడం జరిగింది. ద్విచక్ర వాహనదారునికి స్వల్ప గాయాలు వెంటనే రోడ్ వెడల్పు చేస్తే రాకపోకలకు బాగుంటుంది అధికారులు స్పందించి తగు చెర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంఅంటున్నారు.

## విద్యార్థినులపై లైంగిక దాడులు... ఆపై బ్లాక్ మెయిలింగ్... కీచక ప్రొఫెసర్ అరెస్ట్



లైంగిక వేధింపులు, బ్లాక్ మెయిల్కు పాల్పడిన వైనం

2009 నుండి నేరాలకు పాల్పడుతున్నట్లు అంగీకారం

65 వీడియోలు స్వాధీనం

# రభీ సీజన్లో రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలి

## జాయింట్ కలెక్టర్ .టీ. రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం చీఫ్ బ్యూరో మార్చి 20.పల్లె వెలుగు:** రబీ సీజన్లో రైతుల వద్ద ధాన్యం కొనుగోళ్లకు సిద్ధం కావాలని జిల్లా జాయింట్ టి.కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు గురువారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రబీ (దాళ్వా) ధాన్యం కొనుగోళ్లపై ధాన్యం సేకరణ కమిటీ సభ్యులతో సమీక్షించారు. ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాల ద్వారా ధాన్యం కొనుగోళ్లపై గ్రామస్థాయిలో రైతులందరికీ పూర్తి అవగాహన కల్పించడం జరిగిందని, అలాగే కనీసం మద్దతు ధర వివరాలను కూడా తెలియజేయడం జరిగిందన్నారు. కనీస మద్దతు సాధారణ రకం క్వింటాల్ కు రూ.2,300/- లు, గ్రేడ్-ఏ రకం రూ.2,320/- లు మద్దతు ధర కల్పించడం జరిగిందని తెలిపారు. నాణ్యత ప్రమాణాలు లోబడి ముఖ్యంగా తేమ శాతం 17 కన్న తక్కువ ఉండేటట్లు బాగా ఆరబెట్టి శుద్ధి చేసుకోని రైతు సేవ కేంద్రమునకు తీసుకువచ్చే విధంగా సంబంధిత శాఖల అధికారులు రైతులందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ రైతు ప్రభుత్వం కల్పించిన కనీస మద్దతు ధర కన్నా తక్కువ రేట్ కి అమ్ముకోకూడదని స్పష్టం చేశారు. ఒకవేళ బహిరంగ మార్కెట్లో ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర కన్నా ఎక్కువ రేటు వస్తే రైతులు అమ్ముకోవడానికి అభ్యంతరం లేదన్నారు. ప్రతి రైతు సేవా కేంద్రంలో తగినంత సిబ్బందిని నియమించి వారికి పూర్తిస్థాయిలో శిక్షణను అందించాలని, ధాన్యం కొనుగోలులో ఎటువంటి సమస్యలు లేకు%శీ%డా రైతులకు సేవలు అందించాలని ఆదేశించారు. రైతు సేవా కేంద్రాల్లో ఉండవలసిన పరికరాల సిద్ధంగా ఉండేలా చూసుకోవడంతో పాటు రైతు సేవా కేంద్రానికి సంబంధించిన గోనె సంచులు, అమాలీలు, రవాణాకు సంబంధించిన వాహనాలు, అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు కావలసిన తగినన్ని ఏర్పాట్లు ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఆయా గ్రామాల పరిధిలో ధాన్యం దిగుబడిని అంచనాకు అనుగుణంగా మండల, గ్రామస్థాయిలో ఉన్న సిబ్బందితో ప్రణాళికలను సిద్ధంచేసి ధాన్యం కొనుగోలుకు ఇబ్బంది లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరాం ప్రసాద్, డీఎస్ఓ ఎన్.సరోజ, జిల్లా సహకార శాఖ అధికారి ఎం.నాగరాజు, జిల్లా రవాణా శాఖ అధికారి బి.ఉమామహేశ్వరరావు, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ వివి నాగరాజారావు, మార్కెటింగ్ ఏడి కె.సునీల్ కుమార్, ఏఎస్ఓ ఎం.రవిశంకర్, వ్యవసాయ శాఖ అధికారి ప్రియదర్శిని, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, సెక్రెటరీ కె. శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# స్మశాన వాటికను అభివ ృద్ధి చేయండి.

## కమిషనర్ ను కోరిన డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు

**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 20 పల్లె వెలుగు:** నగర పరిధిలోని న్యూ బాలాజి కాలనిలో అస్తవ్యస్తంగా ఉన్న స్మశాన వాటికను అభివ ృద్ధి చేసి, డబుల్ డెక్కర్ బస్ ను రోడ్డెక్కించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ను డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు కోరారు. గురువారం డిప్యూటీ మేయర్ ఆర్.సి.ముని క ృష?, కార్పొరేటర్లు ఎస్.కె.బాబు, నరసింహ ఆచారి, నరేంద్రలు కమిషనర్ ను కలసి పలు అభివ ృద్ధి పనుల కొరకు వినతి పత్రం సమర్పించారు. న్యూ బాలాజి కాలనీలోని సీకాం కళాశాల వద్ద ఉన్న స్మశానంలో భవన నిర్మాణ వ్యర్థాలు వేయడం, గోడ పడగొట్టి పార్కింగ్ గా వాడుకుంటున్నారని తెలిపారు. కాంపౌండ్ వాల్ నిర్మించి, శుభ్రంగా ఉంచాలని కోరారు. కార్పొరేషన్ నిధులు వెచ్చించి కొనుగోలు చేసిన డబుల్ డెక్కర్ బస్ ను మూలన పడేశారని, దీంతో ప్రజల సొమ్ము వ ృధా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బస్ ను ప్రజల సౌకర్యార్థం నడపాలని, లేకుంటే టిటిడి కి విరాళంగా ఇచ్చేయాలని కోరారు. రంజాన్ వేడుకలకు ఈద్గా మైదానంలో ఏర్పాట్లు చేయాలని ముస్లిం సోదరులతో కలసి కోరారు. ఇందుకు స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ స్మశాన వాటిక అభివ ృద్ధికి చర్యలు చేపడతామని, రంజాన్ పర్వదినం సందరరేగా ప్రార్థనలు




చేసుకొనేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేస్తామని అన్నారు. డబుల్ డెక్కర్ బస్ విషయం ఒక సారి చర్చించి ప్రజల సొమ్ము వ ృధా కాకుండా తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కమిషనర్ ను కలసిన వారిలో తిరుత్తణి వేణుగోపాల్, ఈద్గా కమిటి సభ్యులు పాల్గొన్నారు.



# పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల పాటు భక్తి శ్రద్ధలతో ఉపవాసం

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు: మార్చి 20** పవిత్ర రంజాన్ మాసం సందరరేగా నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో ఉపవాసం ఉంటూ రోజుకు 5 పుటల నమాజ్ చేసి ఈద్ నాడు ఈద్ నమాజ్ కోసం ఈద్గా వచ్చే ముస్లిం ప్రజలకోసం. పారిశుధ్యం, మంచినీరు, షామియానాలు ఏర్పాటు చేయాలని ప్రొద్దుటూరు మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున గారిని కోరిన అంజుమన్ కమిటీ మాజీ ప్రెసిడెంట్ జనాబ్ %ఎ.నా%.ముక్తియార్ గారు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి....



## రాష్ట్ర ముఖ్యమంత్రి తణుకు పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీకై పరుగులు పెట్టిన అధికారులు...



### ఫోటో ఆధారంగా రెవెన్యూ, పోలీస్ సిబ్బంది తణుకు చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రతి ఇల్లు జల్లెడ పట్టి బాధితురాలని వెతికి పట్టుకున్న వైనం..
### ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఒక లక్ష రూపాయలు బాధిత మహిళకు అందజేత...
### ముఖ్యమంత్రి దయార్ద్ర హృదయానికి కృతజ్ఞతలు తెలిపిన బాధిత మహిళ..

**భీమవరం: చీఫ్ బ్యూరో మార్చి 20, పల్లె వెలుగు:** ఏసమ్మ బాధకు ఉపశమనం .. ఒక లక్ష రూపాయలు చెక్కును సీఎంఆర్ఎఫ్ నిధుల నుండి అందుచేత.. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణంలో మార్చి 15న స్వరా?ంధ్ర - స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును సభ అనంతరం ప్రధానంగా తణుకు మండలం దువ్వ గ్రామానికి చెందిన నందివాడ ఏసమ్మ ఆమె కుమారుడుతో కలిసి కొడుకు వాస్తవ పరిస్థితిని చూపిస్తూ, నా కుమారుడు మానసిక వికలాంగత్వంతో సరిగ్గా నడవలేని, మాట్లాడలేని, ఏ విషయం తెలియ చెప్పలేని పరిస్థితిలో ఉన్నాడని, 17 సంవత్సరాలుగా బిడ్డను సాకడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, 14 సంవత్సరాల క్రితమే భర్తను కూడా కోల్పోయానని ముఖ్యమంత్రి వద్ద బోరున విలపిస్తూ కన్నీటి పర్యాంతమైంది. కనీసం వికలాంగుల పెన్షన్ అయినా మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని నోటి మాటగ మాత్రమే కోరడం జరిగింది. సీఎం చర్యలు తీసుకుంటాను అని ఆమెకు బదులు ఇవ్వడం, సభ ముగిసిపోవడంతో అందరూ వెళ్లిపోవడం జరిగింది. ఆమె ఎదుర్కొంటున్న ప్రత్యేక పరిస్థితులను గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ ను ఆదేశిస్తూ ఒక లక్ష రూపాయలు వారి బిడ్డ పేరున డిపాజిట్ చేసేందుకు సీఎంఆర్ఎఫ్ నిధులు నుండి మంజూరు చేయాలని ఆదేశించడం జరిగింది. సదరు మహిళ ఏ విధమైన దరఖాస్తు అంద చేయకపోవడంతో ఆమె వివరాలు ఏమీ లేక, ఆమె ఫోటో ఆధారంగా ఆచూకీ తెలుసుకోవడానికి పోలీస్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది రెండు రోజులు చుట్టుపక్కల గ్రామాలన్నీ జల్లెడ పట్టి ఎట్టకేలకు సదన మహిళ ఆచూకీ కనుగొనడం జరిగింది. ఆమెకు, ఆమె బిడ్డకు సహాయకంగా వీఆర్ఏను జత చేసి భీమవరం కలెక్టరేట్ కు తీసుకొచ్చి ఒక లక్ష రూపాయల చెక్కును గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా అందజేసి, చెక్కును డిపాజిట్ చేసి పాస్ బుక్ ను అందజేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా తహసిల్దార్ ను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా బాధిత మహిళ నందివాడ ఏసమ్మ మాట్లాడుతూ నాకు ఇద్దరు పిల్లలు అని నా భర్త 2011లో కామెర్లు కారణంగా చనిపోయారని అప్పటినుండి ఇళ్లల్లో పని చేసుకుంటూ దివ్యంగుడైన నా



కుమారుడితో జీవిస్తున్నానని, నాకు వితంతు పెన్షన్ గాని, నా కుమారునికి వికలాంగ పెన్షన్ గాని మంజూరు కాలేదని, నివాసానికి ఇల్లు కూడా లేదని జిల్లా కలెక్టర్ వద్ద ఆవేదన వ్యక్తం చేయగా పెన్షన్ మంజూరుకు ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకుంటామని, ఇళ్ల స్థలం కేటాయించి గృహ నిర్మాణం చేయడానికి కూడా చర్యలు తీసుకుంటామని తెలుపుతూ తహసిల్దార్ ను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా నందివాడ ఏసమ్మ మాట్లాడుతూ సీఎంగారు దయార్ద్ర హృదయంతో చేసిన సహాయం ఎన్నటికీ మరువలేనిదని, ఇంత మొత్తం నేను చూసింది కూడా లేదని, నేను కేవలం నా కుమారుడి పెన్షన్ మంజూరు కోసం మాత్రమే ముఖ్యమంత్రికి విన్నవించడం జరిగిందని, ఒక లక్ష రూపాయలు కూడా అందజేయడం నా జీవితంలో ఊహించలేనిదని, నా కుమారుడిని ఎలా సాకాలో, నేను లేని రోజున నా కుమారుని పరిస్థితి ఏమిటో అని ఎల్లప్పుడూ మదన పడుతూ ఉండేదాన్ని అని, నేటితో నా భారం అంతా ముఖ్యమంత్రి చేసిన సహాయంతో తొలగిపోయిందని చాలా సంతోషాన్ని, కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. చెక్కును అందజేస్తున్న సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, తాడేపల్లిగూడెం ఆర్డీవో కతిబ్ కౌసర్ భానో, తణుకు తహసిల్దార్ డివివిఎస్ అశోక్ వర్మ, వీఆర్ఏ వున్నారు.

## ప్రొద్దుటూరు లోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ పీజీ ప్రైవేట్ కాలేజీ ని నకిలీ పత్రాలతో అటనామస్ గుర్తింపు కోసం అక్రమలా కు పాల్పడుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని యోగివేమన యూనివర్సిటీ రిజిస్టర్ పద్మ గారికి వినతి పత్రం అందజేత



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు: మార్చి 20** కడప పులివెందుల రోడ్ లోని %ఎజబ% యూనివర్సిటీ నందు యూనివర్సిటీ రిజిస్టర్ పద్మ గారికి విద్యార్థి యువజన ప్రయాసంగాల ఆధ్వర్యంలో యూనివర్సిటీని దొంగ పత్రాలతో అక్రమ మార్గంలో గుర్తింపు పొందిన శ్రీ వెంకటేశ్వర డిగ్రీ పీజీ కళాశాల కరస్పాండెంట్ హరి నారాయణ పై కాలేజీ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆ కాలేజీ గుర్తింపు రద్దు చేయాలని రిజిస్టర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి యువజన నాయకులు జగన్,నరసింహ, ఓబులేసు,జయరాజు, జగదీష్,ప్రతాపరెడ్డిలు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ప్రభుత్వాలను పాలకులను యూనివర్సిటీ అధికారులను మోసం చేస్తూ తప్పుడు దృవ పత్రాల సృష్టించి అక్రమ మార్గంలో గుర్తింపు పొందడం జరిగింది ఈ విషయంపై అలాగే విద్యార్థులను ఒక ఫీజు చెప్పి మరొక ఫీజు రాబడుతూ ఫీజులు కట్టలేని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ సర్టిఫికెట్ల ఇవ్వకుండా మభ్యపెడుతూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం జరుగుతోంది ఎటువంటి అటానమస్ పర్మిషన్ లేకున్నా పర్మిషన్ ఉందని పబ్లిసిటీ చేసుకుంటూ అడ్మిషన్లు దండుకోవాలని విశ్వ ప్రయత్నాలు చేయడం జరుగుతోంది యూనివర్సిటీ అధికారులను కూడా తప్పుడు మార్గంలో ఎంక్వయిరీ జరుపుకొని బాడుగ బిల్డింగ్ అని అక్కడ చెప్తా ఉంటే నాకు 99 సంవత్సరాలకు లీజు ఉందని దొంగ పత్రాలను సృష్టించుకునే ప్రొద్దుటూరు పట్టణంలోని రెండవ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేపిస్తున్న సంఘటనలో ప్రభుత్వాలను మోసం చేసిన సంఘటనలో హరి నారాయణ పై ఉన్నాయని తక్షణమే ఆ కాలేజీ గుర్తింపు రద్దు చేసి విద్యార్థుల సౌకర్యార్థము యూనివర్సిటీ ఆధీనంలో ఆ కళాశాలలో నడపాలని ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ ప్రభుత్వంలోకి మారి ఫిర్యాదు చేసిన విద్యార్థి నాయకుల పట్ల



ప్రజాసంఘాల నాయకుల పట్ల దురుసుగా వ్యవహరించడం ఆయన వృత్తిగా మారింది దీనినే విద్యార్థి యువజన ప్రయాసంఘా ల ఆధ్వర్యంలో ఖండిస్తున్నాం ప్రభుత్వం ఆధీనం చేసుకొని కాలేజీ నడపాలని సంఘాలను కించపరిచే విధంగా సోషల్ మీడియాలో ఆరోపణలు చేసినందుకు అతనిపై కేసు నమోదు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని రిజిస్టర్ గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన ప్రయాసంఘా ల నాయకులు బయన్న,దాసు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్పోరేషన్ను అవినీతిమయం చేసిన మేయర్ బి.వై. రామయ్య ఆ పదవికి అనర్హుడు. తక్షణమే రాజీనామా చేయాలి.



### సోమిశెట్టి డిమాండ్.

**కర్నూలు పల్లె వెలుగు:.** 2019 ఎన్నికల్లో గెలిచిన వై.సి.పి. ఆ తర్వాత స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించింది. అయితే ఈ ఎన్నికలు పూర్తిగా దౌర్జన్యంగా, అప్రజాస్వామికంగా నిర్వహించారు అప్పటి ఆరాచక ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహన్రెడ్డి అని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు గుర్తుచేశారు. ఈ రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీకి చెందిన కార్పోరేటర్లతో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా, మీడియా ప్రతినిధుల సమావేశంలో వారు మాట్లాడుతూ కర్నూలు మేయర్ బి.వై. రామయ్య చేసిన దోపిడీ గురించి వెల్లడించారు.

1) 2021 మార్చిలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్పోరేటర్ పోటీచేసిన బి.వై. రామయ్య మేయర్ గా ఎన్నికయ్యారు. ఎన్నికల సందర్భంలో నీవు సమర్పించిన స్థిర - చర ఆస్తులకు సంభందించిన అఫిడవిట్ను సమర్పించారు. తర్వాత 2024 సార్వత్రిక ఎన్నికలలో యం.పి.గా పోటీచేశావు, ఈ సందర్భంలో అఫిడవిట్ సమర్పించావు. 2019లో సమర్పించిన అఫిడవిటు, 2024లో సమర్పించిన అఫిడవిట్లో నీ అస్తులు విపరీతంగా పెరిగాయి. ఈ నాలుగు సంవత్సరాలలో నీవు ఏమి వ్యాపారాలు చేసి ఇంత పెద్దమొత్తంలో అస్తులను సంపాదించావు? 2) నగరంలో అన్నీ రూల్స్ ప్రకారం ఉన్నపటికిని విపరీతంగా కాలయాపన చేసి మరియు మున్సిపల్ కార్పోరేషన్ నిధులతో రోడ్లు వేయిస్తానని ప్రలోభపెట్టి టి.డి. ఆర్. బాండ్లు భగవాన్ బాలసాయి ట్రస్టుకు ఐ.ఆర్.డి.టి. మాస్టర్ ప్లాన్ అన్ని సక్రమంగా ఉన్నప్పటికి దాదాపు రూ.80 లక్షలు నీ సొంత బ్యాంక్ అకౌంట్లోకి ట్రాన్స్ఫర్ చేయించుకొని బాండ్లు వచ్చేలా చేశావా? లేదా? దీనికి నీవు సమాదానం ఇవ్వాలి. యస్.బి.ఐ. బ్యాంక్ అకౌంటు నెం 62051126603 అకౌంటునకు 55 ం 22 లక్షలు కలిపి రెండుసార్లు భగవాన్ బాలసాయి ట్రస్టు అకౌంటు నుండి నీ అకౌంట్లోకి వచ్చింది నిజంకాదా? 3) జొహరాపురం రోడ్డులో నీ పరపతిని ఉదయోగించి సర్వే నెంబర్ 154, బుడేఖాన్ మషీదకు సంభందించిన పన్నెండున్నర ఎకరాలు భూమిని అధికార భలంతో నీ పార్టీ వారికి నీ భందువులకు రిజిష్టర్ చేయించావా? లేదా? ఈ ప్లాట్లు రద్దు చేయాలనీ కోరుతూ స్వచ్ఛంద సంస్థలు ధర్నాలు జరిగింది నిజం కాదా ? 4) మీ బ్యాంక్ అకౌంట్లను పరిశీలించినట్లైతే రకరకాలుగా మున్సిపల్ కాంట్రాక్టర్ల దగ్గర ముదుపులు పొందినట్లు బయట పెడతాము. గత ప్రభుత్వంలో బిల్లుల రాకా కాంట్రాక్టర్లు రోడ్డుపాలు



అయ్యారు. వారిని కూడా నీవు టెండర్లు ఇప్పిస్తానని పనులలో నాణ్యత లోపించిందనీ, లక్షల రూపాయలు వారి నుండి పొందావు. ఇవికాక నీమీద మరేన్నో ఆరోపణలున్నాయి. కర్నూలు మున్సిపల్ కార్పోరేషనను అవినీతి మయం చేసిన నీవు నీపై వచ్చిన ఆరోపణలపై స్పందించాలనీ లేని పక్షంలో అవినీతికి పాల్పడిన నీవు మేయర్ పదవికి అనర్హుడవు. వెంటనే నీ పదవికి రాజీనామా చేయాలనీ డిమాండ్ చేస్తున్నాం. కార్యక్రమంలో కె. నాగేంద్రకుమార్, నగర పార్టీ అధ్యక్షులు నాగరాజుయాదవ్, కార్పోరేటర్లు 5వ వార్డు జి.యల్.వి. సుజాత, 6వ వార్డు హకీమ్, 8 వ వార్డు కె. పరమేష్, 12వ వార్డు క్రాంతికుమార్, 14వ వార్డు జకీయా అన్సారి 16వ వార్డు విజయకుమారి, 17వ వార్డు కైపా పద్మలతారెడ్డి 24వ వార్డు రమణమ్మ, 45వ వార్డు మాణిక్యమ్మ భర్త సుంకన్న, యస్. అబ్బాస్, బి. రామాంజనేయులు, బొల్లెద్దుల పవన్, జి.యల్. శేషుయాదవ్, స్వామిరెడ్డి మరియు పార్టీ ఇతర నాయకులు హాజరయ్యారు.

## మాజి ధర్మకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి బుగ్గన తనయుడు అర్జున్ రెడ్డి.

**బేతంచెర్ల మార్చి 20( పల్లె వెలుగు:).** బేతంచర్ల మండల పరిధిలోని యంబాయి గ్రామానికి చెందిన మద్దిలేటి స్వామి మాజీ ధర్మకర్త, సొసైటీ మాజీ డైరెక్టర్ బెలుం కృషా?రెడ్డి గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి కృషా?రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని ఎలాంటి సమస్య వచ్చినా అండగా మేమున్నామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి,నగర పంచాయితీ చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు రుద్రవరం నారాయణ, వైఎస్ఆర్సిపి నాయకులు బుగ్గన మను రెడ్డి,గజేంద్ర రెడ్డి,ఎంబాయి సర్పంచ్ యుగంధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి,బేతంచెర్ల టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్,గొర్మానుకొండగ్రామ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు రమణారెడ్డి, పరమేశ్వర్ రెడ్డి,చిన్న ఎద్దు లన్న, తిరుమలేష్.మౌలాలి. మరియు ఎంబాయి గ్రామ నాయకులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు



## తొలి పూజలందుకున్న సంగమేశ్వరుడు
### -బురద నీటిలోనే వేపధారు శివలింగానికి ప్రత్యేక పూజలు
### -పూర్తిగ బయటపడిన సంగమేశ్వరాలయం





**కొత్తపల్లి- పల్లె వెలుగు: :** శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం 885 అడుగుల నుంచి 838 అడుగులకు చేరుకుంది. దీంతో గురువారం మండలంలోని ప్రాచీన సంగమేశ్వరాలయం పూర్తిగా జలాధీవాసం వీడింది. ఇంకా గరగుడిలో బురద నీరు అలాగే ఉంది. ఆ నీటిలో కొద్దిగా బయటపడుతున్న వేపధారు శివలింగానికి ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. కుంకుమార్చన, పుష్పార్చన, నదీజలాలతో అభిషేకం, పూల మాలలతో అలంకరణ, మంగళహారతీ వంటి విశేష పూజకార్యక్రమాలు నిర్వహించారు. దీంతో సంగమేశ్వరుడు తొలిపూజలందుకున్నాడు. బురద నీటిలోనే భక్తులు వేపదారు శివలింగాన్ని దర్శించుకొనేందుకు. వచ్చారు.ఆలయంలో పేరుకుపోయిన బురదను తొలగిస్తే సంగమేశ్వరుడు పూర్తిగా భక్తులకు అందుబాటులోకి వచ్చి భక్తులచే నిత్యపూజలు అందుకుంటాడు.

## ఆరు వారాల నుంచి బిల్లు ఇవ్వకపోతే ఎలా బతకాలి ...?



**జూపాడుబంగ్లా మార్చి 20( పల్లె వెలుగు: )** ఉపాధి హామీ కూలీలకు ఆరు వారాలుగా బిల్లులు అందకపోతే వారు కుటుంబాలను ఎలా పోషించుకోవాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు ప్రశ్నించారు . ఉపాధి కూలీల సమస్యలపై అఖిల భారత కిసాన్ మహాసభ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని మండ్లేము గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిరి వెంకటేశ్వర్లు పరిశీలించారు. కూలీలు మాట్లాడుతూ ఆరు వారాల నుంచి బిల్లులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పి .వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పనిచేసిన 15 రోజుల్లోగా బిల్లులు చెల్లించాలని లేనిచో పరిహారం ఇవ్వాలని చట్టంలో పేర్కొన్నా పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. పనిముట్లు గడ్డపారలు, గంపలు, తాగునీరు, రవాణా చార్జీలు, గడ్డపార పదును పెట్టించేందుకు రూ 100 ,గంప కు 10 ఇవ్వాలని, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఎండాకాలము కావడంతో నేలలో గట్టిగా ఉండడంతో కూలి గిట్టుబాటు రావడంలేదని కావున కూలీలకు అనుకూలమైన పనులు కల్పించి రోజుకు రూ 600 కూలి వచ్చేలా తీసుకోవాలని చేశారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని పనిముట్లు ఇవ్వాలని పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని మజ్జిగ మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు. వితంతువులు వికలాంగులకు ఒంటరి మహిళలకు ప్రత్యేకమైన పనులు కల్పించాలన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని అలాగే ఉపాధి కూలీలకు 600 రూపాయలు ఇవ్వాలన్నారు. సమ్మర్ అలవెన్స్ 30% ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలతో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎం నాయకులు చెరుకు చెర్ల సుధాకర్ ఉపాధి కూలీలు శ్రీనివాసులు రాజు సుధాకర్ ఈశ్వరయ్య మహిళలు పాల్గొన్నారు.



## సమీరా ఫిలిమ్స్ బ్యానర్ పై నిర్మించిన చిత్రం డార్క్ డీల్స్



**పల్లె వెలుగు: 20.**సమీరా ఫిలిమ్స్ బ్యానర్ పై నిర్మించిన చిత్రం డార్క్ డీల్స్ మా యొక్క చిత్రాన్ని గౌరవ కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ గారు ట్రైలర్ ని విడుదల చేశారు ఈ సందర్భంగా టీమ్ అందర్నీ అభినందించారు నిర్మాత కసునూరి మౌలాలి గారు మాట్లాడుతూ మా యొక్క చిత్రానికి సమయం కేటాయించి ట్రైలర్ విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు యువత ఎంతోమంది మత్తుకు బానిస అయిపోతున్నారని వాళ్ళ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మా యొక్క చిత్రం ద్వారా ఎంతో కొంత మార్పు చెందుతారని ఆశిస్తున్నట్లు తెలియజేశారు డైరెక్టర్ కిరణ్ మాట్లాడుతూ గౌరవ మంత్రివర్యులు సుభాష్ గారు ట్రైలర్ ని చూసి అభినందించడం చాలా ఆనందంగా ఉందని వారికి ధన్యవాదాలు తెలియజేశారు యువతకి ఒక మంచి మెసేజ్ నిచ్చే కంటెంట్ తో ఈ చిత్రాన్ని రూపొందించానని కథంతా చాలా అదుతేంగా వచ్చిందని మా చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హీరోయిన్ తేజస్విని ఆశ ఉమా ఏడుకొండలు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## మైనారిటీల అభివృద్ధి కి సహకరించండి..
## .ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు పల్లె వెలుగు:....**మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ మరియు డిప్యూటి సెక్రటరీలను కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు.. పార్లమెంటు సమావేశాలలో పాల్గొంటున్న ఆయన ఢిల్లీలోని మైనార్టీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యాలయంలో వారిని కలిశారు.. ఈ సందర్భంగా జిల్లాలో మైనార్టీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎం.పి వారి దృష్టికి తీసుకొచ్చారు.. మైనార్టీల అభివృద్ధికి సహకరించాలని కోరారు...

## నేడే మండల సర్వసభ్య సమావేశం



**జూపాడు బంగ్లా మార్చి 20 పల్లె వెలుగు:** జూపాడుబంగ్లా మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ పి సువర?మ్మ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో డి.గోపిక ృష? ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ సమావేశపు హాల్ నందు జరిగే సాధారణ సర్వసభ్య సమావేశానికి మండల పరిధిలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మండల మరియు గ్రామస్థాయి అధికారులు అందరూ హాజరు కావలసిందిగా ఎంపీడీవో కోరారు. వివిధ శాఖలపై జరిగే సమీక్షకు మండల స్థాయి అధికారులు అవసరమైన వివరాలతో తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా కోరుతున్నట్లు ఎంపీడీవో డి. గోపిక ృష? తెలిపారు.

# నేటి నుండి పది వార్షిక పరీక్షలు ప్రారంభం.

## పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు.

**కేసముద్రం, మార్చి 20 పల్లె వెలుగు::** నేటి నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల కేంద్రాలను తహశీల్దార్ దామోదర్ ఇతర అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. అవసరం ఉన్న చోట విద్యార్థులకు కల్పించాల్సిన వసతులపై పలు సూచనలు అందజేశారు. ఉమ్మడి కేసముద్రం మండలంలో మొత్తం ఐదు పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేయగా, కల్వల గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో 160 మంది, కల్వల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 140 మంది, కేసముద్రం విలేజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 140 మంది, కేసముద్రం స్టేషన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 180 మంది, ఇనుగుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 130 మంది విద్యార్థులు వార్షిక పరీక్షలు రాయనున్నట్లు విద్యాధికారులు కాలేరు యాదగిరి, రూపా రాణిలు తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయాని కంటే ముందు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని,



ఐదు నిమిషాలు ఆలస్యమైన అనుమతిస్తారని అధికారులు సూచించారు.

## ఈటలలకు బర్త్ డే గిఫ్ట్ గా తెలంగాణ రాష్ట్ర బీజేపీ చీఫ్ పదవి దక్కనుందా...?

**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 20 (పల్లె వెలుగు:)**
కమలం పార్టీ నేడో, రేపో తెలంగాణ బీజేపీ పార్టీ స్టేట్ చీఫ్ ను ప్రకటించనున్నట్లు వస్తున్న నేపథ్యంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ కు బీజేపీ పార్టీ పగ్గాలు వస్తున్నాయంటూ ఇటు సోషల్ మీడియాలో, అటు అభిమానుల వాట్సప్ స్టేటస్లలో బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఈటల అన్నట్టుగా బలం చేకూరుస్తున్నాయి. ఈరోజు ఈటల పుట్టినరోజు సందర్భంగా కానుకగా ఇస్తున్నారనే ప్రచారం భాగంగా జోరుగా సాగుతుంది. ఈటల పుట్టినరోజు సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఈటలకు రాష్ట్ర బీజేపీ చీఫ్ గా కానుకగా ఇవ్వనుందా ? అంటూ హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం, హుజురాబాద్ నియోజకవర్గంలో కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీజేపీ పార్టీ శ్రేణుల్లో, ఈటల అభిమానులు ఇప్పటికే హైదరాబాద్ షామీర్పేట్ లోని ఈటల నివాసానికి పెద్ద ఎత్తున అభిమానులు చేరుతున్నట్లు సమాచారం. హుజురాబాద్ లో ఇప్పటికే ఏడుసార్లు అసెంబ్లీకి మెజారిటీతో గెలిచి వెళ్లి ఇప్పుడు మల్కాజిగిరి ఎంపీగా



గెలుపొందడమే కాకుండా వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తెలంగాణ గళాన్ని వినిపించి, తెలంగాణ ఉద్యమంలో కీలక నేతగా ఎదిగి కొత్తగా ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ ప్రభుత్వంలో రెండుసార్లు మంత్రి పదవి పొంది సీనియర్, కేసీఆర్ తర్వాత పార్టీలో అంత అనుభవం ఉన్న నాయకునిగా ఎదిగి అంతటి చరిష్మా గల నాయకుడికే తెలంగాణ చీఫ్ అంటూ అన్ని అర్హతలు ఉన్నాయంటూ పలువురు

ఈటలకే బీజేపీ చీఫ్ అంటూ పలువురు నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర బీజేపీ పార్టీ నాయకులు బీజేపీ రాష్ట్ర పగ్గాలు ఈటలకే అప్పజెప్పనున్నారా ? లేదా తనతో పోటీపడుతున్న మిగతా నాయకులకా ? వేచి చూడాల్సిందే నా? ఒక్కసారి రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు ఈటెలకు అప్పజెప్పి చూడండి అని జాతీయ నాయకులను బిజెపి జాతీయ అధ్యక్షున్ని ఈటెల అభిమానులు కోరుతున్నారు. ఏ పదవి లేనప్పుడే రాష్ట్రమంత తిరిగి బిజెపి కార్యకర్తలు తయారు చేసిన మహా నాయకుడు అని ఈటెల రాజేందర్ అభిమానులు జాతీయ అధ్యక్షునికి గుర్తు చేస్తూ విన్నపం చేశారు

## బొగ్గుల వాగు పైన ఆనకట్ట నిర్మించాలి.

### లక్నవరం ముంపు గ్రామాలకు ఎస్సారెస్పీ సాగు నీరు ఇవ్వాలి.

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా డిమాండ్.



**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 20 ( పల్లె వెలుగు: )** ములుగు మండలంలోని రామయ్య పల్లె గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం గ్రామ కమిటీ సమావేశం వాంకుడోత్ వెంకట రామ్. అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ భాషా పాల్గొని మాట్లాడుతూ ములుగు మండలంలోని సుమారు 25 గ్రామాలకు ఒక్క పంట సాగునీరుకు నమ్మకం లేదన్నారు. అక్టోబర్ నెలలో వర్షాలు పడుతూనే ములుగు మండలంలోని ఏజెన్సీ ఇతర గ్రామాలకు పంటలు పడతాయి అన్నారు. కనుక ములుగు మండలంలోని జగ్గన్నగూడెం లాలైగూడెం గ్రామాల మధ్య బొగ్గుల వాగు పైన ఆనకట్ట నిర్మిస్తే కొత్తగూడెం మండలానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటుతుంది మరియు 25 గ్రామాలకు సుమారు పదివేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చు అని అన్నారు. కావున తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో బొగ్గుల వాక్కు నిధులు కేటాయించి ఖర్చు పెట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో దేవాదులకు రామప్ప లక్నవరం గుండ్ల వాగు కాంతనపల్లి పాలెం వాగు మొండికుంటకు నిధులు కేటాయించడం హర్షణీయమని అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను సకాలంలో ఖర్చుపెట్టి జిల్లా రైతాంగమును సాగునురి ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేసినారు. గ్రామ కమిటీ సమావేశం అనంతరం నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా. వాంకుడోత్ వెంకట్రావు. ప్రధాన కార్యదర్శిగా వాంకుడోత్ రాజు. ఉపాధ్యక్షులుగా సాధం రాములు. లావుడియా సాజన్. సహాయ కార్యదర్శిగా జగన్. కమిటీ సభ్యులుగా శంకర్ బద్రు లచ్చిరాం జోహార్ బాలు తదితరాలను ఎన్నుకున్నారు.

## ఒకే దేశం, ఒకే ఎన్నిక మండల కన్వీనర్, కో కన్వీనర్ ల నియామకం.






**కేసముద్రం, మార్చి 20 పల్లె వెలుగు::** వన్ నేషన్ వన్ ఎలక్షన్ తో ముందుకు పోతున్న కేంద్ర ప్రభుత్వం దూర ద ృష్టితో ఒక అడుగు ముదుకేసి దేశమంతటా ప్రతి మండలానికి కన్వీనర్, కో కన్వీనర్ లను నియమిస్తుంది. ఇందులో భాగంగా కేసముద్రం మండలానికి ఒకే దేశం ఒకే ఎన్నిక కన్వీనర్ గా బోనగిరి ఉపేందర్, కో కన్వీనర్ గా సింగంశెట్టి మధుకర్ లు నియామకమయ్యారు.

## ఎంఆర్పిఎస్, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ.





### అసెంబ్లీలో ఎస్ సి వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం. మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం.

**కేసముద్రం, మార్చి 20 పల్లె వెలుగు::** ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జాతీయ నాయకులు, జిల్లా ఇంచార్జ్ గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, పద్మశ్రీ మందక ృష? మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితమే ఎస్సి వర్గీకరణ బిల్లు అని, శాసనసభలో వర్గీకరణకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు కొలాటాలతో న ృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోలేపాక నాగరాజు, మందుల క ృష?మూర్తి, సోమారపు మదర్, మాంకాల సారయ్య, పాల్వాయి మల్లేష్, మిట్టగడుపుల జలంధర్, జల్లె ఏకాంబరం, ఎంఎస్పి జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వల్లందాసు రవి, విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు పందుల సంజీవ, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు వల్లందాస్ మహేష్, మాజీ ఎంపిటిసి కొమ్ము స్వాతి రాహుల్, జల్లంపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు శిక్షణ కార్యక్రమం



**బనగానపల్లె మార్చి 20 పల్లె వెలుగు:** జాతీయ విద్యా విధానం లో పేర్కొన్న ఎర్లీ చైల్డ్ హుడ్ పోషణ కార్యక్రమం లో భాగంగా అంగన్వాడీలకు పోషన్ బి, పడాబి శిక్షణ కార్యక్రమాన్ని గురువారం సిడిపిఓ ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో ఐదు మండలాల్లో సూపర్వైజర్లు నిర్వహించారు. 0-3 సంవత్సరాల్లోపు పిల్లలకు, మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు పోషకాహారం అందించడంతోపాటు, పిల్లలకు సమగ్ర శిక్షణ ఇవ్వాలనే విషయంపై మూడు రోజులపాటు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ ఉమామహేశ్వరి తెలిపారు. బనగానపల్లెలోని కస్బా పాఠశాలలో అంగన్వాడీలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి సూపర్వైజర్లు చిట్టెమ్మ సాలమ్మ హాజరై అంగన్వాడీలకు శిక్షణ ఇచ్చారు.

## నేడు ప్రభుత్వ భూముల రక్షణ-డిస్ట్రక్ట్ కాప్లెక్టర్ సూచనలపై సమావేశం: తాసిల్దార్ లక్ష్మీనరసింహ



**అమరాపురం పల్లె వెలుగు: మార్చి 20:** మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు అత్యంత అత్యవసరం- ప్రభుత్వ భూముల రక్షణ-డిస్ట్రక్ట్ కాప్లెక్టర్ సూచనల పై మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసిన బ ృందంలోని సభ్యులందరితో సమావేశం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా నేడు శుక్రవారం కార్యాలయానికి హాజరుకావాలని తాసిల్దార్ లక్ష్మీనరసింహ ఓ ప్రకటనలో తెలిపారు. సంబంధిత మండల స్థాయి బ ృందాలు తహశీల్దార్, ఎస్ హెచ్ ఓ, మండల స్థాయి పంచాయతీ అధికారి, అటవీ అధికారి ప్రతినిధి, జిల్లా ఎండోమెంట్స్ అధికారి, సహాయ ఇంజనీర్, నీటిపారుదల శాఖ సహాయ ఇంజనీర్, రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు, సహాయ ఇంజనీర్ పంచాయతీరాజ్ శాఖలవారు హాజరు కావాలన్నారు. జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు ఉదయం 11.30 గంటలకు పైన పేర్కొన్న మండల అధికారులందరూ తహశీల్దార్ కార్యాలయానికి హాజరుకావాలని ఆయన తెలిపారు.

## మార్కెట్లు, దుకాణాలు వేలం వాయిదా.

### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 20 పల్లె వెలుగు:** తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 21 వ తేదీ నిర్వహించాల్సిన వేలం పాటను 22 వ తేదీ కి వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ ఎన్.మౌర్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో 1.ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్టు 2. రామచంద్ర గుంటకట్ట మార్కెట్టు 3. జంతువధశాల 4.గాంధీరోడ్డు, తిలక్ రోడ్డు, మాస్క్ రోడ్డు వగైరా స్థలములు 5. భారతి బస్టాండ్ పార్కింగ్ స్థలములకు 6. జి. ఎన్ మరియు జి. ఎస్ మాడా స్ట్రీట్ నందు పార్కింగ్ స్థలము 7. వినాయక సాగర్ పార్కు 8. షాపింగ్ కాంప్లెక్స్ వెనుక నిర్మించిన గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులో "గేమ్ జోన్" పెట్టుకొనుటకు 9. వినాయక సాగర్ నందు షాపింగ్ కాంప్లెక్స్ రెండవ అంతస్తు హాలును 10. తిరుపతి నగరపాలక సంస్థకు చెందిన స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్, తిరుపతి వారు నూతనముగా నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ (ఇందిరా మైదానము) గ్రౌండ్, మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తులకు ఈనెల 21 వ తేదీ ఉదయం 11.00 గంటలకు సీల్డ్ టెండర్, బహిరంగ వేలం నిర్వహించ నిర?యించారు. 21 వ తేదీ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు తిరుపతి పర్యటన సందర్భముగా 21 వ తేదీ నిర్వహించవలసిన సీల్డ్ టెండర్ మరియు బహిరంగవేలము 22 వ తేదీ ఉదయం 11 గంటలకు వాయిదా వేస్తున్నామని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## శ్రీనిధి రుణాలు రికవరీ చేయాలి.. హేమంత్ కుమార్



**జూపాడుబంగ్లా మార్చి 20 పల్లె వెలుగు:)** మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో శ్రీనిధి బకాయిలపై ఏపిఎం అంబమ్మ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సెరూ ే కార్యాలయం నుండి రికవరీ ఆఫీసర్ హేమంత్ కుమార్ హాజరయ్యారు. భాస్కరపురం, తరిగోపుల, 80బన్నూరు, తంగడంచ ,తర్తూరు ,గ్రామాల్లో అప్పులు బకాయిలు ఎక్కువగా ఉన్నందువలన ఎన్ పీఏలో ఎల్లావి అన్నారు. వివో ఏలు సీసీలు ఫీల్డ్ లో తిరిగి మార్చి 25వ తేదీ లోపు 100% రికవరీ చేయాలన్నారు. శ్రీనిధి లోన్స్ రికవరీ చేయని వివోఏలకు జీతాలు నిలిపివేస్తామని తెలిపారు. వివో ఏలు పొదుపు మహిళల దగ్గర డబ్బులు తీసుకున్నట్లు తెలిస్తే వెంటనే తొలగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చంద్రశేఖర్, ఏజీఎం నాగప్రసాద్, సీసీలు దన్సింగ్ నాయక్, బి. నాగేశ్వరరావు ,గాంధీ ,జయలక్ష్మి, నాగేశ్వరరావు, రమేష్ ,వివో ఏలు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో పకడ్బంది ఏర్పాట్లు.





## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ టోప్పో

కేసముద్రం, మార్చి 20 పల్లె వెలుగు గురువారం మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో మహబూబాబాద్, కేసముద్రం, ఇనుగుర్తి మండలాలలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ఎంపికైన జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు, త్రాగునీరు, విద్యుత్ సరఫరాకు ఏలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, అయపరీక్ష జరిగే సమయాలలో పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్ల మూసివేత, 144 సెక్షన్ విధించడం తదితర అన్ని విషయాలు సంబంధిత తహాశీల్దారులు, చీఫ్ సూపరిండెంట్లు, విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పరీక్షలు సమయాలలో ప్రయాణ సదుపాయం కల్పించి విద్యార్థులకు ఆలస్యం కాకుండా బస్సులను నడపాలని తెలిపారు. వేసవి కాలం నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, మందులు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని సూచించారు.

# పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు, ప్యాడులు అందజేత



## హాజరైన ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

ములుగు ప్రతినిధి. మార్చి 20పల్లె వెలుగు . జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు మండల ఉపాధ్యక్షులు బుద్దే మల్లయ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సన్రైజర్స్ హై స్కూల్లో రేపటి నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయబోయే విద్యార్థులకు పెన్నులు ప్యాడులను రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష హాల్లోకి ఎలాంటి భయం సంకోచం లేకుండా పోవాలని పరీక్షలను మంచి దస్తూరితో పేపర్ ప్రజెంటేషన్ చేయాలని సూచించారు. పరీక్ష రాసే ముందు ప్రశ్నాపత్రాన్ని ఒకటికి రెండు సార్లు చదివి అర్థమైన రీతిలో ఒక నిర?యానికి వచ్చి సమాధానాలు స్పష్టంగా రాయాలని ఆయన అన్నారు. మనిషి జీవితంలో ఏది సాధించాలన్న చదువే ముఖ్యమని తెలిపారు. జిల్లా ఎస్సీ కార్పొరేషన్ సూపరిండెంట్ మడుగురి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పోటీ పరీక్షలను సులువుగా ఎదుర్కోవడానికి ప్రణాళికబద్ధంగా చదవాలని ఆయన అన్నారు. జీవితంలో కష్టపడితే సాధించనిది అంటూ ఏది ఉండదని ఆయన అన్నారు. కష్టాన్ని ఇష్టంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్, ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ కోడిపాక రవి, ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రాము, ములుగు పట్టణ అధ్యక్షురాలు ఉప్పుల కోమల, గణేష్ యాదవ్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బలుగూరి జనార్ధన్, ఉపాధ్యాయ బ ృందం పాల్గొని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ అని శుభాశీస్సులు అందించారు.



# ఓటు అనేది ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు







ములుగు జిల్లా బ్యూరో : మార్చి 20పల్లె వెలుగు

ఓటరు జాబితా రూపకల్పన,నవీకరణకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తెలిపారు.

గురువారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితా పరిశుద్ధత చాలా ముఖ్యమైనదని, అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత అందరిదీ అని ఆయన సూచించారు. గత సంవత్సరం నవంబర్ నుండి

ఈ నెల 18వ తేదీ వరకు నూతన ఓటరు నమోదుకు ఫారం 6 ద్వారా 1324 దరఖాస్తు లు రాగా 1172 విచారణ పూర్తి చేశారని, 152 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. ఫారం 7 కు 290 రాగా 94 విచారణ జరిగిందని 196 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. చిరునామా మార్పు కు 1295 దరకాస్తులు వచ్చాయని వాటిలో .1061 విచారణ పూర్తి కాగా 234 పెండింగ్ ఉన్నాయన్నారు. కరెక్షన్స్ కొరకు 1257 దరఖాస్తులు వచ్చాయని వాటిలో ఇప్పటి వరకు 916 విచారణ పూర్తి కాగా . 341 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాభితా తయారుకు రిటర్నింగ్ అధికారి ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బూతు స్థాయి ఎజెంట్లును నియమించి జాభితా అందచేయాలని సూచించారు. ఫారం 7 ద్వారా నోటీస్ జారీ తదుపరి మాత్రమే ఓటు హక్కు తొలగించాలని, సుమోటో గా తొలగించడానికి అవకాశం లేదని తెలిపారు. అర్హులైన ఓటర్లను జాబితాలో చేర్చడం, రెండు ఓట్లున్న ఓటర్లను తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు తమ కార్యకర్తల ద్వారా సరైన ఓటరు వివరాలను అందించేందుకు ముందుకు రావాలని, ఈ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా సహకరించాలని ఆయన సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు కాబట్టి, ప్రతి అర్హుడు ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, తహశీల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సలీమ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



శ్రీశైలం మార్చి 20 పల్లె వెలుగు లోకకల్యాణంకోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని త్రిఫలవ ృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామ ృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష?, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవ ృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వ ృక్షానికి దత్తాత్రేయ వ ృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజనగరములో న ృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. న ృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, న ృసింహసరస్వతీస్వామి అద ృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర?యించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదలీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే న ృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, క ృష?నదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అద ృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.



## ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి



కేసముద్రం, మార్చి 20 పల్లె వెలుగు ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడిన వ్యక్తి మ ృతి చెందిన ఘటన కేసముద్రం మండలం రంగాపురంలో చోటు చేసుకుంది. ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి రంగాపురం గ్రామానికి చెందిన ఎస్ కె బోలెషావలి(55) అను వ్యక్తి దేవుని పండక్కి వెళ్లి త్రాగిన మైకంలో రంగాపురం గ్రామ శివారు గుగులోత్ చంద్రుకి చెందిన వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు పడి చనిపోగా, గురువారం మధ్యాహ్నం సమయంలో చుట్టు పక్కల వారు గమనించి కుటుంబ సభ్యులకు తెలియజేశారన్నారు. బోలెషావలి కొడుకు సద్దాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా శివరామిరెడ్డి నామినేషన్



ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 20 పల్లె వెలుగు ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్ ఎన్నికలకు సంబంధించి అధ్యక్ష పదవికి సీనియర్ న్యాయవాది సి.శివరామిరెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. బార్ అసోసియేషన్ కాలపరిమితి ముగియడంతో తిరిగి ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ సందర్భంగా శివరామిరెడ్డి అధ్యక్ష పదవికి నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఆర్ శ్రీనాథ్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, మహబూబ్ బాషా నీలకంఠం హెచ్ ప్రభాకర్, సోమశేఖర్ రెడ్డి, శివ ప్రసాద్, రమణయ్య, మురళీధర్ గౌడ్ ,ఇరిగేల మల్లికార్జున్ రెడ్డి,గౌస్ పీర్, జనార్ధన్ నరసింహారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## భారత్ ఫుట్ వేర్ షాపును ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్



నంద్యాల ప్రతినిధి. మార్చి 20 .పల్లె వెలుగు :నంద్యాల స్థానిక బస్టాండ్ దగ్గర నూతనంగా చింతలపల్లి సుధాకర్ రావు ఏర్పాటుచేసిన భారత్ ఫుట్ వేర్ షాపును నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఫుట్ వేర్ షాప్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఇక్కడ తక్కువ ధరలకు నాణ్యమైన ప్రముఖ ప్రసిద్ధి చెందిన కంపెనీల ఫుట్ వేర్ లు లభించునని ఈ అవకాశాన్ని నంద్యాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .. జాకీర్ , రాజేశ్వర్ రెడ్డి , సుధాకర్ , బాలచంద్రుడు , బద్రిశెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెడితే ఉద్యమిస్తాం



ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 20 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలో గురువారం మాలల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాలమహానాడు నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు తమకు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెడితే రాము పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. మాలలందరూ ఒక తాటిపై నిలిచి ఈ బిల్లును పూర్తిస్థాయిలో వ్యతిరేకించాలని సుధాకర్ పిలుపునిచ్చారు.

## నిజాయితీని చాటుకున్న ఆర్టీసీ కండక్టర్ ఐజాక్

ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 20 పల్లె వెలుగు ఆళ్లగడ్డ ఏపీఎస్ఆర్టీసీ డిపోలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్న వి. ఐజాక్ ప్రయాణికుడు బస్సులో పోగొట్టుకున్న రూ.25 వేలు నగదును ప్రయాణికునికి అప్పగించి తన నిజాయితీని చాటుకున్నారు. దొర్నిపాడు కు చెందిన ఒక ప్రయాణికుడు మద్దికేర - ఆళ్లగడ్డ బస్సులో ప్రయాణిస్తూ డబ్బును పోగొట్టుకున్నాడు. బస్సు సర్వీస్ పూర్తయిన తర్వాత తనిఖీ చేస్తున్న సమయంలో ఈ డబ్బును కండక్టర్ ఐజాక్ గుర్తించి ఆర్టీసీ అధికారులకు అందజేశారు. గురువారం ఈ నగదును ట్రాఫిక్ ఇంచార్జి శ్రీనివాసులు సమక్షంలో సదరు ప్రయాణికునికి అప్పగించారు.



# వాల్మీకి బోయలకు సామాజిక న్యాయం జరగాలంటే ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలి.

## గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు. వాల్మీకి బోయ సంఘం నియోజవర్గ అధ్యక్షులు.

**నందికొట్కూరు మార్చి 20( పల్లె వెలుగు)** గత 60 సంవత్సరాలుగా వాల్మీకి బోయ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు అన్ని రంగాలలో వెనుకబడి తనానికి గురయ్యారని, తమ చిరకాల ఆకాంక్ష ఎస్టి రిజర్వేషన్లలో అవకాశం కల్పించినప్పుడే తమకు సామాజిక న్యాయం జరుగుతుందని, దీని నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని ఏపీ వాల్మీకి బోయ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు పేర్కొన్నారు

గురువారం ఏపీ వాల్మీకి బోయ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గుజ్జుల గౌరీశ్వర నాయుడు పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ తమ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు సామాజిక ఆర్థిక ఉద్యోగ వైద్య రంగాలలో అవకాశాలు అందుకోలేక వెనుకబడి ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో తమ సామాజిక వర్గ ప్రజల ఆకాంక్ష ఎస్టి రిజర్వేషన్ల జాబితాలో తమ వర్గాన్ని చేర్చాలన్న ప్రధాన అజెండాతో గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యమ పోరాటం పట్టడం జరుగుతుందన్నారు. తమ సామాజిక వర్గ ప్రజల ఆకాంక్ష నెరవేర్చడంలో అన్ని రాజకీయ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు.

రాజకీయ పార్టీలు తమ స్వార్థం కోసం ఓటు బ్యాంకుగా తమ సామాజిక వర్గమును వాడుకుంటున్నారే తప్ప తమ ప్రజల ఆకాంక్ష నెరవేర్చే నాయకుడే కనబడకపోవడం విచారకరమన్నారు. నేడు అసెంబ్లీ సమావేశాలలో వాల్మీకి బోయాల సామాజిక వర్గానికి చెందిన ప్రజల వాణిగా ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు నిలబడి ప్రభుత్వల ద ృష్టికి తీసుకెళ్లడం హర్షణీయమని ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం విడి వాల్మీకి బోయల ఎస్టీ పునరుద్ధరణ అంశాన్ని చేపట్టి సామాజిక న్యాయం జరిగేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.



## ఈద్గాల పరిసర ప్రాంతాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి.



**నందికొట్కూరు మార్చి 20( పల్లె వెలుగు)** నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కర్నూల్ రోడ్ లో ఉన్న తబ్లిక్ జమాత్, హహలేహదిస్ తదితర ఈద్గాలను గురువారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందఠరేగా ఆయన రంజాన్ పండగ సమీపిస్తున్న వేళ ప్రతి సంవత్సరం ప్రత్యేక ప్రార్థనలు చేసుకొనుటకు ముస్లిం సోదరులకు అనువైన సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే పండగ సమీపిస్తున్న వేళ ఈద్గల వద్ద ప్రత్యేక ప్రార్థనల కొరకు ముస్లిం సోదరులకు పరిసర ప్రాంతాలను సౌకర్యవంతంగా ఉండేలా, ప్రత్యేక ఏర్పాట్లను చేయాలని మున్సిపాలిటీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ నాసిర్ హుస్సేన్, ఏఈ దినేష్ కుమార్, కౌన్సిలర్స్ చాంద్బాషా, అబ్దుల్ రావుఫ్, కురువ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా కార్యకర్త మృతి

### కుటుంబానికి అండగా ఉంటా,,,

### టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి



**నందవరంపల్లె వెలుగు మార్చి 20** నందవరం మండలంలోని హాలహర్వి గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త బోయ అద్దాల కర్రెన్న అనారోగ్యంతో బాధపడుతూ మ ృతి చెందాడు. తెదేపా మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళు లర్పించి,మ ృతిని కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం రైస్ మిల్ నారాయణరెడ్డి మాట్లాడుతూ తెదేపా కార్యకర్త బోయ అద్దాల కర్రెన్న మ ృతి చెందడం బాధాకరమని,మ ృతి చెందిన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.మరియు మట్టి ఖర్చులకు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బోయ వెంకటరాముడు,బోయ రాఘుప్ప,బోయ ఎర్రం నాయుడు, ప్రభుదాసు,ధర్మాపురం బోడి స్వామి,సురేష్,చిన్న దావీదు,ఏసేపు,గొల్ల రవి,ఆనందు,నడిపి ప్రభాకర్,బోయ బుడ్డ రంగన్న, ఇమ్మానియేల్,ఆంధ్రయ్య,గాలి శాంసోను,జయన్న, భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్లకు అవగాహన సదస్సు.

**గడివేముల పల్లె వెలుగు** నంద్యాల జిల్లా మండలం సూపర్వైజర్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం యొక్క లక్ష్యాలు: 1. 0-3 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రారంభ ఉద్దీపనను మరియు దివ్యాంగ్ పిల్లలతో సహా 3-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బాల్య సంరక్షణ మరియు విద్యను ప్రోత్సహించడం. 2. %జుజజజు% పాఠ్యాంశాలు మరియు బోధనా విధానాలపై ప్రాథమిక అవగాహనతో అంగన్వాడీ కార్యకర్తల సామర్థ్యాలను అభివ ృద్ధి చేయడం, చివరి మైలులో అధిక-నాణ్యత ఆట-ఆధారిత %జుజజజు% అందించడానికి వారిని అనుమతించడం. 3. అంగన్వాడీ వర్కర్లు అభివ ృద్ధి (శారీరక మరియు మోటారు, అభిజ్ఞా, సామాజిక-భావోద్వేగ-నైతిక, సాంస్కృతిక/కళాత్మకం), మరియు ఫౌండేషన్ అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్రం (%ఖీచీ%) అభివ ృద్ధి, అలాగే సంబంధిత మదింపుల డొమైన్లపై ద ృష్టి పెట్టేలా చేయడం. 4. పోషణ్ 2.0 మరియు సక్షం అంగన్వాడీ, పోషన్లో ఆవిష్కరణలు, పోషన్ ట్రాకర్, ఫీడింగ్ పద్ధతులు, %వాూవీ/హీూవీ% నిర్వహణ, సూక్ష్మపోషక లోపాలు మొదలైన వాటితో సహా పోషకాహారంపై అంగన్వాడీ కార్యకర్తల అవగాహనను బలోపేతం చేయడానికి అందరూ అందరూ క ృషి చేయాలని తెలిపారు..



# రోడ్ల పైన బండ్లు కిరాణా షాపులు ఉంటే

### వాటి పైన చర్యలు తీసుకుంటా

### జనాలకు ఇబ్బంది కలిగిస్తే

### రోడ్లపైనే ఎవరైనా వెళ్లేటప్పుడు ఇబ్బందిగా కలిగిస్తే

### పంచాయతీ తరపున కేసులు పెడతాం

### డివిజన్ పంచాయతీ అధికారి నూర్జహాన్



**నందవరం పల్లె వెలుగు మార్చి 20** నందవరం మండలం లో కనకవీడు గ్రామంలో బీరప్ప దేవాలయం సంబంధించిన స్థలం అక్రమించుకున్న వారిపైన చర్య తీసుకుంటామని డివిజన్ పంచాయతీ అధికారి నూర్జహాన్ అన్నారు కురువ వెంకటగిరి సీఎమ్ఓ ఆఫీసులో ఇచ్చిన అర్జీ మేరకు ఆదోని డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ నూర్జహాన్ కనకవీడు గ్రామంలో సందర్శించి అర్జీదారున్ని ఆక్రమణదారుని పిలిపించి వివరాలు అడిగి తెలుసుకున్నారు విచారణలో డివిజన్ పంచాయతీ ఆఫీసర్ వారు జిల్లా పంచాయతీ అధికారి కి విచారణ సందఠరేలో సేకరించిన సమాచారమును సమర్పించెదరు ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి వి సందీప్ పంచాయతీ కార్యదర్శి రామారావు అర్జీదారుడు వెంకటగిరి అక్రమంగా దారుడు నరసింహారెడ్డి డిజిటల్ పంచాయతీ ఆఫీసర్ వారు గ్రామంలో పారిశుద్ధ కార్యక్రమాలను పరిశీలించి చెత్త నుండి సంపద కేంద్రాన్ని సందర్శించి వార్షిక కార్మికులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం అయినది గ్రామంలో పారిశుధ్య లోపం జరిగినట్లయితే ప్రజలు అనారోగ్యానికి గురైనట్లయితే సంబంధిత హరిత రాయబారుల పైన పంచాయతీ కార్యదర్శుల పైన చర్యలు తీసుకొనబడును తెలియజేశారు తర్వాత గ్రామ సచివాలయాన్ని సందర్శించి సచివాలయం సిబ్బందితో సమయపాలన పాటించవలెనని ప్రజెంట్ గా జరుగుతున్న సర్వేలు ఎప్పటికప్పుడు సర్వేలు కంప్లీట్ చేయవలెనని సచివాలయం సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు




# పరుగు పందెంలో మంత్రి సత్యకుమార్ దే పై చెయ్యి



**ధర్మవరం ఉభయ జిల్లా(సత్య సాయి జిల్లా) మార్చ్ 20 పల్లె వెలుగు** విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో రెండో రోజు గురువారం జరుగుతున్న క్రీడా పోటీ లో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు.ఎమ్మెల్యే లు, మంత్రులు, ఎమ్మెల్సీలు లకు పరుగు పందెం నిర్వహించడం జరిగింది.మొదటి స్థానం లో నిలిచారు. మంత్రి ని పలువురు మంత్రులు, ఎమ్మెల్సీ లుకొనియాడారు.

# ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కు కృతజ్ఞతలు తెలిపిన ఎ మార్పియస్ నేతలు



**రాయదుర్గం అనంతరం జిల్లా మార్చ్ 20పల్లె వెలుగు** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ను సమర్థిస్తూ అసంబ్లీ లో తీర్మానం తో రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కు నియోజకవర్గ ఎమర్పియస్ నేతలు క ృతజ్ఞతలు తెలిపారు.వర్గీకరణ కి సమర్తిస్తూ అసెంబ్లీ లో మదత్తు ప్రకటినందుకు క ృతజ్ఞతలు తెలిపి నట్లు హరి గోపాల్ మాదిగ తెలిపారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం మార్చి 20 పల్లె వెలుగు** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) శ్రీమతి త్రిపుర నిఖిత మరియు వారి బ ృందం, నెల్లూరు వారిచే సంప్రదాయ న ృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయన ృత్య కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, దేవిస్తుతి, శివతాండవం, తాండవ న ృత్యం, అఖిలాండేశ్వరి, శంభో శివశంభో తదితర గీతాలకు త్రిపుర నిఖిత, జ్యోత్స్నప్రియ, ప్రీతి తదితరులు న ృత్యప్రదర్శన చేయనున్నారు. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

# పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన చదువే లక్ష్యం



**ఆళ్లగడ్డ ప్రతినిధిమార్చి 20, పల్లె వెలుగు** అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక ఆహరంతో పాటు న నాణ్యమైన చదువును అందించడమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని సిడిపిఒ తెజేశ్వరి, ఆళ్లగడ్డ ఎం ఈ ఒ శోభా వివేకావతి తెలిపారు. గురువారం ఆరు సంవత్సరముల లోపు పిల్లల విద్యాభివ ృద్ధికి నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ ప్రకారంగా పిల్లలకు నాన్యమైన విద్యలో మెలకువల కోసం ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఆళ్లగడ్డ, రుద్రవరం, సిరివెళ్ల మండలాల కార్యకర్తలకు మూడు రోజులపాటు శిక్షణా కార్యక్రమాన్ని పట్టణంలోని కెవి సుబ్బారెడ్డి జూనియర్ కళాశాల నందు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆళ్లగడ్డ ఎంఈఓ శోభా వివేకవతి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందఠరేగా సిడిపిఓ తేజస్వరి మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరముల బాల, బాలికలకు అంగన్వాడీ కేంద్రాలలో మంచి పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్యను కూడా అందించడం జరుగుతోందని అన్నారు. విద్యలో మరిన్ని మెలకువలు నేర్పడానికి అంగన్వాడీ టీచర్లకు ఈ కార్యక్రమం ఎంతో దోహద పడుతుందని అన్నారు. ఈ మూడు రోజుల శిక్షణ అనంతరం మిగతా మండలాలకు శిక్షణ క్లాసులు నిర్వహిస్తామని ఆమె తెలిపారు. అనంతరం మొదటి రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు దస్తగిరమ్మ, పార్వతి, కీర్తి లతోపాటు సిరివెళ్ల, రుద్రవరం, ఆళ్లగడ్డ మండలాలకు సంబంధించిన అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# సింగల్ ఉమెన్స్ రన్నర్ గా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ట్రోఫీలుఅందుకున్న జిల్లా నేతలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 20 పల్లె వెలుగు** విజయవాడలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీలకు రెండు రోజులపాటు క్రీడా పోటీలు జరిగాయి బ్యాట్మెంటన్ సింగల్ లో మంత్రి టీజీ భరత్ విన్నర్ గా నిలిచారు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే నాగేశ్వర్రెడ్డి రన్నర్ గా నిలిచారు సింగల్ ఉమెన్స్ పోటీల్లో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ రన్నర్ గా నిలిచారు వీరందరికీ ట్రోఫీలు సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లో అందజేశారు

# కస్తూర్బా పాఠశాలలో 6, ఇంటర్ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు,,,



**నందవరం పల్లె వెలుగు మార్చి 20** నందవరం కస్తూరిబా గాంధీ గురుకుల బాలికల పాఠశాల నందు ఆరో తరగతి, ఇంటర్మీడియట్ (ఎంపీసీ) లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని కేజీబీవీ ప్రిన్సిపల్ శైలజ తెలిపారు. గురువారము పత్రికా విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆరో తరగతిలో 40 సీట్లు, పదో తరగతికి 3 సీట్లు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి (ఎంపీసీ) 40 సీట్లు, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరానికి (ఎంపీసీ) 21 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. కస్తూర్బా బాలికల పాఠశాల ప్రవేశాలకు ఆసక్తి గల విద్యార్థినిలు ఈనెల 22వ తేదీ నుండి పైన తెలిపిన ఖాళీ సీట్లకు ఆన్లైన్ లోనే దరఖాస్తు చేసుకోవాలని, ఆఫ్లైన్లో దరఖాస్తులు చేసుకోరాదన్నారు. ఈ పాఠశాలలో కేవలం బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు చేసుకోవడానికి ఏప్రిల్ 11 చివరి తేదీ అన్నారు. కేజీబీవీ ప్రవేశాలకు అనాధలు, బడి బయట పిల్లలు,డ్రాపౌట్ స్టూడెంట్స్ (బడి మధ్యలో మానేసిన విద్యార్థులు) పేద ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ, బిపిఎల్ కుటుంబాలకు చెందిన బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే స్వీకరించబడతాయన్నారు. దరఖాస్తులు %ష్ట్రజూం://ఖజూఎస్త్రఎజ.ఖజూఎటంం.అఅ% సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. కేజీబీవీలో సీట్లు లభించిన విద్యార్థులకు ఫోను ద్వారా మెసేజ్ రూపంలో సమాచారం అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా సంబంధిత పాఠశాల నోటీస్ బోర్డ్ లో కూడా నేరుగా చూడవచ్చు అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం .

## రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు , జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు.

**ములుగు జిల్లా ప్రతినిధి .మార్చి 20 పల్లె వెలుగు** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందియువజన కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చిరంజీవి గారి తల్లి మ ృతి చెందగా వారి దశ దిన కర్మకు ఆర్థిక సహాయంగా క్వింట బియ్యం మరియు 20000/- అక్షరాల ఇరవై వేల రూపాయలు అందించిన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. గురువారం రోజున తాడ్వాయి మండలం , కాటాపూర్ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ తాడ్వాయి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శనిగరపు చిరంజీవి గారి తల్లి రాజలక్ష్మి గారు ఇటీవల అనారోగ్యం కారణంగా మ ృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి , ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా వారి దశ దిన కర్మకు ఆర్థిక సహాయంగా క్వింట బియ్యం , 20000/- అక్షరాలా ఇరవై వేల రూపాయలు అందించిన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. చిరంజీవి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచుపటేల్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజాఫర్, సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , మాజీ సర్పంచులు బెజ్జురి శ్రీనివాస్ , మంకిడి నరసింహ స్వామి , పల్నాటి సత్యం , మాజీ ఎంపిటిసి మంకిడి నర్సయ్య , గ్రామ కమిటీ అధ్యక్షులు పాలకుర్తి మధు , మంకిడి సమ్మయ్య , పోటెం లక్ష్మయ్య , ఓర్సు రామారావు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత.



**కేసముద్రం, మార్చి 20( పల్లె వెలుగు** కేసముద్రం మండల ఫోటో, వీడియోగ్రఫీ అసోషియేషన్ సభ్యుడు ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బండారు శ్రీనివాస్ పక్షవాతంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని కేసముద్రం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రూ.25 వేల 500ల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే వరంగల్ చందన కలర్ ల్యాబ్ సూరిబాబు 25 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల ఫోటో అండ్ వీడియోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులు కుర్న నగేష్, గౌరవ అధ్యక్షులు అనుమాస కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూజారి యుగేందర్, కేసముద్రం మండల కార్యదర్శి చందు దామోదర్, కోశాధికారి బొల్లు సంపత్, జిల్లా ఉపాధ్యక్షులు ఠాకూర్ అనిల్ సింగ్, మండల ఉపాధ్యక్షులు ఎండి రజాక్, కుర్న రమేష్, అనుమాస రవి, చేతి సంతోష్, ఎండి రహమాన్, బండారి సంపత్, బండారి అనిల్, వనపర్తి రాము, దండు కరా?కర్, గొట్టం కిరణ్, డోలి రాజేష్, సంతోష్, శ్రీనివాస్, ప్రవీణ్, సుమన్ పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిఅసమర్థ పాలనకు నిదర్శనం ఈబడ్జెట్

- ఆరు గారంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే కుట్ర
- యువ వికాసంలో విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలు
- - తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిన బడ్జెట్
- ములుగు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 20 పల్లె వెలుగు** కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రెండో బడ్జెట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనమని ములుగు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గారంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికి ప్రజాధనం దుర్వినియోగం చేయడానికి బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సిగ్గు చేటన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన ఆరు గారంటీలను 500 రోజులైనా అమలు చేయకపోగా అందులో పేర్కొన్న అంశాలను తప్పుదారి పట్టించే ప్రక్రియకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. ఆరు గారంటీల్లో యువ వికాసం పేరుతో ప్రతి విద్యార్థికి రూ. 5 లక్షల విద్యాభరోసా కార్డు ఇస్తామని చెప్పి ఇప్పుడు యువ వికాసం పథకాన్ని కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే పథకంగా మార్చారన్నారు. అందులో భాగంగా బడ్జెట్ లో రూ. 6 వేల కోట్లు కేటాయించి వాటిని విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలకు పప్పు, బెల్లంలా పంచిపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. రూ. 2 లక్షల 90 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన గత సంవత్సరంలోనే రూ. 70 వేల కోట్ల లోటుందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించి ఇప్పుడు రూ. 3 లక్షల 5 వేల కోట్లకు ఎలా పెంచారని, గత సంవత్సరంతో పోల్చితే ఇప్పుడు ఆదాయం ఎలా పెరిగిందని ఆయన ప్రశ్నించారు. కొత్తగా రూ. 500 కోట్ల పెట్టుబడి పెట్టడానికి కూడా తన ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని బేల మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రి ఆరు గారంటీలను అమలు చేయడం మానుకుని రూ. 6 వేల కోట్లు కార్యకర్తలకు పంచడానికి బడ్జెట్ కేటాయించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎవడబ్బ సొమ్మని కాంగ్రెస్ కార్యకర్తలకు పంచుతారని, తెలంగాణ అక్కాచెల్లెళ్లకు ప్రతినెలా ఇస్తా అన్న రూ. 2500 కు బడ్జెట్ లో కేటాయింపులు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. పరిపాలన చేతకాక తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను జాతీయ స్థాయిలో దిగజార్చిన రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అబద్దాల పునాదుల మీద చేస్తున్న పరిపాలనకు ఫుల్ స్టాప్ పెట్టి వాస్తవంలోకి రావాలని కోరారు. అప్పు చేసి పప్పుకూడు రాష్ట్రనికి ముప్పని రేవంత్ రెడ్డి చెప్తే ఇక అతను అబద్దాలను మానేసి, అప్పులకు తావులేకుండా అసలు సిసలు బడ్జెట్ ప్రవేశ పెడతాడని ఆశించిన ప్రజలకు నిరాశయే ఎదురైందాన్నారు. అంకెల గారడీతో ఆరు గారంటీలకు ఎగనామం పెట్టి, రైతులను, విద్యార్థులను, నిరుద్యోగులను, ఆటో డ్రైవర్లను, గిగ్ వర్కర్లను, మహిళలను, ఉద్యోగులను సబ్బండ వర్గాలను నిండా ముంచిన బడ్జెట్ అని ఆయన విమర్శించారు.

## మెట్రో రైళ్లపై బెట్టింగ్ యాప్‌ల ప్రకటనలు... స్పందించిన ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

కొన్ని మెట్రో రైళ్లపై బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన వాణిజ్య ప్రకటనలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ప్రజలను తప్పుదోవ పట్టించే ఇలాంటి ప్రకటలను వెంటనే తొలగించాలని ఎల్ అండ్ టీ, సంబంధిత అడ్వర్టైజ్‌మెంట్ ఏజెన్సీలను ఆదేశించామని మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. ఈరోజు మెట్రో సేవల అనంతరం ఈ ప్రకటనలను అన్నింటినీ తొలగిస్తామని స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన అంశం చర్చనీయాంశంగా మారింది. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన నటీనటులకు పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నారు. ఇప్పటికే పలువురు యూట్యూబర్లపై కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో మెట్రో రైళ్లపై బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన ప్రకటనలు ఉండటాన్ని పలువురు నెటిజన్లు ప్రశ్నించారు. దాంతో, మెట్రో రైళ్ల మీద ఉన్న ప్రకటనలపై ఎన్వీఎస్ రెడ్డి స్పందించారు.

## సికిల్ సెల్ రక్తహీనత పై అవగాహన సదస్సు : డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాల్ రావు



**ములుగు జిల్లా ప్రతినిధి : మార్చి 20 ( పల్లె వెలుగు )** కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ హైదరాబాద్ ఆదేశాను సారము ములుగులోని రోడ్డు మరియు భవనాల అతిథి గృహ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి శిక్షకుల " సికిల్ సెల్ ఎనీమియా అవేర్నెస్ ట్రైనింగ్ " శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని వచ్చిన ములుగు మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాల వైద్యాధికారులు ఫార్మసిస్టులు మరియు ల్యాబ్ టెక్నీషియన్ల ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు మాట్లాడుతూ, గిరిజనులలో అనువంశికత వల్ల కలిగే సికిల్ సెల్ రక్తహీనత మీద, గ్రామస్థాయిలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి, ప్రజలకు సికిల్ సెల్ వ్యాధి పట్ల చైతన్యవంతులను కావించినప్పుడే 2047 సంవత్సరం నాటికి సికిల్ సెల్ రక్తహీనతను, అంతమొందించవచ్చని డిఎంహెచ్వో పిలుపునిచ్చారు . సికిల్ సెల్ రక్తహీనత వ్యాధి అనువంశికంగా సంక్రమింప చేసే వ్యక్తుల వివాహాల వల్ల కలిగే సంతానం సికిల్ వ్యాధికి గురికాకుండా, ఆ కుటుంబానికి తగిన కుటుంబ నియంత్రణ పద్ధతులను అవలంబించేటట్లు చేసి తద్వారా సికిల్ సెల్ వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. జాతీయ సికిల్ సెల్ రక్తహీనత అవగాహన కార్యక్రమం రాష్ట్ర స్థాయి నుంచి వచ్చిన శిక్షకులు డాక్టర్. గణేష్ డాక్టర్. శ్రవణ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, సికిల్ సెల్ వ్యాధి కలిగిన వ్యక్తులు పుష్కలమైన నీటిని తీసుకోవాలని, ఆరోగ్యవంతమైన పోషకాహారాన్ని తీసుకోవాలని, రక్త వ ృద్ధి కొరకు పోలిక్ యాసిడ్ సప్లమెంటరీ టాబ్లెట్లను వాడాలని , దానితోపాటు సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి కలిగిన రోగి తగినంత నిద్రపోవాలని , క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయాలని వివరించారు. దానితోపాటు సికిల్ సెల్ వ్యాధి కలిగిన వ్యక్తులు పొగ త్రాగకూడదు అని ,వైద్యుని సలహాలు మేరకే మందులు వాడలని, తీవ్రమైన వేడి చలిమి ప్రాంతాలకు పోకూడదని తెలిపారు, నిపుణులైన డాక్టర్లచే క్రమమం తప్పకుండా పరీక్షలు చేయించుకొని జీవన ప్రమాణాన్ని పెంపొందించుకోవచ్చని శిక్షకులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ వి బి డి సి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్ జయశంకర్ భూపాలపల్లి జనరల్ మెడిసిన్ నిపుణులు డాక్టర్. పవన్ కుమార్ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్. సురేందర్ జిల్లా సికిల్ సేల్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రమోద్ డెమో సంపత్ అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర? సంపత్ రావు డీడియం ప్రవీణ్ నిఖిల్ డీఈవో కిరణ్ ములుగు జిల్లా మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఫార్మసిస్టులు ల్యాబ్ టెక్నీషియన్లు మొదలగువారు పాల్గొన్నారు.

## జిల్లాలో పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు

### జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి, ఐపీఎస్



**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 20 పల్లె వెలుగు** ఈ నెల 21 వ తేది నుండి ఏప్రిల్ నెల 04 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని మరియు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి డా. శబరిష్.పి ఐపిఎస్ గారు తెలిపారు. ములుగు జిల్లాలో 08 మండలాలలో 21 పరీక్షా కేంద్రాలలో 3134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 200 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని అన్నారు. పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

## చావా చలన చిత్రం ఉచిత ప్రదర్శన ఎందుకో? ఏమో?



**పామిడి ( అనంతపురం జిల్లా )మార్చ్ 20 పల్లె వెలుగు** పామిడి పట్టణం లోని హనుమాన్ సినిమా హాల్ లో ' చావా 'సినీమా ను ఉచితంగా గురువారం రాత్రి ప్రదర్శించారు. స్థానిక జడపీటీసీ భర్త లవనూరు, మధుసూదన్ రెడ్డి, జోజోడే కుమార్ ఆదర్వర్యంలో సినిమా ప్రదర్శన జరిగింది. ఛత్రపతి శివాజీ కుమారుడు సంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారం గా ఈ చిత్రం నిర్మించారు అని తెలియజేసారు. అంతా బాగుంది కానీ ఉచితంగా దేనికో? ఇప్పటికే ఈ సినిమా చూసీ మతకలహాలు జరుతున్నాయి. దేశం ఎటుపోతుందో? ఏమో? మన చిట్టి మనసు కు తెలియదు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో డ్రగ్స్ వెతిరేక అవగాహనా: సీఐ మహా నంది



**ఉరవకొండ అనంతపురం జిల్లా మార్చ్ 20పల్లె వెలుగు** ఉరవకొండ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ విద్యార్థులకు 'యాంటీ డ్రగ్ ఆవేర్నెస్ 'పై అవగాహనా కార్యక్రమం ను గురువారం నిర్వహించడం జరిగింది. జిల్లా యస్పీ జగదీశ్ ఆదేశాలకు మేరకు విద్యార్థులకు 'సీఐ మహానంది 'ఆధ్వర్యంలో పోలీసు లు అవగాహనా కల్పించారు. సీఐ మాట్లాడుతూ గంగజాయి, తదితర మత్తు వస్తువులువాడడం వల్ల ఆరోగ్యం నశించి పోతుందాని ప్రాణాపాయం తలెత్తి జీవితాలు నాశనం అవుతాయని తెలియజేసారు.

## ములుగు జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు నిర్వహణ

**జిల్లాలోని యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి**

**-చింతల అన్వేష్**

**డిప్యూటీ డైరెక్టర్**

**(నెహ్రూ యువ కేంద్రం వరంగల్)**



**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 20 పల్లె వెలుగు** ఏటూర్ నాగారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఈనెల 25-03-2025 తేదీన నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ పోస్టర్ రీలీజ్ చేసి తెలియజేశారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ 25-03-2025 ములుగు జిల్లాలోని యువతీ యువకులకు వివిధ రకాలైన పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు **పోటీల వివరాలు:** 1.యంగ్ రైటర్స్ 2. యంగ్ ఆర్టిస్ట్ 3. ఫోటోగ్రఫీ 4. ఉపన్యాసం 5. సంస్కృతిక జానపద న ృత్యం( గ్రూప్) 6. సైన్స్ ఎగ్జిబిషన్ ( గ్రూప్ మరియు వ్యక్తిగత)దీనిలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచ ప్రాన్ అనే అంశము పైన ఈ పోటీ లలో పాల్గొనాల్సి ఉంటుందని. అయితే గ్రూప్ ఫోక్ డాన్స్ మరియు ఫోటోగ్రఫీ కాంపిటీషన్ లో పంచ్ ప్రాన్ అంశం వర్తించదు. ఉత్సాహమైన ఫోటోగ్రాఫర్లు అదే రోజు తమ తమ చేరవాణి, మరియు వారు తెచ్చుకున్న మొబైల్ కెమెరాల తో పోటీ ప్రదేశంలో ఇచ్చిన థీమ్స్ ని ఫోటోలు తీసి చూపించడం జరుగుతుందని. దానినీ వివరించాల్సి ఉంటుందని. తెలియజేశారు. గ్రూప్ ఫోక్ డాన్స్ లో కనీసం పదిమంది ఉండాలి మరియు సైన్స్ మేల గ్రూప్ లో అత్యధికంగా 5 మంది మాత్రమే కలిగి ఉండాలి. ఈ కార్యక్రమంలో అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి మొదటి, రెండవ, మరియు త ృతీయ నగదు బహుమతి తోపాటు ప్రశంస పత్రం అందజేయడం జరుగుతుంది అని తెలియజేశారు. కావున ములుగు జిల్లాలోని యువజన సంఘాలు మరియు కళాశాల విద్యార్థులు తమ యొక్క పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోగలరని తెలియచేశారు. పూర్తి వివరాల కొరకై 9908069469 9502449469 గల నెంబర్లకు తెలియజేయగలరని ఈ ప్రకటన లో కోరారు

## యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలు కావద్దు

అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడినా, ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించిన చట్టరిత్య కఠిన చర్యలు తప్పవు.. ఆన్‌లైన్ బెట్టింగ్ ,గేమింగ్ కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు. సోషల్ మీడియా వేదికగా ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్స్ లను ప్రోత్సాహించే వారి సమాచారం జిల్లా పోలీసులకు అందించండి. : జిల్లా ఎస్పీ డా.శబరీష్.పి ఐపియస్.

**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 20 పల్లె వెలుగు**

యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్‌లకు అలవాటు పడి, సైబర్ మోసగాళ్ళు పన్నిన ఉచ్చులో పడి, డబ్బులు కోల్పోయి అప్పులపాలై, ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడిన, ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన అట్టి వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు.ఈ సందరరేగా ఎస్పి గారు మాట్లాడుతూ, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మరి, అప్పులపాలై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫ్లూవేన్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువత దీనిపై ఆసక్తి చూపుతున్నారు. ఆన్లైన్ బెట్టింగ్/ గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడినా, ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించిన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ గారు హెచ్చరించారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ఎవరిపైనా ప్రచారం చేస్తే ఉపేక్షించేది లేదని, జిల్లా ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, మీ చుట్టూ ప్రక్కల ఇటువంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే 100 డైల్ లేదా మీ సమీప పోలీసు స్టేషన్ నందు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది అన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com